PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 43 సంచిక : 293 | విజయవాడ, బుధవారం 29 మే 2024 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Wednesday 29 May 2024 | Rs

ఇజ్రాయిల్ దాష్టీకాన్ని ఖండించండి

- సిపిఎం పొలిట్‌బ్యూరో పిలుపు

• లోపలి పేజీలో..•

టీమిండియా ఫేవరెట్

- టి20 ప్రపంచకప్‌లో సెమీస్ బెర్త్ పక్కా..
- ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ మోర్గాన్

8

మూణ్ణాళ్ల ముచ్చటే...

గ్రామ వార్డు సచివాలయాల్లో నిలిచిన రిజిస్ట్రేషన్లు

3,645 సచివాలయాల్లో 4,996 రిజిస్ట్రేషన్లు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

"భూములు, భవనాలు, స్థలాలు రిజిస్ట్రేషన్ చేయాలంటే ఇకపై సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు వెళ్లాల్సిన పనిలేదు"దళారీల జోక్యం ఎంతమాత్రమూ ఉండదు." ఎవరికి ఎటువంటి అదనపు సొమ్ము చెల్లించనవసరం లేదు" ఎవరి గ్రామంలో వారే తమ ఆస్తులను రిజిస్టర్ చేయించుకోవచ్చు" అంటూ ప్రభుత్వం గ్రామ వార్డు సచివాలయాల్లో ప్రవేశపెట్టిన రిజిస్ట్రేషన్ విధానం ఆరంభశూరత్వంగా మిగిలింది . విలువైన భూములు, ఆస్తుల రిజిస్ట్రేషన్ పనులు సులభతరం అవుతాయని భావించిన ప్రజలకు ఆ ఆనందం ఎంతోకాలం మిగల్లేదు. ప్రభుత్వం ప్రకటించినదానికి, ఆచరణకు పొంతన కుదరడం లేదు. రాష్ట్ర వ్యాప్తంగా స్థానికంగా గ్రామ వార్డు సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ల ప్రక్రియ దాదాపు నిలిచిపోయింది. దీంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో క్రయ, విక్రయ దారులు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్లు చేయించుకుంటున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 3645 సచివాలయాల్లో దశల వారీగా ప్రభుత్వం రిజిస్ట్రేషన్ విధానాన్ని ప్రవేశపెట్టింది. పైలట్ ప్రాజెక్టు కింద 2022 ఫిబ్రవరిలో 56 గ్రామ వార్డు సచివాలయాల్లోనూ, రెండోదశ కింద మరో 1600 సచివాలయాల్లోనూ రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ప్రారంభించారు. వాటిల్లో తూతూ మంత్రంగా 4996 రిజిస్ట్రేషన్లు జరిగాయి. సరాసరి ఒక్కో సచివాలయంలో రెండు రిజిస్ట్రేషన్లు కూడా జరగలేదని లెక్కలు చెబుతున్నాయి. భూముల రీసర్వే పూర్తయిన గ్రామాల్లో తొలుత కొంత మేర రిజిస్ట్రేషన్లు జరిగినప్పటికీ అనంతరం సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ చేయించుకునే వారు కరువయ్యారు. ఒక వైపు భూములు, ఆస్తులు అమ్ముకున్న వ్యక్తులు రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు వెళ్తున్నారే తప్ప సచివాలయాలకు వెళ్లడం లేదు. దీనికితోడు గ్రామవార్డు సచివాలయాల్లో రికార్డుల భద్రతకు ప్రభుత్వం ప్రత్యేకమైన ఏర్పాట్లు చేయకపోవడంతో ప్రజలు తమ ఆస్తుల డాక్యుమెంట్లకు రక్షణ కరువవుతుందనే ఆందోళన కూడా రిజిస్ట్రేషన్ల తగ్గుదలకు కారణమనే వాదన ఉంది. గతేడాది సెప్టెంబరులో ప్రభుత్వం రిజిస్ట్రేషన్ అమలవుతున్న 1.0 వెర్షన్ స్థానంలో కార్డ్ ప్రైమ్ సిస్టమ్‌ను తెరపైకి తీసుకొచ్చింది. రిజిస్ట్రేషన్లు వేగవంతం చేయడంతో పాటు ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు వీలుగా ఉంటుందని పంచాయతీ సెక్రటరీ, డిజిటల్ అసిస్టెంట్లకు జాయింట్ సబ్ రిజిస్టర్ హోదా కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. వీరికి రిజిస్ట్రేషన్ శాఖ మూడునెలల పాటు శిక్షణ ఇచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియకు అనుమతించిన గ్రామ, వార్డు సచివాలయాల్లో 2.0 వెర్షన్‌కు సంబంధించిన సాంకేతిక అంశాలను పరిష్కరించకపోవడంతో ప్రభుత్వ ఆశయానికి గండిపడినట్లయ్యింది. ఇదే విషయంపై వివరణ కోరేందుకు ప్రయత్నించగా స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు అందుబాటులోకి రాలేదు.

మండుతున్న ఉత్తరాంధ్ర

- ఉష్ణోగ్రత 50 డిగ్రీలకు చేరే అవకాశం
- వాతావరణశాఖ అంచనా

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రానున్న నాలుగు రోజుల్లో రాష్ట్రంలో వేసవి తీవ్రత పెరిగే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణశాఖ అంచనా వేసింది. ఉత్తరాంధ్ర జిల్లాల్లో పలు మండలాల్లో ఈ నెల 31వ తేదీ నాటికి 50 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయ్యే అవకాశం ఉంది. కాకినాడ జిల్లాలో కొత్తపల్లి, తుని, తొండంగి మండలాల్లో 30వ తేదీన 49 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవ్వొచ్చని పేర్కొంది. ఆంధ్రప్రదేశ్ ప్రకృతి విపత్తుల నిర్వహణశాఖ అంచనా ప్రకారం.. శ్రీకాకుళం జిల్లాలో ఇచ్ఛాపురం, కంచిలి, కవిటిలో 50 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవ్వొచ్చు. 29, 30, 31 తేదీల్లోనూ పలు మండలాల్లో 49 డిగ్రీలు నమోదుకానుంది. విజయనగరం జిల్లాలో చీపురుపల్లి, పూసపాటిరేగలో 49 డిగ్రీల వరకూ వెళ్లొచ్చని తెలిపింది. విశాఖపట్నం జిల్లాలో 47 డిగ్రీలు, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాల్లో 30వ తేదీన 46 డిగ్రీల నుండి 47 డిగ్రీల వరకూ ఉష్ణోగ్రతలు ఉండొచ్చని తెలిపింది. ఏలూరు, కృష్ణా, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో అత్యధికంగా 47 డిగ్రీల ఉష్ణోగ్రత ఉండొచ్చని తెలిపింది. రాయలసీమ జిల్లాల్లోని కర్నూలు, నంద్యాల, అనంతపురం, సత్యసాయి, కడప, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు తగ్గుతాయని అంచనా వేసింది. తిరుపతిలో మాత్రం 46 డిగ్రీల వరకూ నమోదవ్వొచ్చని పేర్కొంది.

పేదల సొమ్ముపై స్టాక్ పంజా

కుప్పకూలితే అతలాకుతలం • ఆర్థిక వ్యవస్థకు ప్రమాద ఘంటిక

న్యూఢిల్లీ : 'కారులో షికారు కెళ్లే పాల బుగ్గల పసిడి దానా.. బుగ్గ మీద గులాబి రంగు ఎలా వచ్చెనో చెప్పగలవా..' అంటూ సాగే పాత సినిమా పాట గుర్తుందా? ఆ తరువాత చరణంలో గులాబి రంగు రావడానికి కారణమేమిటో రచయిత చెప్తాడు. అలా ప్రశ్న మీద ప్రశ్న వేసుకుంటూ చివరకు 'చాకిరొకరిది...సౌఖ్యమొకరిది సాగదింక తెలుసుకో' అంటూ పాట ముగుస్తుంది. భారతీయ స్టాక్ మార్కెట్ పరిస్థితి కూడా ప్రస్తుతం ఇంతే! శత కోటీశ్వర్లకు నిమిషాలు, గంటల్లోనే వందల కోట్లలో లాభాన్ని ఆర్జించిపెడుతున్న స్టాక్ మెరుపుల వెనుక పేద, మధ్యతరగతి ప్రజల కష్టార్జితం ఉంది. ఒక వ్యూహం ప్రకారం పంజా విసిరి వారి నుండి గుంజుకుంటున్న సంపద వుంది. షేర్ మార్కెట్ లాభాల వెనుక రోజురోజుకి పెరుగుతున్న సామాన్యుల ఆశలు, కష్టాలు, కన్నీళ్లు ఉన్నాయి. తాజా గణాంకాల ప్రకారం స్టాక్ మార్కెట్లో సామాన్యుల పెట్టుబడులు ఏడాదికేడాదికి పెరుగుతున్నాయి. సాంప్రదాయ పొదుపు విధానాలకు చెల్లుచీటి ఇస్తూ షేర్ల మాయాజాలంలో చిక్కుకుంటున్న వారి సంఖ్య ప్రతి సంవత్సరం భారీగా పెరుగుతోంది. నయా ఉదారవాద విధానాల్లో భాగంగా ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలే దీనికి కారణం. విచ్చలవిడిగా పెరుగుతున్న యాప్‌లు, సోషల్ మీడియా ప్రచారాలు సామాన్యుల కష్టార్జితానికి గాలం వేస్తున్నాయి. మరోవైపు పెన్షన్ ఫండ్‌ను ఎల్‌ఐసి నిధులను ప్రభుత్వం ఈ మాయా జూదంలో పెడుతోంది.

పొదుపు సొమ్ముకు రెక్కలు ఇలా...

ఆర్థిక మంత్రిత్వశాఖ అందించిన తాజా గణాంకాల ప్రకారం భారతీయ కుటుంబాలు 2020-21లో 22.8 లక్షల కోట్ల మేర నికర ఆర్థిక ఆస్తులను (నెట్ ఫైనాన్షియల్ అసెట్స్) జోడించాయి. 2022లో ఈ మొత్తం 17 లక్షల కోట్ల రూపాయలకు, 2023లో 13,8 లక్షల కోట్ల రూపాయలకు ఈ మొత్తం తగ్గింది. సాధారణంగా బ్యాంకుల్లో ఫిక్స్‌డ్ డిపాజిట్లు, లేదా ఆస్తుల కొనుగోళ్ల రూపంలో చేసే పొదుపు కొన్ని సంవత్సరాలుగా స్టాక్ మార్కెట్‌కు తరలిపోతోంది. స్వల్ప కాలంలో అధికాదాయం సంపాదించవచ్చన్న ఆశతో కొందరు స్టాక్ మార్కెట్ వైపు పరుగులు తీస్తున్నారు. షేర్లలో పెట్టుబడులు మార్కెట్ రిస్కులకు లోబడి ఉంటుందంటూ చేసే నామమాత్రపు హెచ్చరికల కన్నా సోషల్ మీడియా ప్రచార ప్రభావం ఎక్కువగా ఉంటోంది. దీనిని నియంత్రించడానికి ప్రభుత్వం సిద్ధపడటం లేదు. దీంతో స్టాక్ మార్కెట్‌లో జరగరానిది జరిగి పతనం చోటుచేసుకుంటే దాని ప్రభావం అసంఖ్యాకంగా ఉన్న వీరందరిపైనా తీవ్రంగా పడనుంది. ప్రతి సంవత్సరం ఇలా స్టాక్ మార్కెట్లోకి వస్తున్న వారి సంఖ్య భారీగా పెరుగుతుండటంతో అటువంటి పతనం ఆర్థిక వ్యవస్థను సైతం అతలాకుతలం చేసే ప్రమాదం ఉందన్న ఆందోళన వ్యక్తమవుతోంది.

నాలుగేళ్లలో మూడు రెట్లు

ఈక్విటి మార్కెట్లో పెట్టుబడులు పెడుతున్న వారి సంఖ్య నాలుగేళ్లలో మూడు రెట్లు పెరిగింది. ఎన్ఎస్ఇ, రిజర్వు బ్యాంకు గణాంకాల ప్రకారం 2020లో సుమారుగా 3 కోట్లుగా ఉన్న వీరి సంఖ్య 2024 ఏప్రిల్ నాటికి 9 కోట్లకు చేరింది. మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడులు పెడుతున్న వారి సంఖ్య 2020 డిసెంబర్ నాటికి 2.1 కోట్లుగా ఉండగా, 2024 ఏప్రిల్ నాటికి ఆ సంఖ్య 4.5 కోట్లకు చేరింది. 2023లో సిఎంఎస్ విడుదల చేసిన నివేదిక ప్రకారం 2019-2023 మధ్య దేశవ్యాప్తంగా 1.50 కోట్ల మంది మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడులు పెట్టారు. వీరిలో సగానికిపైగా సోషల్‌మీడియాను పెద్దఎత్తున అనుసరించే వారే కావడం గమనార్హం. 2023లో వీరి మ్యూచువల్ ఫండ్స్ పెట్టుబడుల్లో దాదాపు 90శాతం ఈక్విటి విభాగంలో పెట్టారు. 2013-14లో 25 వేల కోట్ల రూపాయలుగా ఉన్న స్టాక్ పెట్టుబడులు , 2022-23 నాటికి 2లక్షల కోట్ల రూపాయలకన్నా ఎక్కువకు చేరుకున్నాయి. ఒకవైపు ఈ పెరుగుదలపై ఆందోళన వ్యక్తమవుతుండగా, మరోవైపు పెద్ద సంఖ్యలో ప్రజలను ఈ రొంపిలోకి దించడానికి షేర్ మార్కెట్ వర్గాలు ప్రణాళికలను సిద్ధం చేస్తున్నాయి.



మూడు కేసుల్లోనూ పిన్నెల్లికి ముందస్తు బెయిల్

ప్రజాశక్తి-అమరావతి

మాచర్ల ఎమ్మెల్యే, వైసిపి అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డిపై పోలీసులు నమోదు చేసిన మూడు కేసుల్లో హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ వెంకట జ్యోతిర్మయి మంగళవారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. జూన్ ఆరో తేదీ వరకు పిన్నెల్లి విషయంలో కఠిన చర్యలు తీసుకోరాదని పోలీసులను ఆదేశించారు. తదుపరి విచారణను అదే తేదీకి వాయిదా వేశారు. ఇవిఎంలను ధ్వంసం చేసిన కేసులో పిన్నెల్లి పొందిన మధ్యంతర ఉత్తర్వుల్లో విధించిన షరతులన్నీ ఈ ఆదేశాల్లోనూ అమలు జరుగుతాయని స్పష్టం చేశారు. ఓట్ల లెక్కింపు అయ్యే వరకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని పిటిషనరు పిన్నెల్లి తరపున సీనియర్ న్యాయవాది టి నిరంజన్‌రెడ్డి చేసిన అభ్యర్థనను హైకోర్టు ఆమోదించింది.

ఓటమి అంచున మోడీ

- ఉత్తరాదినా బిజెపికి వ్యతిరేక పవనాలే : వి శ్రీనివాసరావు

ప్రజాశక్తి- తిరుపతి సిటీ

ప్రస్తుతం జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రధాని నరేంద్ర మోడీ ఓటమి అంచున ఉన్నారని, తాజాగా జరిగిన 5, 6 విడత పోలింగ్‌లో ఉత్తర భారతదేశంలోనూ మోడీ వ్యతిరేక పవనాలు బలంగా వీచాయని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. బిజెపికి ఓటమి భయం పట్టుకుందని చెప్పారు. తిరుపతిలోని సిపిఎం కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గత 15 రోజులుగా ప్రధాని మోడీ ఉపన్యాసాలు వింటుంటే దేశ భవిష్యత్ ఏమవుతుందోనని భయమేస్తోందని తెలిపారు. మత ప్రాతిపదికన రిజర్వేషన్లు ఎత్తేస్తామని చెబుతున్న మోడీ... దేశంలో వెనుకబాటుతనాన్ని, పేదరికాన్ని దృష్టిలో ఉంచుకుని రిజర్వేషన్లు ఏర్పాటు చేశారు తప్ప, మతం ప్రాతిపదికన కాదన్న విషయం గుర్తుంచుకోవాలన్నారు. ముస్లిములలో వెనుకబాటు తనం ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించబడ్డాయని వివరించారు. మంగళవారం ఎన్‌టిఆర్ జయంతిని జరుపుకున్నారని, రాష్ట్ర హక్కుల పరిరక్షణ కోసం టిడిపిని ఎన్‌టిఆర్ స్థాపించారని, లౌకికవాదానికి కట్టుబడి ఉన్నారని పేర్కొన్నారు. ఎన్‌టిఆర్‌కు పూల మాలలు వేస్తున్న నాయకులు... ఆయన ఆశయాలను తుంగలో తొక్కారని, దారి తప్పిన టిడిపిని ఆ పార్టీ కార్యకర్తలు, అభిమానులే తిరిగి గాడిలో పెట్టాలని అన్నారు. ప్రస్తుతం రాష్ట్ర హక్కుల గురించి టిడిపిలోనూ, వైసిపిలోనూ మాట్లాడేవారే లేరని, ఆ రెండు పార్టీల అధినేతలూ కేంద్రం ముందు సాగిలి పడుతున్నారని చెప్పారు. జూన్‌లో పింఛన్ల కోసం పడిగాపులు పడేలా చేస్తే క్షమించరాని తప్పిదం అవుతుందని హెచ్చరించారు. ఎన్నికల కమిషన్ స్పందించి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఎన్నికల సందర్భంగా చోటు చేసుకున్న హింసకు టిడిపి, వైసిపి ప్రధాన కారణమన్నారు. ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించడంలో ఎన్నికల సంఘం విఫలమైందని, మోడీ చెప్పినట్లు ఇసి ఆడుతోందని వివరించారు. ఈ ఎన్నికల్లో రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా బెయిల్‌పై ఉన్న వారే ముఖ్యమంత్రి అవుతారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితులను పరిష్కరించాల్సిన ముఖ్యమంత్రి, ప్రజల పక్షాన పోరాడాల్సిన ప్రధాన ప్రతిపక్ష నేత... విదేశీ పర్యటనల్లో మునిగి తేలడం శోచనీయమన్నారు. మరోనేత అసలు ఎక్కడున్నారో కూడా తెలియడం లేదని వ్యాఖ్యానించారు. రాజకీయం అంటే ప్రజా సంక్షేమం అని, ఓట్లు, ఎన్నికలే కాదన్న విషయాన్ని ప్రధాన పార్టీల నాయకులు గుర్తుంచుకోవాలన్నారు. కమ్యూనిస్టులు ఎన్నికలకు ముందు, తర్వాత కూడా ప్రజల్లోనే ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి పోరాడుతున్నారని గుర్తు చేశారు. ఎన్నికల్లో డబ్బులు పంచకుండా ప్రజా మద్దతు కోరిన ఏకైక పార్టీ సిపిఎం అని స్పష్టం చేశారు. అలాంటి సిపిఎంని కరపత్రాలు తీసుకెళ్తుంటే బిల్లులు లేవని రకరకాల సాకులతో ఇబ్బందులు పెట్టారన్నారు. పోలీసు వ్యవస్థ అధికార పార్టీకి కీలుబొమ్మలా వ్యవహరించిందని విమర్శించారు. ప్రస్తుతం అధికార, ప్రధాన ప్రతిపక్ష నాయకులు ఇద్దరికీ కేసుల భయం పట్టుకుందని, అందుకే మోడీకి తలొగ్గారని వివరించారు.

'ఉపాధి' పనుల చోట హృదయవిదారక ఘటనలు

ఉపాధి హామీ పనులు జరిగే చోట హృదయ విదారక ఘటనలు చోటు చేసుకుంటున్నాయని వి.శ్రీనివాసరావు అన్నారు. ఉపాధి కార్మికులు ఎండ తీవ్రతకు తట్టుకోలేక ఇబ్బంది పడుతున్నారని, పని ప్రదేశంలో నీడ లేకపోవడంతో చంటి పిల్లలను సైతం ఎండలోనే ఉంచి పనులు చేయాల్సి రావడం బాధాకరమని పేర్కొన్నారు. రోజంతా కష్టపడినా రూ.200 వేతనం కూడా దక్కడం లేదన్నారు. ఉపాధి కార్మికులకు కనీస వేతనం రూ.400 ఇవ్వాలని, వైద్య సౌకర్యం, పనిచేసే చోట నీడ, తాగునీరు, ఇతర కనీస వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, కార్యదర్శి వర్గ సభ్యులు కె.మురళి, ఎ.పుల్లయ్య పాల్గొన్నారు.

శిథిలాల కింద ఉన్నవారి కోసం అన్వేషిస్తున్న సహాయక సిబ్బంది

క్వారీ కూలి 17మంది మృతి

- మిజోరంలో వర్ష బీభత్సం

ఐజ్వాల్ : రెమాల్ తుపాను ప్రభావం వల్ల మిజోరంలో కురిసిన భారీ వర్షాలకు ఓ క్వారీ కూలిపోయి 17మంది చనిపోయారు. మరో ఆరుగురు ఇంకా శిథిలాల కింద చిక్కుకుపోయి వున్నారని డిజిపి అనీల్ శుక్లా తెలిపారు.. ఐజ్వాల్‌కు దక్షిణ శివార్లలోని మెల్తమ్, హిలెమన్ ప్రాంతాల మధ్య మంగళవారం ఉదయం 6గంటల సమయంలో ఈ సంఘటన చోటు చేసుకుందని పోలీసులు తెలిపారు. క్వారీ మృతుల్లో నాలుగేళ్ల బాలుడు, ఆరేళ్ల బాలిక వున్నారని పోలీసులు చెప్పారు. మరో ఇద్దరిని కాపాడారు. భారీ వర్షాల కారణంగా సహాయక చర్యలకు తీవ్ర అంతరాయం కలుగుతోందని శుక్లా తెలిపారు. రాష్ట్రంలో పలుచోట్ల వర్షాల కారణంగా కొండచరియలు విరిగిపడ్డాయని, ఇద్దరు వ్యక్తులు కొట్టుకుపోయారని తెలిపారు. సలేమ్ వెంట్ ప్రాంతంలో కొండచరియ కూలడంతో ఒక భవనం మొత్తంగా నేలమట్టమైందని, ముగ్గురి ఆచూకీ గల్లంతైందని, వారికోసం గాలింపు జరుగుతోందని అధికారులు చెప్పారు. ఆరవ నెంబరు జాతీయ రహదారిపై కొండచరియ విరిగిపడడంతో రాష్ట్ర రాజధానికి మిగిలిన ప్రాంతాలతో సంబంధాలు తెగిపోయాయి. అంతర్రాష్ట్ర హైవేలు కూడా దెబ్బతిన్నాయి. ఐజ్వాల్‌కు 21కిలోమీటర్ల దూరంలో గ్రామం వరదలకు కొట్టుకు పోవడంతో 30కి పైగా కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

రూ.4 లక్షల ఎక్స్‌గ్రేషియా

వర్షాలు, కొండచరియల కూలిన ఘటనల్లో మరణించినవారి కుటుంబాలకు ముఖ్యమంత్రి లాల్‌డుహోమా రూ.4 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. తక్షణసాయంగా రూ.2 లక్షల చెక్కును అందజేశారు. మిగిలిన మొత్తాన్ని త్వరలో అందజేస్తామని ఆయన తెలిపారు.

రిజర్వేషన్లపై పరిమితి ఎత్తివేస్తాం

యుపి ఎన్నికల ప్రచార సభలో రాహుల్ హామీ

బంగాసన్ (యుపి) : ఇండియా బ్లాక్ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లపై 50శాతం పరిమితిని ఎత్తివేస్తామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు. తమ ప్రాణాలను పణంగా పెట్టి అయినా సరే భారత రాజ్యాంగాన్ని పరిరక్షిస్తామని హామీ ఇచ్చారు. సమాజ్‌వాది పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్‌తో కలిసి ఉత్తరప్రదేశ్‌లోని బంగాసన్, డియోరియా, రుద్రాపూర్, వారణాసి తదితర ఎన్నికల సభల్లో ఆయన పాల్గొన్నారు. ఇండియా బ్లాక్, రాజ్యాంగం ఒకవైపు వుంటే, మరోవైపు ఆ రాజ్యాంగాన్ని నాశనం చేయాలని భావిస్తున్నవారు వున్నారని రాహుల్ పేర్కొన్నారు. ప్రపంచంలో ఏశక్తి భారత రాజ్యాంగాన్ని నాశనం చేయలేదని, తాము దానిని కాపాడుకుంటూనే ఉంటామని తెలిపారు. ఇండియా బ్లాక్ అధికారంలోకి రాగానే అగ్నిపథ్ పథకాన్ని చించి చెత్తబుట్టలో వేస్తుందని తెలిపారు. 'తనను దేవుడే పంపించాడు' అని ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యలను రాహుల్ ఎద్దేవా చేశారు. 'మిగతా అందరూ జీవ సంబంధమైన వాళ్లే. కానీ, నరేంద్రమోడీ జీవి కాదు. అంబానీ, అదానీలకు సహాయం చేయడానికి ఆయన 'పరమాత్మ' ద్వారా పంపబడ్డాడు. కానీ, 'పరమాత్మ' రైతులు, కూలీలకు సహాయం చేయడానికి మోడీని పంపలేదు' అంటూ ఎద్దేవా చేశారు. నిజంగా 'పరమాత్మ' పంపివుంటే పేదలకు, రైతులకు సహాయం చేసి వుండేవాడని, మోడీని పంపిన దేవుడు ఎలాంటి దేవుడు?' అని ప్రశ్నించారు. అధికారం చేపట్టగానే దేశ ఆర్థిక వ్యవస్థను మరింతగా మెరుగుపరచడంపై దృష్టి పెడతామని చెప్పారు. బిజెపి బిలియనీర్లకు రూ.16 లక్షల కోట్లు ఇచ్చిందని, ఇండియా వేదిక అధికారంలోకి రాగానే పేద ప్రజలకు లక్షల కోట్ల రూపాయలు ఇవ్వబోతున్నామని రాహుల్‌గాంధీ తెలిపారు. ఈ ఎన్నికల్లో ఇండియా వేదికకు సీట్లు క్యూకట్టనున్నాయని అన్నారు. నరేంద్రమోడీ ఈసారి ప్రధాని కాలేరని చెప్పారు. అన్యాయాన్ని నిర్మూలించడానికి, ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి ఇండియా వేదికను గెలిపించాలని కోరారు. అంతకుముందు ఎస్‌పి అధినేత అఖిలేష్‌యాదవ్ మాట్లాడుతూ మోడీ వాగ్దానం చేసిన బుల్లెట్ ట్రైన్ వచ్చిందా? అని ప్రశ్నించారు. ఎస్‌పి ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలో ఉన్నప్పుడు అనేక పథకాలను, అభివృద్ధి పనులను చేపట్టిందని చెప్పారు.

సమాజ్‌వాది పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్‌తో కలిసి అభివాదం చేస్తున్న రాహుల్ గాంధీ, నేతలు

వైద్య బీమాలోకి ఎల్‌ఐసి..!

- ప్రభుత్వ అనుమతుల కోసం నిరీక్షణ
- ఛైర్మన్ సిద్ధార్థ్ మోహంతి వెల్లడి



ముంబయి: ప్రభుత్వ రంగంలోని దిగ్గజ జీవిత బీమా సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్‌ఐసి) వైద్య బీమా రంగంలోకి ప్రవేశించడానికి కసరత్తు చేస్తోంది. ప్రభుత్వ అనుమతుల కోసం ఎదురు చూస్తోంది. ప్రస్తుతం జీవిత బీమా కంపెనీలు వైద్య బీమా అందించడానికి వీలు లేదు. కాగా.. ఈ ఏడాది ఫిబ్రవరిలో పార్లమెంటరీ కమిటీ కొన్ని కీలక ప్రతిపాదనలు చేసింది. బీమా సంస్థలకు వైద్య బీమా అందించడానికి కాంపోజిట్ లైసెన్స్‌ను మంజూరు చేయాలని ప్రభుత్వానికి సూచించింది. దీని వల్ల ఆయా సంస్థలకు ఖర్చులు తగ్గడంతో పాటు ఆయా సంస్థలపై నియంత్రణపరమైన భారాలు తగ్గుతాయని సూచించింది. ఇందుకోసం బీమా చట్టానికి సవరణలు చేయాల్సి ఉంటుంది. అదే జరిగితేనే వైద్య బీమా రంగంలోకి ఎల్‌ఐసి ప్రవేశించడానికి వీలు అవుతుంది.గడిచిన ఆర్థిక సంవత్సరం 2023-24 మార్చి త్రైమాసికం ఆర్థిక ఫలితాల సందర్భంగా ఎల్‌ఐసి ఛైర్మన్ సిద్ధార్థ్ మోహంతి టైమ్స్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ... వైద్య బీమా రంగంలోకి ప్రవేశించడానికి ఎల్‌ఐసి ఆసక్తిగా ఉందన్నారు. పార్లమెంటరీ కమిటీ ప్రతిపాదించిన కాంపోజిట్ లైసెన్స్‌ను అనుసరించి వైద్య బీమా రంగంలోనూ సేవలందించడానికి ఏర్పాట్లు చేసుకుంటున్నామన్నారు. కొత్త ప్రభుత్వంలో కాంపోజిట్ లైసెన్స్ లభించే అవకాశం ఉందని మోహంతి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ రంగంలో తమకు అనుభవం లేనందున ఉన్న కంపెనీలను కొనుగోలు చేసే యోచనలో ఉన్నామన్నారు.

జీవిత బీమా రంగంలో ఎల్‌ఐసి 58.87 శాతం వాటాతో మార్కెట్ లీడర్‌గా ఉంది. ఎల్‌ఐసి 2023-24 నాలుగో త్రైమాసికం (క్యూ4)లో 4.5 శాతం వృద్ధితో రూ.13,782 కోట్ల నికర లాభాలు సాధించింది. చివరి డివిడెండ్ కింద ప్రతీ ఈక్విటీ షేర్‌పై రూ.6 చెల్లించడానికి సంస్థ బోర్డు ఆమోదం తెలిపింది. 2024 మార్చితో ముగిసిన ఏడాదిలో సంస్థ మొత్తం ప్రీమియం రూ.4,75,070 కోట్లుగా చోటు చేసుకుంది. 2024 మార్చి ముగింపు నాటికి ఎల్‌ఐసి అసెట్స్ అండర్ మేనేజ్‌మెంట్ (ఎయుఎం) రూ.51,21,887 కోట్లకు చేరింది.

'గోస్తనీ'లో ముగ్గురు విద్యార్థుల మృతి

వంద శాతం కాంట్రాక్టీకరణ!

- విశాఖ రైల్ వ్యాగన్ వర్క్‌షాప్ నిర్వహణ తీరు
- కనీస వేతనానికి నోచని కార్మికులు

నేరాభియోగాలుంటే ఏజెంట్లుగా నియమించొద్దు

- పల్నాడు అధికారులతో ముఖేష్‌కుమార్ మీనా, హరీష్‌కుమార్ గుప్తా సమీక్ష

• లోపలి పేజీలో..•

12 నాటికి విద్యార్థులకు స్కూల్ కిట్లు

- ప్రవీణ్ ప్రకాష్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఒకటి నుంచి పదో తరగతి చదువుకునే విద్యార్థులకు నలుపు రంగు షూలు, రెండు జతల సాక్సులు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ తెలిపారు. జూన్ 5 నాటికి అన్ని షూలు (బూట్లు) రవాణా పూర్తి చేయాలని, జూన్ 12న పాఠశాలల పున:ప్రారంభమయ్యే నాటికి విద్యార్థులందరికీ స్కూల్ కిట్ అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు ఆయన వెల్లడించారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. స్కూల్ బ్యాగ్స్ ఫ్యాక్టరీల మాదిరిగానే ఈసారి షూ తయారుచేసే ఫ్యాక్టరీలను సందర్శించామని తెలిపారు. ఈ సందర్భంగా షూలు 16 సెంటీమీటర్ల నుంచి 30 సెంటీమీటర్ల పాదాల పరిమాణానికి అనుగుణంగా ఉండాలని సిబ్బందికి సూచించామన్నారు. షూ పైభాగం 1.8 ఎమ్ఎమ్ ప్లస్ 0.22 మిల్లీమీటర్ల మందంలో పాలివినైల్ క్లోరైడ్ (పివిసి) మెటీరియల్‌తో తయారు చేయాలని ఆదేశించారు. అదే విధంగా 0.85 ప్లస్ 0.10 గ్రాములు/సెంటీమీటర్ల సాంద్రత కలిగిన పదార్థంతో సోల్ భాగాన్ని తయారు చేయాలని పేర్కొన్నారు. షూ తయారుచేసేది కేంద్రీకృత పరిశ్రమ కాబట్టి, నాణ్యత, సరఫరాలో ఎటువంటి లోపం ఉన్నా ప్రధాన కార్యదర్శిపై ఆ ప్రభావం పడుతుందని, వస్తువు తయారీ విషయంలో జాగ్రత్తగా ఉండాలని వారికి చెప్పినట్లు పేర్కొన్నారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..
**స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ,
ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ,
అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి,
గుంటూరు జిల్లా - 522 501**కు కానీ
editorprajasakthi@gmail.comకు పంపవచ్చు.

యెర్నేని సీతాదేవి మృతి పట్ల ఎపి రైతు సంఘం సంతాపం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

మాజీ మంత్రి యెర్నేని సీతాదేవి మృతి పట్ల ఎపి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వి కృష్ణయ్య, కె ప్రభాకర్‌రెడ్డి, సీనియర్ నాయకులు వై కేశవరావు సంతాపం వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం వారు ఒక ప్రకటన విడుదల చేశారు. మంత్రిగా ఉన్న సమయంలో ఆమె రైతు సమస్యలపై పనిచేశారని, అదే విధంగా ఆమె భర్త యెర్నేని నాగేంద్ర కూడా రైతు సమస్యలపై నిరంతరం పోరాడారని, వారిద్దరూ లేని లేటు రైతు ఉద్యమానికి తీరనిదని పేర్కొన్నారు.

తెలంగాణ పట్టభద్రుల ఓటింగ్ 72.44 శాతం

- పలుచోట్ల రాత్రి ఏడు గంటల వరకు కొనసాగిన పోలింగ్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాల శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికల్లో మొత్తం 72.44 శాతం పోలింగ్ నమోదైనట్టు ఎన్నికల సంఘం ప్రకటించింది. కాగా, బ్యాలెట్ బాక్సులను స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించారు. ఈనెల 27న పోలింగ్ అనంతరం అన్ని జిల్లాల నుంచి బ్యాలెట్ బాక్సులను భారీ భద్రత మధ్య నల్లగొండ సమీపంలోని అనిశెట్టి దుప్పలపల్లి వద్ద ఉన్న వ్యవసాయ గోడౌన్‌లోని స్ట్రాంగ్ రూమ్‌కు తరలించారు. 4,63,839 మంది గ్రాడ్యుయేట్ ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు 605 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. కాగా, పోలింగ్ కొన్ని జిల్లాల్లో రాత్రి ఏడు గంటల వరకు కొనసాగింది. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం 72.44 శాతం పోలింగ్ నమోదు కాగా, అత్యధికంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో 78.59 శాతం.. అత్యల్పంగా ఖమ్మం జిల్లాలో 67.20శాతం పోలింగ్ నమోదైంది.

ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 12 జిల్లాల ఎన్నికల అధికారులు పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన మౌలిక సౌకర్యాలు కల్పించారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ఓటు వేసే సమయంలో ఓటర్లు చేయాల్సిన పనులు, చేయకూడని పనులపై ఫ్లెక్సీలను ప్రదర్శించారు. యువత ప్రత్యేకించి మహిళలు పెద్దఎత్తున లైన్లలో నిలబడి ఓటు వేయడం విశేషం. పోలీసులు గట్టి బందోబస్తు చర్యలు తీసుకున్నారు.

దేశ ప్రజానీకంపై మళ్లీ టోల్ బాదుడు

- ఐదు నుంచి ఏడు శాతం పెంచేందుకు కసరత్తు
- జూన్ నుంచి అమల్లోకి?
- రాష్ట్ర ప్రజలపై రూ.1190 కోట్లు భారం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

దేశ ప్రజానీకంపై మరోమారు టోల్‌ఛార్జీ భారం పడనుంది. ప్రస్తుత ధరలపై ఐదు నుండి ఏడు శాతం పెంచడానికి కసరత్తు జరుగుతోంది. ఈ ఏడాది ఏప్రిల్‌లోనే టోల్ ఛార్జీలను బాదేయాలని చూసిన కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సార్వత్రిక ఎన్నికల దరిమిలా ఆ నిర్ణయాన్ని వాయిదా వేసింది. ఈ నేపథ్యంలో జూన్ మొదటి వారంలోనే టోల్ పెంపు నిర్ణయాన్ని అమలులోకి తీసుకువచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం. ప్రస్తుతం రాష్ట్రంలో 55 జాతీయ రహదారుల్లో 8683.15 కిలోమీటర్ల రోడ్లు ఉన్నాయి. వీటిపై సుమారు 72 వరకూ టోల్‌గేట్లు ఉన్నాయి. ఇచ్ఛాపురం నుండి తడ వరకూ ఉన్న 16వ నెంబరు జాతీయ రహదారిపై 16 టోల్‌ప్లాజాలు ఏర్పాటు చేశారు. 1997లో కిలోమీటర్లుకు రూ.1.50 పైసలు మాత్రమే వసూలు చేస్తామని కాంట్రాక్టర్లతో ఒప్పందం చేసుకున్న కేంద్రంలోని జాతీయ రహదారుల విభాగం ఇప్పుడు కిలోమీటరుకు లారీకి అయితే ఆరు నుండి ఎనిమిది రూపాయలు వరకూ వసూలు చేస్తోంది. కార్లు, బస్సులు, ఇతర వాహనాలకు వాటి స్థాయినిబట్టి కిలోమీటరుకు నాలుగు రూపాయల వరకూ వసూలు చేస్తున్నారు. లారీ యజమానుల లెక్కల ప్రకారం అన్ని రోడ్లపై కలిపి ప్రతి ఏడాది టోల్‌గేట్ల రూపంలో రూ.17 వేల కోట్లు వసూలు అవుతోంది. దీని ప్రకారం ఐదుశాతం పెంచితే రూ.850 కోట్లు, ఏడుశాతం పెంచితే రూ.1190 కోట్లు భారం పడుతుందని లారీ యజమానుల సంఘం నాయకులు ఈశ్వరరావు తెలిపారు. ఇది లెక్కల్లో కనిపించేదేనని, కనిపించని భారాలు ఇంకా ఉంటాయని ఆయన తెలిపారు.

ఇష్టారాజ్యంగా టోల్‌గేట్లు

టోల్‌గేటుకు టోల్‌గేటుకు మధ్య నియమిత దూరం ఉండాలనే నిబంధనను అధికారులు పాటించడం లేదు. కొన్నిచోట్ల టోల్‌గేట్లు 40 కిలోమీటర్ల లోపు ఉంటే కొన్ని చోట్ల 60 కిలోమీటర్ల లోపు ఉన్నాయి. కృష్ణాజిల్లాలో పొట్టిపాడు, కలపర్రు మధ్య 21 కిలోమీటర్లు మాత్రమే ఉంటుంది. రోడ్డు నిర్మాణ సమయంలో కాంట్రాక్టులకు తీసుకున్న వారికి ఏదోఒక స్థానంలో టోల్‌గేట్ కట్టబెట్టే పేరుతో ఇష్టారాజ్యంగా అప్పగించేశారు. దీనివల్ల లారీ యజమానులపై ఎక్కువభారం పడుతోంది. టోల్‌గేట్లు కూడా ఒక్క పద్ధతి ప్రకారం వసూలు ఉండటం లేదు. టోల్‌ట్యాక్స్‌కు సంబంధించి గతంలో కారు, లైట్, హెవీ వెహికల్ అని మూడు కేటగిరీలు మాత్రమే ఉండేవి. ఇలా అయితే ఎన్ని యాక్సిల్స్ ఉన్నా ఒకే ఫీజు ఉండేది. అయితే రోడ్డు అరుగుదల పేరుతో హెవీ వెహికల్స్‌ను నాలుగు రకాలుగా విభజించారు. త్రీయాక్సిల్, ఫోర్త్, సిక్స్ యాక్సిల్, ఎర్త్‌మూవింగ్ ఎక్విప్‌మెంట్స్ అంటూ పెంచుకుంటూ పోయారు. దీంతో టోల్‌భారం పెరిగిపోయింది. టోల్‌ట్యాక్స్ ఎంత పెంచినా అ భారం చివరకు వస్తువులను రవాణా చేసుకునే సంస్థలు, వ్యక్తుల మీదే పడుతుంది. పెరిగిన టోల్‌కు అనుగుణంగా రవాణా ఛార్జీలను లారీ యజమానులు పెంచుతున్నారు.

ఉపాధ్యాయుడి ఇంటిపై పెట్రోల్ బాంబుతో దాడి

ప్రజాశక్తి-వెలిగండ్ల (ప్రకాశంజిల్లా)

ప్రభుత్వ ఉపాధ్యాయుడి ఇంటిపై పెట్రోల్ బాంబుతో దాడి ఘటన ప్రకాశం జిల్లాలో సోమవారం అర్ధరాత్రి జరిగింది. బాధితుడు తెలిపిన వివరాల మేరకు.. వెలిగండ్ల మండలం, పందువ పంచాయతీ పరిధి జంగం నరసాయ పల్లి గ్రామంలో తీట్ల నారాయణ అనే ఉపాధ్యాయుడు తన కుటుంబసభ్యులతో కలిసి నివసిస్తున్నారు.

రోజులాగే ఇంటి ఆరుబయట నిద్రిస్తుండగా అర్ధరాత్రి 2.15 గంటలకు గుర్తుతెలియని వ్యక్తులు బీరు బాటిల్‌లో పెట్రోల్ పోసుకొని వాటికి గుడ్డ చుట్టి నిప్పుపెట్టి ఉపాధ్యాయుని ఇంటిలోపలికి విసిరారు. ఆ బాటిల్ పూల చెట్టుకు తగిలి ఒక్కసారిగా పేలిపోయింది. దీంతో మంటలు వ్యాపించాయి. ఉలిక్కిపడి లేచిన ఉపాధ్యాయుడు బయటకు వచ్చి చూడగా కొందరు గుర్తు తెలియని వ్యక్తులు పరిగెత్తుకుంటూ వెళ్తూ కనిపించారని తెలిపారు. 1995 నుంచి ఐదేళ్లపాటు పందువ పంచాయతీ సర్పంచ్‌గా ఉన్నారు. 2002లో ఆయనకు టీచర్ ఉద్యోగం వచ్చింది. ప్రస్తుతం గుమ్మళ్లకర్ర ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నారు. రాజకీయంగానే ఈ దాడి జరిగిందేమోనని గ్రామస్తులు భావిస్తున్నారు. కనిగిరి డిఎస్‌పి రామరాజు, పామూరు సిఐ రామానాయక్, వెలిగండ్ల ఎస్ఐ శివ, ఒంగోలు క్లూస్ టీం ఎస్ఐ రంజిత్ కుమార్ సంఘటనాస్థలానికి చేరుకొని బాటిళ్లపై ఉన్న వేలిముద్రలు సేకరించారు. అనుమానితులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు డిఎస్‌పి రామరాజు తెలిపారు.

ఓట్ల లెక్కింపు ఏర్పాట్లను పరిశీలిస్తున్న ముఖేష్‌కుమార్ మీనా, హరీష్‌కుమార్ గుప్తా

నేరాభియోగాలుంటే ఏజెంట్లుగా నియమించొద్దు

- పల్నాడు జిల్లా అధికారులతో ముఖేష్‌కుమార్ మీనా, హరీష్‌కుమార్ గుప్తా సమీక్ష

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

ఎన్నికల సందర్భంగా హింసాత్మక ఘటనలకు పాల్పడినట్లుగా నేరాభియోగాలుంటే అలాంటి వ్యక్తులను కౌంటింగ్ ఏజెంట్లుగా నియమించొద్దని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్‌కుమార్ మీనా ఆదేశించారు. పల్నాడు జిల్లా నరసరావుపేటలో అధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో ఇసితో పాటు డిజిపి హరీష్‌కుమార్ గుప్తా, పల్నాడు కలెక్టర్ శ్రీకేశ్ బి లత్కర్, ఎస్‌పి మల్లిక గార్గ్‌తో పాటు పలువురు పోలీస్ అధికారులు పాల్గొన్నారు. సమీక్ష అనంతరం జెఎన్‌టియులోని కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించారు. అనంతరం ముఖేష్‌కుమార్ మీనా మాట్లాడుతూ.. కౌంటింగ్ జరిగేటప్పుడు కౌంటింగ్ సెంటర్, బయట అవాంఛనీయ సంఘటనలు జరిగినట్లయితే సంబంధిత రిటర్నింగ్ అధికారి వెంటనే స్పందించాలని సూచించారు. కీలకమైన కౌంటింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దృష్టి పెట్టాలన్నారు. రౌండ్ల వారీగా ఓట్ల లెక్కింపు, జాప్యం లేకుండా ఫలితాల వెల్లడికి తీసుకోవాల్సిన చర్యలను వివరించారు.

డిజిపి హరీష్‌కుమార్ గుప్తా మాట్లాడుతూ... జూన్ మూడు నుంచి ఐదు వరకూ రాష్ట్రవ్యాప్తంగా మద్యం అమ్మకాలు నిషేధించాలన్నారు. అగ్నిమాపక పరికరాలు అందుబాటులో ఉంచుకోవాలని, జిల్లాలోని హోటల్స్, లాడ్జిలలో ముమ్మర తనిఖీలు చేసి అనుమానితులను అదుపులోకి తీసుకోవాలన్నారు. ప్రతి నియోజకవర్గానికి ఒక పోలీస్ అధికారిని నియమించినట్లు తెలిపారు. పోలీస్ సిబ్బందికి అదనంగా బాడీ కెమెరాలను అమర్చే విధంగా చర్యలు చేపట్టామని చెప్పారు.

ఎన్‌టిఆర్ ఘాట్‌వద్ద నివాళులర్పిస్తున్న నందమూరి బాలకృష్ణ, రామకృష్ణ, జూనియర్ ఎన్‌టిఆర్, కల్యాణ్‌రామ్, లక్ష్మీపార్వతి

101 వ జయంతి సందర్భంగా
ఎన్‌టిఆర్‌కు ఘనంగా నివాళి

- దార్శనిక నేతగా అభివర్ణించిన ప్రధాని మోడీ
- హైదరాబాద్‌లో నివాళులర్పించిన కుటుంబ సభ్యులు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

నటరత్న, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 101వ జయంతి వేడుకలు తెలుగు రాష్ట్రాల్లో ఘనంగా నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, మాజీ ఉపరాష్ట్రపతి ఎం వెంకయ్యనాయుడు, టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సామాజిక మాధ్యమాల్లో ఎన్‌టిఆర్‌కు నివాళలర్పిస్తూ సందేశాలు పోస్టు చేశారు. ఎన్‌టిఆర్ గొప్ప దార్శనిక నేత అని, ఆయన తరతరాలకు రాజకీయ స్ఫూర్తినిచ్చారని మోడీ కొనియాడారు. సమాజమే దేవాలయం..ప్రజలే దేవుళ్లు అని త్రికరణ శుద్ధిగా నమ్మిన ఎన్‌టిఆర్ ప్రజాభ్యున్నతే ఏకైక లక్ష్యంగా సేవలందించి తెలుగు ప్రజల ఆత్మబంధువు అయ్యారని చంద్రబాబు పేర్కొన్నారు. కాగా హైదరాబాద్‌లోని ఎన్‌టిఆర్ ఘాట్ వద్ద ఆయన కుటుంబ సభ్యులు ఘనంగా నివాళులర్పించారు. ఎన్‌టిఆర్ సతీమణి లక్ష్మీపార్వతి, ఆయన కుమారులు బాలకృష్ణ, రామకృష్ణ, మనవళ్లు కళ్యాణ్‌రామ్, జూనియర్ ఎన్‌టిఆర్ తదితర కుటుంబ సభ్యులు పుష్పాంజలి ఘటించారు. పార్లమెంటు సభ్యులు రఘురామకృష్ణమరాజు కూడా ఎన్‌టిఆర్ ఘాట్ వద్ద నివాళులర్పించారు.

కాగా పార్లమెంటు ప్రాంగణంలో ఉన్న ఎన్‌టిఆర్ విగ్రహానికి రాజ్యసభ మాజీ సభ్యులు కనకమేడల రవీంద్ర పూలమాలు వేసి అంజలి ఘటించారు. మంగళగిరిలో ఉన్న టిడిపి కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన కార్యాక్రమంలో మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు తదితరులు కేక్ కట్ చేశారు.

నవజాతికి ఎన్‌టిఆర్ మార్గదర్శి : బాలకృష్ణ

నవజాతికి ఎన్‌టిఆర్ మార్గదర్శి అని ఆయన కుమారుడు ఎమ్మెల్యే బాలకృష్ణ కొనియాడారు. హైదరాబాద్‌లోని ఎన్‌టిఆర్ ఘాట్ వద్ద నివాళులర్పించిన అనంతరం బాలకృష్ణ మాట్లాడారు. మూస పంథాలో వెళుతున్న రాజకీయాలను మార్చిన తెలుగు తేజం ఎన్‌టిఆర్ అని గుర్తుచేశారు. విద్యావంతులు, విద్యార్థి సంఘ నాయకులు, బిసి, ఎస్‌సి, మైనార్టీలను రాజకీయాల్లోకి ఆహ్వానించిన ఘనత ఎన్‌టిఆర్‌కు దక్కుతుందన్నారు. ఆయన అధికారంలోకి వచ్చిన తర్వాత విప్లవాత్మకమైన సంస్కరణలు, సంక్షేమ కార్యక్రమాలను తీసుకొచ్చారని కొనియాడారు. ఎన్‌టిఆర్‌ను స్ఫూర్తిగా తీసుకుని టిడిపిని ముందుకు తీసుకెళతామని తెలిపారు.

యుగపురుషుడు : లక్ష్మీపార్వతి

ఎన్‌టిఆర్ యుగపురుషుడు అని ఆయన సతీమణి లక్ష్మీపార్వతి కీర్తించారు. ఎన్‌టిఆర్ ఘాట్ వద్ద నివాళులర్పించిన అనంతరం ఆమె మాట్లాడుతూ ఎన్‌టిఆర్ బాటలో సంక్షేమ పథంలో నడుస్తున్న ముఖ్యమంత్రి జగన్‌కు ఆయన ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయన్నారు.

సమాజ మార్పు కోసం లోవరాజు కృషి

- సంతాప సభలో సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరసింగరావు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

విద్యార్థి దశ నుండే సమాజ మార్పు కోసం లోవరాజు కృషి చేశారని, ఆయన మరణం ప్రజాతంత్ర ఉద్యమానికి తీరని లోటని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నరసింగరావు పేర్కొన్నారు. సిఐటియు తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి లోవరాజు సంతాపసభ మంగళవారం ఉదయం సిఐటియు రాష్ట్ర కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నరసింగరావు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. లోవరాజు అకాల మరణం దిగ్భ్రాంతిని కలిగించిందని అన్నారు. సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ.. కార్మికులను సంఘటితం చేయడంలో లోవరాజు కృషి మరువలేనిదని అన్నారు. అంగన్‌వాడీల సమ్మె సందర్భంగానూ, పేపర్‌మిల్లు కార్మికుల పోరాట సమయంలోనూ కీలకంగా వ్యవహరించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎవి నాగేశ్వరరావు, నాయకులు కె సుబ్బరావమ్మ, కె ధనలక్ష్మి, పి అజయ్‌కుమార్, ఆర్‌వి నరసింహారావు, ముజఫర్ అహ్మద్, కెఆర్‌కె మూర్తి పాల్గొన్నారు.

మండీ బిర్యానీ తిని 8 మందికి అస్వస్థత

- రంగారెడ్డి జిల్లాలో ఘటన

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

మండీ బిర్యానీ తినడంతో ఒకే కుటుంబానికి చెందిన ఎనిమిది మంది అస్వస్థతకు గురయ్యారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణంలో జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. నందిగామ మండల పరిధిలోని అప్పరెడ్డిగూడ గ్రామానికి చెందిన కావాలి నరేందర్ తన పెళ్లి రోజు సందర్భంగా ఈ నెల 22న షాద్‌నగర్ పట్టణంలోని సాయిబాబా ఫ్యామిలీ రెస్టారెంట్‌లో తన కుటుంబ సభ్యులతో కలిసి మండీ బిర్యానీ తిన్నారు. తర్వాత ఇంటికి చేరుకున్న క్రమంలో ఒకరి తర్వాత ఒకరికి వాంతులు, విరేచనాలు అయ్యాయి. దాంతో శంషాబాద్‌లోని ప్రయివేట్ ఆస్పత్రిలో అడ్మిట్ అయ్యారు. అప్పటికే నరేందర్‌కు రక్తపు వాంతులు, విరేచనాలు కావడంతో ఐసియులో చికిత్స పొందుతున్నారు. ఆయనతోపాటు ఆయన భార్య మంగమ్మ, కుటుంబ సభ్యులు దీక్షిత, తన్విక, అనిరుధ్, అభిలాష్, జోష్ణ, సాయి, శ్రీకర్, మొత్తం ఎనిమిది మంది అస్వస్థతకు గురయ్యారు. వీరంతా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. కలుషిత ఆహారం తినడం వల్లనే ఫుడ్ పాయిజన్ అయిందని వైద్యులు నిర్ధారించారు.

రెస్టారెంట్‌లో అధికారులు తనిఖీలు

కాగా, సాయిబాబా ఫ్యామిలీ రెస్టారెంట్‌ను మంగళవారం రంగారెడ్డి జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి ఉదయ్ కుమార్ బృందం తనిఖీలు నిర్వహించింది. సాయిబాబా రెస్టారెంట్‌ను తనిఖీ చేసి వంట సామగ్రి పరిశుభ్రంగా ఉందా లేదా అని పరిశీలించారు. బిర్యానీ శాంపిల్స్ సేకరించి స్వాధీనం చేసుకున్నారు. వంట గది పరిశుభ్రంగా లేకపోవడంతో కేసు నమోదు చేశారు.

ఇజ్రాయిల్ దాష్టీకాన్ని ఖండించండి

సిపిఎం పొలిట్‌బ్యూరో పిలుపు

న్యూఢిల్లీ : రఫాలో నిర్వాసితులు తలదాచుకుంటున్న గుడారాల శిబిరంపై ఆదివారం రాత్రి ఇజ్రాయిల్ సాగించిన దురాగతాలను సిపిఎం తీవ్రంగా తీవ్రంగా ఖండించింది. ఆ పార్టీ పొలిట్‌బ్యూరో మంగళవారం నాడు ఈ మేరకు ఒక ప్రకటన చేస్తూ ఈ దాడిలో 45మంది అమాయక ప్రజలు చనిపోయారు. వీరిలో మహిళలు, పిల్లలు, వృద్ధులు 20 మంది దాకా వున్నారు. రఫాపై దాడిని తక్షణమే ఆపాలంటూ అంతర్జాతీయ న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసినా, వాటిని బేఖాతరుచేస్తూ ఇజ్రాయిల్ సాయుధ బలగాలు అత్యంత అమానుషమైన రీతిలో దాడులు సాగిస్తున్నాయని పొలిట్‌బ్యూరో విమర్శించింది. గత ఏడు మాసాలుగా సాగుతున్న ఈ దాడుల్లో ఇప్పటివరకు 36వేల మందికి పైగా మరణించారు. ఇంకా అనేక వేల మంది శిథిలాల కింద సమాధి అయిపోయారు. ఇజ్రాయిల్ దారుణాలను, అత్యాచారాలను వ్యతిరేకిస్తూ, రఫాపై దాడులను తక్షణమే ఆపాలని, కాల్పుల విరమణ పాటించాలని కోరుతూ ప్రజాస్వామిక, శాంతి కాముకులు గట్టిగా గొంతెత్తాలని పొలిట్‌బ్యూరో పిలుపునిచ్చింది.

మోడీ ప్రభుత్వం వెంటనే ఇజ్రాయిల్ తన నరహంతక యుద్ధాన్ని నిలిపివేయాలని, కాల్పుల విరమణకు అంగీకరించాలని డిమాండ్ చేయాలి. ఇజ్రాయిల్‌కు అన్ని రకాల ఆయుధాల ఎగుమతులను ప్రభుత్వం తక్షణమే నిలిపివేయాలని, ఇజ్రాయిల్ ఈ ఆయుధాలనే తన ఆటవిక యుద్ధంలో ఉపయోగిస్తున్నందున ఈ చర్య తప్పనిసరి అని పొలిట్‌బ్యూరో పేర్కొంది.

పోరాటాలతో 'ఉక్కు'ను కాపాడుకుంటాం

- పోరాట కమిటీ నాయకులు

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

పోరాటాలతో వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకుంటూ వస్తున్నామని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు డి.ఆదినారాయణ అన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు మంగళవారానికి 1202వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో స్టీల్ ట్రాఫిక్ విభాగం ఉద్యోగులు కూర్చున్నారు. వారినుద్దేశించి ఆయన మాట్లాడుతూ.. ప్లాంట్‌ను రక్షించుకునేందుకు సుదీర్ఘకాలంగా కార్మికులు అలుపెరగని పోరాటం చేస్తున్నారని, తప్పక విజయం సాధిస్తామని అన్నారు. ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలు అవలంభించిన బిజెపికి ఈ ఎన్నికల్లో ఘోర పరాభవం తప్పదని పేర్కొన్నారు. ప్రజా కంటక పాలనకు ప్రజలు ఘోరీ కడతారని హెచ్చరించారు. స్టీల్‌ప్లాంట్‌ను లాభాల వైపు నడిపించేందుకు కార్మికులు శాయశక్తులా కృషి చేస్తున్నారని తెలిపారు. ఒక వైపు ఉత్పత్తి తగ్గకుండా పనిచేస్తూనే.. మరోవైపు పోరాటాన్ని కొనసాగిస్తున్నారని అన్నారు.

అడిషనల్ సిఇఒ హరీందర్ ప్రసాద్‌కు వినతిపత్రం అందజేస్తున్న వైసిపి నేతలు

ఉత్తర భారతావనిలో బిజెపికి ఎదురుగాలి

- బూస్టప్ కోసమే అమిత్ షా 17 సీట్ల ప్రకటన
- సజ్జల రామకృష్ణారెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కేంద్రంలోని మోడీ ప్రభుత్వానికి ఉత్తరాదిలో ఎదురుగాలి వీస్తోందని వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. అక్కడ బూస్టప్ కోసం రాష్ట్రంలో కూటమికి 17 స్థానాలు వస్తాయని అమిత్ షా చెబుతున్నారని, వాస్తవ పరిస్థితి అందుకు విరుద్ధంగా వుందని పేర్కొన్నారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఇసి, పోలీసులను అడ్డం పెట్టుకుని ఎన్నికల్లో టిడిపి అరాచకం సృష్టించిందని విమర్శించారు. అధికారంలోకి రాగానే బాధితులను ఆదుకుంటామని తెలిపారు. ఉద్యోగులంతా వైసిపి వెనుకే ఉన్నారని, పోస్టల్ బ్యాలెట్‌కు లేనిపోని నిబంధనలు అడుగుతున్నారని అన్నారు. రాష్ట్రంలో సిఇఒ నిబంధనలకు విరుద్ధంగా ఆదేశాలిచ్చారని విమర్శించారు. మాచర్ల విషయంలో నిష్పక్షపాతంగా విచారణ జరగడం లేదన్నారు. పిన్నెల్లి లక్ష్యంగా ఇసి పనిచేసిందని ఆరోపించారు. సిఎస్ జవహర్ రెడ్డిని తప్పించాలనే టార్గెట్‌తో టిడిపి రెండు నెలలుగా ప్రయత్నాలు చేసిందన్నారు.

సిఇఒ ఆదేశాలపై అభ్యంతరం

పోస్టల్ బ్యాలెట్ చెల్లుబాటు విషయంలో దేశంలో ఎక్కడా లేని నిబంధన రాష్ట్రంలో తీసుకురావడమేమిటని మాజీ మంత్రి పేర్ని నాని ప్రశ్నించారు. ఎన్నికల కమిషన్ ఇచ్చిన నిబంధనలకు విరుద్ధంగా సిఇఒ ఆదేశాలిచ్చారని, దీనిపై తాము అభ్యంతరం తెలుపుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. తక్షణమే సిఇఒ ఆదేశాలు ఉపసంహరించుకోవాలని వైసిపి నేతలు విజ్ఞప్తి చేశారు. పేర్ని నాని, మేరుగ నాగార్జున, శాసనమండలి విప్ లేళ్ల అప్పిరెడ్డి నేతృత్వంలోని వైసిపి ప్రతినిధుల బృందం అడిషనల్ సిఇఒ హరీందర్ ప్రసాద్‌ను కలిసి ఈ మేరకు వినతిపత్రాన్ని అందజేశారు.



డాగ్‌స్క్వాడ్‌తో తనిఖీలు చేపడుతున్న పోలీసులు

తెలంగాణ ఉపముఖ్యమంత్రి నివాసం ప్రజాభవన్‌కు బాంబు బెదిరింపు కాల్

- తెలంగాణ పోలీసుల విస్తృత తనిఖీలు
- ఫేక్ కాల్ అని నిర్ధారించిన పోలీసులు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ప్రజాభవన్.. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కుటుంబం నివాసం ఉంటున్న ప్రజా భవన్‌కు బాంబు బెదిరింపు కాల్ రావడం కలకలం రేపింది. వివరాల్లోకెళ్తే.. మంగళవారం ఓ అజ్ఞాత వ్యక్తి 100కు డయల్ చేసి ప్రజాభవన్‌లో బాంబు ఉందని చెప్పాడు. దాంతో రాష్ట్ర పోలీస్ శాఖ వెంటనే అప్రమత్తమైంది. ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ వింగ్, హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ వింగ్ పోలీస్ అధికారులను రంగంలోకి దింపింది. బాంబ్, డాగ్ స్క్వాడ్ బృందాలు ప్రజాభవన్‌కు చేరుకొని తనిఖీలు చేపట్టాయి. పంజాగుట్ట ఎసిపి మనోహర్ కుమార్ కూడా వెంటనే సంఘటన స్థలానికి తన సిబ్బందితో చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. ప్రజాభవన్ ప్రవేశ ద్వారం నుంచి నివాసం లోపల ఉన్న అన్ని గదులనూ, బెడ్రూమ్స్, కిచెన్, డైనింగ్ హాల్, విజిటర్ హాల్స్, ఉప ముఖ్యమంత్రి ఛాంబర్, జిమ్, గార్డెన్, పరిసర ప్రాంతాలను అణువణువునా తనిఖీలు చేశారు. అదేవిధంగా భట్టి విక్రమార్క కాన్వాయ్, కుటుంబ సభ్యులు వాడుతున్న వాహనాలను కూడా పరిశీలించారు. ప్రజాభవన్‌లో ఉన్న అమ్మవారి ఆలయంలోనూ తనిఖీలు చేశారు. అలాగే మంత్రి సీతక్క నివాసంలోని ప్రతి గదినీ క్షుణ్ణంగా పరిశీలించారు. ఎక్కడా ఏమీ కనిపించకపోవడంతో.. అది ఫేక్ కాల్ అని పోలీసులు భావిస్తున్నారు. బాంబు ఉన్నట్టు ఫోన్ చేసిన వ్యక్తిని సెల్‌ఫోన్ సిగ్నలింగ్ ఆధారంగా కనిపెట్టే పనిలో ఉన్నట్టు తెలుస్తున్నది. ఫోన్ చేసిన వ్యక్తి ఆకతాయా.. లేక ఉద్దేశపూర్వకంగానే చేశాడా? అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఏదేమైనప్పటికీ ప్రజాభవన్‌లో బాంబు ఉందని ఫోన్ రావడంతో ఒక్కసారిగా కలకలం రేగింది.

వంద శాతం కాంట్రాక్టీకరణ!

- విశాఖ రైల్ వ్యాగన్ వర్క్‌షాప్ నిర్వహణ తీరు
- కనీస వేతనానికి నోచని కార్మికులు

సమస్యలను పరిష్కరించాలని సిఐటియు ఆధ్వర్యాన రైల్ వ్యాగన్ వర్క్‌షాప్ ఎదుట ఆందోళన చేపడుతున్న కార్మికులు (ఫైల్ ఫోటో)

ప్రజాశక్తి- గ్రేటర్ విశాఖ బ్యూరో

విశాఖలోని రైల్ వ్యాగన్ వర్క్‌షాప్ నిర్వహణలో కాంట్రాక్టీకరణకే పెద్దపీట వేశారు. దేశంలోనే ఒక్క పర్మినెంట్ రైల్వే ఉద్యోగిలేని వర్క్‌షాప్ ఇది. వంద శాతం కాంట్రాక్టీకరణతో ఇది నడుస్తోంది. 2015-16 రైల్వే బడ్జెట్‌లో కేటాయించిన రూ.213 కోట్ల అంచనా వ్యయంతో 203 ఎకరాల విస్తీర్ణంలో విశాలంగా ఈ రైల్ వ్యాగన్ వర్క్‌షాప్‌ను రైల్వే శాఖ ఆధ్వర్యాన నిర్మించారు. నెలకు 200 వ్యాగన్లు (రైలు బోగీలను) రిపేరు చేసేందుకు 2022లో పూర్తి స్థాయిలో ఆపరేషన్‌లోకి దీన్ని తెచ్చారు. 203 ఎకరాలకుగాను 57 ఎకరాల్లో రైల్ పరిపాలనా భవనం నిర్మించారు. ఈ వ్యాగన్ వర్క్‌షాప్ లోపల రైల్వే ట్రాక్‌లు ఉన్నాయి.

సరుకుల రవాణాకు అనువుగా...

విశాఖపట్నం, గాజువాక ప్రాంతంలో పెద్ద ఎత్తున పరిశ్రమలు ఉన్నాయి. ఫార్మా, స్టీల్, హెచ్‌పిసిఎల్, కోరమండల్, ఇతర అల్యూమినియం రైల్ ర్యాకుల నిర్వహణ కేంద్రంగా ఈ వ్యాగన్ వర్క్‌షాప్‌ను ఏర్పాటు చేశారు. వైజాగ్ పోర్టు, గంగవరం పోర్టు కూడా దగ్గర్లోనే ఉండడంతో సరుకుల రవాణాకు అనువైన రైల్ ర్యాకులు (బోగీలు)ను అందించే పని ఈ వ్యాగన్ వర్క్‌షాప్‌దే. పాత బోగీలను, పాడైన బోగీలను ఈ వర్క్‌షాపునకు తీసుకొచ్చి మరలా కొత్తవిగా మార్చే ప్రక్రియ ఇక్కడ చేపడుతున్నారు. ఇంతకీలకమైన ఈ వర్క్‌షాపులో పర్మినెంట్ ఉద్యోగులు లేరు. వర్కర్లను బదిలీ, ఇంజనీరింగ్ డిప్లమో చేసిన వాళ్ల వంటి వందల సంఖ్యలో ఉన్నారు. వీరిదరికీ కనీస వేతనాలు అమలు కాకపోవడంతో కొంతకాలంగా ఆందోళనలు చేపడుతున్నారు.

12 గంటల పని... ఓటీలకు చెల్లుబేటీ

మొత్తం 600 మంది కార్మికులు ఇక్కడ కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్నారు. విధుల్లో చేరిన తొలి రోజుల్లో తమకు పర్మినెంట్ అయి మంచి జీతాలు లభిస్తాయని వీరంతా ఆశించారు. వెల్డింగ్, కటింగ్, ఫిట్టింగ్, క్రేన్ ఆపరేషన్, డ్రిలింగ్ చక్రాల గేర్ బాక్సులు తయారీ వంటి పనులు వీరు నిర్వహిస్తున్నారు. పర్మినెంట్ సంగతి మరచిపోవాలని రైల్వే అధికారులు చెప్పడంతో వీరు తీవ్ర కలత చెందుతున్నారు. కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ జారీ చేసిన జిఒ ప్రకారం వీరికి రోజుకు రూ.850 కనీస వేతనం చెల్లించాలి. ఇటీవల వరకూ రూ.512 మాత్రమే చెల్లిస్తూ వచ్చారు. జిఒ ప్రకారం జీతం ఇవ్వడం లేదని, ఓవర్ టైం డ్యూటీలు 12 గంటలు చేస్తున్నా అదనంగా డబ్బులు చెల్లించడం లేదని నిలదీసిన ఒక కార్మికుడిని విధుల నుంచి కాంట్రాక్టర్ ఇటీవల తొలగించారు. ఈ నేపథ్యంలో సిఐటియు గాజువాక జోన్ కమిటీ పోరాడడంతో ఆ కార్మికుడిని తిరిగి విధుల్లోకి తీసుకున్నారు. కార్మికుల రోజువారీ వేతనం రూ.612కు పెంచారు.

కాంట్రాక్టర్ల గుప్పెట్లోనే...

గతంలో రైల్ వ్యాగన్ వర్క్‌షాప్ ఇక్కడ లేకపోవడంతో మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్‌లకు వ్యాగన్లు రిపేర్లకు వెళ్లేవి. విశాఖలోని రెండు పోర్టుల నుంచి సరుకులను ఇతర రాష్ట్రాలు, వివిధ ప్రాంతాలకు రైల్ వ్యాగన్లలో తరలించే ఏర్పాట్లలో తీవ్ర జాప్యం జరిగేది. వందల కోట్లరూపాయల మేర వ్యాగన్లను రిపేర్లకు తీసుకెళ్లడంతో సరుకు రవాణాపై ప్రభావం పడేది. విశాఖలోనే ఈ వర్క్‌షాప్ రావడంతో వ్యాగన్లు ఇప్పుడు ఇక్కడే మరమ్మతులు చేస్తున్నారు. పలు విభాగాల్లో వందల సంఖ్యలో కార్మికులు తమ రెక్కల కష్టంతో పనిచేసే వ్యాగన్లను ఆధునికీకరిస్తున్నా వారి శ్రమకు తగ్గ వేతనం రావడం లేదు. వ్యాగన్ వర్క్‌షాప్‌లోని విభాగాలన్నీ 25 మంది కాంట్రాక్టర్ల నియంత్రణలో ఉన్నాయి. వ్యాగన్ వర్క్‌షాప్ రైల్వేదే అయినా, కాంట్రాక్టీకరణతో దీన్లో పనిచేసే కార్మికుల హక్కులు కాలరాయబడుతున్నాయి. భద్రత కరవవుతోంది. పాత బోగీలను కొత్త బోగీలుగా మార్చే దశలో పెయింటింగ్ పనులు చేస్తున్నప్పుడు కెమికల్స్ చేతులపై పడుతున్నాయని, తమకు భద్రతా దుస్తులు కూడా ఇవ్వడం లేదని కార్మికులు ఆవేదన చెందుతున్నారు.

సరైనది కాదు



వంద శాతం కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్‌తో వచ్చిన వ్యాగన్ వర్క్‌షాప్ ఇదే. గతంలో కొంతమందైనా పర్మినెంట్ ఉద్యోగులు ఉండేవారు. ఇప్పుడలా లేదు. అవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ వ్యవస్థల వల్ల బాధ్యతలను నిర్ణయించడం కష్టమైన పని. ఇప్పుడు జరుగుతున్న వివిధ విభాగాల పనులతో కాకుండా రైలు చక్రాలు, వివిధ భాగాల పని కూడా ఇక్కడే చేపడుతున్నారు. పనిభారం పెరిగే అవకాశం ఉంది. ఉద్యోగులను పర్మినెంట్ చేసి వేతనాల సమస్య రాకుండా అధికారులు చర్యలు చేపట్టాలి.

-సిహెచ్.నర్సింగరావు, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

HDB FINANCIAL SERVICES
హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్.
రిజిష్టర్డు ఆఫీసు: రాధిక, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్డు, నవరంగపురం, అహ్మదాబాద్-09.
బ్రాంచి ఆఫీసు: 76-8-10/1, ఫ్లాట్ నం.4, భవాని టవర్స్, స్వాతి థియేటర్ రోడ్డు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రక్కన, భవానీపురం, విజయవాడ-520012.

ముందస్తు అమ్మకపు ప్రకటన

టు: **1.** రవి బిజినెస్ మిషన్స్, గ్రౌండ్ ఫ్లోర్, 29-2-1/3, రామ మందిరం రోడ్, గవర్నర్‌పేట్, విజయవాడ-520002, ఆం.ప్ర. మరియు: ఎన్‌టిఎస్ నం.306, అసెస్మెంట్ నం. 20939 (పాత) 183387, (కొత్త) మున్సిపల్ వార్డు నం.21, రెవెన్యూ వార్డు 9, బ్లాక్ నం.8, డోర్ నం.29-2-1, అశోక్ హాస్పిటల్, విజయవాడ-520002, ఆం.ప్ర. **2. సజ్జా శ్రీ లక్ష్మి,** డోర్ నం.31-16-35, 1వ అంతస్తు, మాచవరం, విజయవాడ, బుల్లమ్మ వీధి, విజయవాడ-520004, ఆం.ప్ర. **3. సజ్జా రవి,** డోర్ నం.31-16-35, 1వ అంతస్తు, మాచవరం, విజయవాడ, బుల్లమ్మ వీధి, విజయవాడ-520004, ఆం.ప్ర. **4. సజ్జా శ్రీలక్ష్మి,** 29-2-1/3, రామ మందిరం రోడ్, గవర్నర్‌పేట్, విజయవాడ-520002, ఆం.ప్ర.
డియర్ సర్/మ్యాడం,
విషయం: ముందస్తు అమ్మకపు ప్రకటన
రెఫరెన్స్: రవి బిజినెస్ మషీన్స్ పేరున **ఖాతా నం.లు 16191369-10819722**

1. మీరు హామీచూపిన పై చెప్పిన సదుపాయం పొంది, **లోన్ ఖాతా నం.లు 16191369-10819722** పరిధిలో మీరు ఒక రుణ సదుపాయం పొందియున్నారు. మీరు ఆస్తికి సంబంధించిన టైటిల్ డీడ్స్ తాకట్టుపెట్టినవి ఇందు దిగువ ప్రత్యేకంగా వివరించబడినవి.
2. రికార్డుల ప్రకారం, రుణానికి సంబంధించిన వడ్డీ వాయిదాలు & అసలు ను చెల్లించుటలో మీరు డిఫాల్టిచెందారు మరియు మీ రుణ ఖాతా అనునది నాన్-పెర్ఫామింగ్ అసెట్‌గా వర్గీకరించబడినది. మీరు తదుపరి జాగ్రత్త వహించవలసింది ఏమనగా, దానిననుసరించి చెల్లించు తేదీ వరకు తదుపరి వడ్డీ మరియు దానిపై ఇతర వ్యయాలుతో **16.02.2023** నాటికి **రూ.74,27,576/- లు (రూపాయలు డెబ్బై నాలుగు లక్షల ఇరువై ఏడు వేల ఐదు వందల డెబ్బై ఆరు మాత్రమే)**ల కొరకు చెల్లించవలసిందిగా కోరుతూ సెక్షన్ 13(2) క్రింద మిమ్ములను **16.02.2023న డిమాండ్ నోటీసు** జారీచేశాము. అయితే, పై సదరు నోటీసుకు మీరు స్పందించక, పోవడంతో **తేది: 29.06.2023 నాటి స్వాధీనతా ప్రకటన** ఆధారంగా పై చెప్పిన ఆస్తిని **స్వాధీనంచేసుకున్నాము** మరియు **21.05.2024**న వాణిజ్య ఆస్తిని **భౌతికంగా స్వాధీనంచేసుకున్నాము.**
3. సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8 సబ్-రూల్ (5)(6)తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద పేరు పేర్కొన్న ఆస్తిని స్వాధీనంచేసుకున్నామని మీరు తదుపరి జాగ్రత వహించండి, పేరు చూపిన వాణిజ్య ఆస్తిని ప్రజల నుండి టెండర్లు ఆహ్వానించుట ద్వారా లేదా బహిరంగ వేలం నిర్వహించుట ద్వారా లేదా ప్రైవేట్ ట్రీటి ద్వారా అమ్మకానికి ముందుకుసాగుతాము: ఇప్పుడు మీ రుణ ఖాతా పై మీ మిగతా పూర్తి బకాయి **22.05.2024** నాటికి **రూ.88,05,646/-**గా దయచేసి గమనించండి మరియు ఈ నోటీసు తేదీ నుండి 30 రోజుల్లోగా **రూ.88,05,646/-లను** చెల్లించవలసిందిగా మిమ్ములందరినీ కోరబడుచున్నది, విఫలం చెందిన పేరుగల ఏదైతే స్థిరాస్తిని **బహిరంగ వేలం** ద్వారా విక్రయించబడుతుంది.
4. సార్ఫసీ యాక్ట్ యొక్క సెక్షన్ 13(8) తో చదువబడే ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(5)&(6) క్రింద దీనిని దయచేసి 30 30 నోటీసుగా భావించగలరు, ఏదైతే అన్ని ఖర్చులు, చార్జీలు మరియు వ్యయాలతో మీ రుణ ఖాతా పై మిగతా మొత్తాలను రికవరీ చేయుల కొరకు తాకట్టుపెట్టిన ఆస్తిని అమ్మకానికి పెట్టబడుతుంది, ఏదైతే దయచేసి గమనించగలరు.

సెక్యూరిటీస్ యొక్క షెడ్యూలు

కృష్ణా జిల్లా, విజయవాడ ఈస్ట్ రిజిస్ట్రేషన్ జిల్లా, గునడాల రిజిస్ట్రార్ ఆఫీసు, విజయవాడ, గవర్నర్‌పేట్, 2వ టౌన్, మున్సిపల్ వార్డు నం.21, రెవెన్యూ వార్డు నం.9, బ్లాక్ నం.8, ఎన్.టి.ఎస్.నం.306, పాత అసెస్మెంట్ నం.20939, కొత్త అసెస్మెంట్ నం.183387, డోర్ నం.29-2-1 మరియు విస్తీర్ణం 149.59చ.గ.లు భవనము మరియు **సరిహద్దులు: ఐటెం నం.1: తూర్పు:** సూరత్రి పడెగమ్మ రమణమ్మ కొంత విస్తీర్ణం 32.92అ.లు యొక్క కొంత విస్తీర్ణపు గోడ 3.6 వెడల్పు బాట. **దక్షిణం:** సుర్రటి కొండలరావు ఆస్తి 40.0అ.లు, **పడమర:** పాతిబండ్ల అప్పారావు ఆస్తి 34.0అ.లు, **ఉత్తరం:** రామిశెట్టి దుర్గమ్మ ఆస్తి 40.25అ.లు, దానిపై అన్ని అప్పుర్టెనెన్సెస్‌తో మరియు రెండు అంతస్తుల భవనము 149.59చ.గ.లు లేదా 125.076చ.మీ.ల మధ్యలో సైటు.
ఐటెం నం.2 మున్సిపల్ రోడ్ బాటా యొక్క తూర్పు వైపు సరిహద్దులు: తూర్పు: రామ మందిరం రోడ్ మున్సిపల్ రోడ్డు గా పిలవుబడు 3.50అ.లు. **దక్షిణం:**
సుర్రటి కొండరావు & ఇతరుల ఆస్తి 35.90అ.లు, **పడమర:** 1వ ఐటెం, **ఉత్తరం:** సురటి పడెగమ్మ రమణమ్మ గోడ 35.90అ.లు.
13.66చ.గ.లు లేదా 11.421చ.మీ.ల మధ్య దారి మరియు 1,2 ఐటెంలలో అన్ని అప్పుర్టెనెన్సెస్‌తో విస్తీర్ణం 163.25చ.గ.లు లేదా 136.498చ.మీ.ల సైటుకు వచ్చునది.

తేది: 22.05.2024 **సం/- అధీకృత అధికారి,**
ప్రదేశం: విజయవాడ **హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్**

HDFC BANK హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్
రిజిస్టర్డు ఆఫీసు: హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ హౌస్, సేనాపతి బాపట్ మార్గ్, లోయర్ ప్యారెల్, ముంబయి.
బ్రాంచి: డిపార్టుమెంట్ ఫర్ స్పెషల్ ఆపరేషన్, సెనిసుల బిజినెస్ పార్క్, బి-టవర్, 4వ అంతస్తు, డావన్ మిల్స్ కాంపౌడ్, గణ్‌పత్ రావ్ కదం మార్గ్, లోయర్ ప్యారెల్ (వెస్ట్), ముంబయి-400 013.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002(సార్ఫసీ యాక్ట్) యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు.

టు,
1. **మెసర్స్ శివసాయి ఎక్స్‌పోర్ట్స్, ఒక పార్టనర్‌షిప్ సంస్థ (రుణగ్రహీత),** గట్ నం.740/21, పింపల్‌గావ్న్ వాని హైవే, ఎన్‌డి వైన్స్ దగ్గర, పోస్టు ఖేడ్‌గావ్న్, తాలూక దిండోరి, నాసిక్-422206, మహారాష్ట్ర.
మరియు: ప్లాట్ నం.ఎఫ్‌డి 17, ఫుడ్ పార్క్, వించూర్, ఔరంగాబాద్ రోడ్, నాషిక్, మహారాష్ట్ర-422305.
2. **శ్రీ చెరుకూరి సాంబశివ రావు, తండ్రి శివ రామయ్య చెరుకూరి (పార్టనర్, తాకట్టుదారు & హామీదారు)** డోర్ నం. 5-60-2/15, 4/2 అశోక్ నగర్, గుంటూరు, ఆం.ప్ర.-522002.
3. **శ్రీమతి చెరుకూరి శివ కుమారి భర్త శ్రీ సాంబశివ రావు చెరుకూరి, (పార్టనర్& హామీదారు),** డోర్ నం. 5-60-2/15, 4/2 అశోక్ నగర్, గుంటూరు, ఆం.ప్ర.-522002.
4. **శ్రీ చెరుకూరి నరేశ్ సాంబశివ ఛౌదరి (తాకట్టుదారు& హామీదారు),** డోర్ నం. 5-60-2/10, 4/2 అశోక్ నగర్, గుంటూరు, ఆం.ప్ర.-522002.

ఇందుమూలంగా మూలంగా మీకు ప్రకటన ఇవ్వడమేమనగా, సార్ఫసీ యాక్ట్ యొక్క సెక్షన్ 13(2) క్రింద, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిచేత తేది **04.05.2024** నాటి నోటీసు కలిగియున్న ఎన్వలప్ మీకు స్పీడు పోస్టు అక్నాలెడ్జిమెంట్ డ్యూ/ రిజిస్టర్డు పోస్టు ద్వారా పంపబడినది. సాధారణ విధానంలో ప్రభావంచూపలేదు.
సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3 ఆధారంగా ఇందుమూలంగా మీకు బట్వాడా చేశాము. మీరు పోస్టు షిప్‌మెంట్/ ఎఫ్‌బిడి ఫెసిలిటీ, ప్రి-షిప్‌మెంట్ క్రెడిట్ సదుపాయం, క్యాష్ క్రెడిట్ సదుపాయం, టర్మ్‌లోన్, జిఇసిఎల్ ఎక్స్‌టెన్షన్ మరియు ఆస్తిపై జిఇసిఎల్ ఎక్స్‌టెన్షన్ లోన్ పొందియున్నారు మరియు తిరిగి చెల్లించుటలో మీరు డిఫాల్టిచెందిన దృష్ట్యా, రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాలతో అనుసరించి, 31 మార్చి 2024న "నాన్ పెర్ఫామింగ్ అసెట్స్"గా మీ ఖాతా వర్గీకరించబడినది.
ఇందుమూలంగా మిమ్మల్ని కోరునది ఏమనగా, ఈ నోటీసు ప్రచురన తేదీ నుండి **60 రోజుల్లోగా** చెల్లించు తేదీ వరకు దానిపై కాంట్రాక్చువల్ రేటున తదుపరి వడ్డీ& ఇతర ఖర్చులు, చార్జీలు, ఇన్సిడెంటల్ వ్యయాలుతోపాటు పూర్తి బకాయి మొత్తాలు **రూ.110,58,81,339.89పై.లు (రూపాయలు ఒక వంద పది కోట్ల యాభై ఎనిమిది లక్షల ఎనభై ఒక వేల మూడు వందల ముప్పై తొమ్మిది మరియు ఎనభై తొమ్మిది పైసలు మాత్రమే)**లను చెల్లించవలసిందిగా కోరబడుచున్నది. విఫలం చెందిన ఏదైతే, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ దిగువ వివరించినట్లు సెక్యూర్డ్ అసెట్స్ (తాకట్టుదారు/హైపోతికేటెడ్)ను స్వాధీనంచేసుకొందురు, ల్యాండ్ యొక్క చట్టం క్రింద ఇవ్వబడిన ఇతర హక్కులు ఏవేనికి పక్షపాతంలేకుండా, సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద ఇవ్వబడిన అన్ని హక్కులను వినియోగిస్తుంది.
హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతిలేకుండా అమ్మకం, లీజు లేదా ఇతర విధానాల ద్వారా సదరు అసెట్‌ను మీరు బదిలీచేయలేరని సెక్షన్ 13(13) క్రింద మీకు నోటీసుకూడా పెట్టబడినది.

సెక్యూర్డ్ అసెట్స్

చరాస్తులు: స్టాకుల, బుక్ డెట్స్& ప్లాంట్& మిషనరీల హైపోతికేషన్.
స్థిరాస్తి: (ఎ) మెసర్స్ శివసాయి ఎక్స్‌పోర్ట్స్ కు లీజ్‌హోల్డ్ హక్కులతోపాటు చెరుకూరి సాంబశివ రావు చేత స్వంతమైన ఖేడ్‌గాం, తాలూక దిండోరి-422202, జిల్లా-నాసిక్, మహారాష్ట్ర వద్దగల నిర్మిణంతోపాటు హెచ్.00.60.ఆర్ అనునది గట్ నం.740/21 బయటి వైపు ఏదైతే పూర్తి ఏరియా విస్తీర్ణం హెచ్.02.21.ఆర్ + పి.కె.హెచ్.00.39.ఆర్. పూర్తి ఏరియా విస్తీర్ణం హెచ్.02.60.ఆర్ కలిగియున్న ఇండస్ట్రియల్ ఉపయోగం కొరకు ల్యాండ్‌తో ఆస్తి యొక్క మొత్తం భాగం మరియు **సరిహద్దులు:** తూర్పు: ఓజార్ఖెడ్ కాలువ, పడమర: వాణి పింపల్‌గాం రోడ్, దక్షిణం: గట్ నం.740/21(పి), ఉత్తరం: టిస్గాం డ్యామ్ కొరకు సేకరించిన ఏరియా.
(బి) మెసర్స్ శివసాయి ఎక్స్‌పోర్ట్స్ స్వయంతమైన మరియు 69800.00చ.మీ.ల విస్తీర్ణం కలిగియున్న జిల్లా నాసిక్, నిఫాడ్, నిఫాడ్ మున్సిపల్ కౌన్సిల్ తాలూక పరిధుల్లో వించూర్ గ్రామపరిధుల్లో అదనపు వించూర్ ఇండస్ట్రియల్ ఏరియా, ఫుడ్ పార్క్, ప్లాట్ నం. ఎఫ్‌డి17గల ఆస్తి యొక్క మొత్తం భాగం మరియు **సరిహద్దులు:** తూర్పు వైపు: ప్లాట్ నం. ఎఫ్‌డి-18 మరియు ఎంఐడిసి రోడ్, పడమర వైపు: గట్ నం.124/పార్ట్, దక్షిణం వైపు: అటవీ భూమి, ఉత్తరం వైపు: ఎంఐడిసి సరిహద్దుగోడ.
(సి) చెరుకూరి సాంబశివరావు చే స్వంతమైన ఎస్‌ఆర్‌ఒ పెదకాకాని పరిధిలో గుంటూరు జిల్లా, ఉప్పలపాడు గ్రామం& గ్రామపంచాయతి ఏరియా వద్దగల డోర్ నం.లు 211& 212 లో కవరుఅయిన అన్ని ఈజిమెంట్ హక్కులు మొ॥వాటితోపాటు ఎక.0.36సెంట్లు లేదా 1742చ.గ.ల విస్తీర్ణం మరియు **సరిహద్దులు:** తూర్పు: ప్రభుత్వ డొంక, దక్షిణం: డోనీ ఆస్తి, పడమర: వాగు, ఉత్తరం: సక్కుర్తి అమలా రాణి ఆస్తి.
(డి) చెరుకూరి సాంబశివరావుచే స్వంతమైన ఎస్‌ఆర్‌ఓ పెదకాకాని పరిధిలో, గుంటూరు జిల్లా, ఉప్పలపాడు గ్రామం& గ్రామపంచాయతి ఏరియా వద్దగల డోర్ నం.లు 211& 212లో కవరైన అన్ని ఈజిమెంట్ హక్కులు మొ॥వాటితోపాటు 1790.80చ.గ.ల విస్తీర్ణపు సైటు. మరియు **సరిహద్దులు:** తూర్పు: ప్రభుత్వ డొంక, దక్షిణం: ఓరుగంటి శ్రీ కృష్ణ ప్రసాద్ ఆస్తి, తిరిగి తూర్పు: చిగురుపాటి మాధవి లత& ఇతరుల ఆస్తి, తిరిగి దక్షిణం: వాగు, పడమర: వాగు, ఉత్తరం: డోనర్ ఆస్తి.
(ఇ) శ్రీ చెరుకూరి సాంబశివ రావుచే స్వంతమైన గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, 4వ లేన్, రెవెన్యూ వార్డు నం.7, ప్రస్తుత వార్డు నం.5, కొత్త అసెస్మెంట్ నం.1021016830, సక్కు గ్రూప్ కాంప్లెక్స్, గుంటూరు జిల్లా, గుంటూరు-522050, ఆం.ప్ర. పరిధిలో అశోక్ నగర్ వద్దగల అసెస్మెంట్ నం. 5327/సి ఆధారంగా డోర్ నం.5-60-2/93 గల డోర్ నం. 4-ఎఫ్‌లో కవరుఅయిన దానిపై ఆర్‌సిసి రూఫ్డ్ భవనముతోపాటు 127.50చ.గ.ల విస్తీర్ణపు సైటు. **సరిహద్దులు:** తూర్పు: ఈ ఆస్తి & చెరుకూరి విజయ లక్ష్మి ఆస్తి మధ్య ఉమ్మడి ప్రహారీగోడ, దక్షిణం: శ్రీ అపార్టుమెంట్ ఆస్తి, పడమర: చెరుకూరి పద్మజా ఆస్తి, ఉత్తరం: మున్సిపల్ రోడ్.
(ఎఫ్) శ్రీ చెరుకూరి నరేశ్ ఛౌదరిచే స్వంతమైన టి.ఎస్.నం.534, పాత మున్సిపల్ వార్డు నం.14, బ్లాక్ నం.8, డోర్ నం.19-16-85 దగ్గర, ఐపిడి కాలనీ రోడ్డు, సంగడిగుంట, గుంటూరు సిటీ, గుంటూరు-522050, ఆం.ప్ర. లో కవరుఅయిన 826చ.గ.ల విస్తీర్ణపు ప్లాట్ నం.9గల సైటు. **సరిహద్దులు:** తూర్పు: షేక్ మహ్మద్ జియావుద్దిన్ ఆస్తి, దక్షిణం: 25అ.లు వెడల్పు రోడ్డు, పడమర: పెద్ది నాగేశ్వర రావు యొక్క ప్లాట్ నం.1 యొక్క ఆస్తి, ఉత్తరం: ఎ.పి.ఎస్.పి.డి.ఇ.ఎల్ ఆస్తి.
("సెక్యూర్డ్ అసెట్స్"గా వాటినన్నింటిని ఆ తరువాత సేకరణలో పేర్కొనబడును)
సెక్యూర్డ్ అసెట్స్ విడిపించుకొనుటకు అందుబాటులోగల సమయంకు సంబంధించి, చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) యొక్క నియమాలపై మీరు దృష్టిసారించవలసిందిగా కూడా కోరబడుచున్నది.

హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తరపున,
ప్రదేశం: గుంటూరు **రూపేష్ వాగే, అధీకృత అధికారి.**
తేది: 29.05.2024 **స్పెషల్ ఆపరేషన్ డిపార్టుమెంట్.**

ఉపాధి పనుల ప్రదేశాల్లో సౌకర్యాలు కల్పించాలి

ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న దడాల సుబ్బారావు

- వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్

ప్రజాశక్తి - కరప(కాకినాడ జిల్లా)

ఉపాధి హామీ పనులు నిర్వహిస్తున్న ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాలసుబ్బారావు డిమాండ్ చేశారు. కాకినాడ జిల్లా కరప మండలం వాకాడ గ్రామంలో ఉపాధి పనులు చేస్తున్న కార్మికులను మంగళవారం ఆయన కలిసి మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పని ప్రదేశంలో కనీస వసతులు ఉండట్లేదని, టెంట్లైనా వేయడం లేదని కార్మికులు చెప్పారు. తాగునీటిని ఇంటి నుంచి తెచ్చుకుంటున్నామని, పనిముట్లకూ డబ్బులు ఇవ్వట్లేదని తెలిపారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ కమ్యూనిస్టుల పోరాటాల ఫలితంగానే ఉపాధి హామీ చట్టం అమల్లోకి వచ్చిందని, నేటి పాలకుల నిర్లక్ష్యం కారణంగా ఈ చట్టం నీరుగారుతోందని అన్నారు. ఈ పథకాన్ని కాపాడుకుంటేనే కార్మికులకు ఎంతో కొంత మేలు జరుగుతుందని తెలిపారు. గతంలో పని ప్రదేశాల్లో అనేక సౌకర్యాలు ఉండేవని, వాటిని నేటి ప్రభుత్వాలు ఎత్తివేశాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫలితంగా పని ప్రదేశాల్లో కార్మికులు అనేక కష్టాలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. కార్మికులు ఎవరైనా ప్రమాదవశాత్తు మరణిస్తే వారికి ఎలాంటి ఇన్సూరెన్స్ సదుపాయమూ లేదని, కార్మికుడు మరణిస్తే రూ.5 లక్షల ఇన్సూరెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు టి ఈశ్వరరావు, కెఎన్ శ్రీనివాస్, కరప మండల నాయకులు చోడిశెట్టి కృష్ణ, శ్రీనివాసరావు, గోవిందు, పొట్లకాయల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రేపు ఎపి ఇసెట్ ఫలితాలు

ప్రజాశక్తి-అనంతపురం

ఎపి ఇసెట్-2024 పరీక్ష ఫలితాలు ఈ నెల 30వ తేదీన విడుదల కానున్నాయి. అనంతపురం జెఎన్‌టియు, ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యామండలి సంయుక్తంగా ఈ నెల 8న ఇసెట్ నిర్వహించాయి. ఈ ఫలితాలను శుక్రవారం ఉదయం 11 గంటలకు ఉన్నత విద్యామండలి చైర్మన్ కె హేమచంద్రారెడ్డి విడుదల చేయనున్నారు. ఈ సందర్భంగా జెఎన్‌టియు వైస్‌ఛాన్సలర్, ఎపి ఇసెట్ చైర్మన్ జివిఆర్ శ్రీనివాసరావు, ఇసెట్ కన్వీనర్ పిఆర్ భానుమూర్తి మంగళవారం జెఎన్‌టియులో విలేకరులతో మాట్లాడారు. ఎపి ఇసెట్ ప్రశ్నాపత్రం ప్రిలిమినరీ 'కీ'ని ఈ నెల 10న వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచామని, 'కీ'పై అభ్యంతరాలను ఈ నెల 12వ తేదీ వరకు స్వీకరించామని చెప్పారు. అభ్యంతరాలను పరిశీలించి నిపుణుల సూచనల మేరకు తుది 'కీ' మేరకు ఫలితాలు సిద్ధం చేశామని తెలిపారు.

ICICI Home Finance | **కార్పొరేట్ ఆఫీసు:** ఐసిఐసిఐ హెూమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, ఐసిఐసిఐ హెచ్‌ఎఫ్‌సి టవర్, అంధేరి-కుర్ల రోడ్, అంధేరి (ఈస్ట్), ముంబయి-400059, ఇండియా.
బ్రాంచి ఆఫీసు: సుప్రియ టవర్స్, అప్పర్ గ్రౌండ్ ఫ్లోర్, డోర్ నం.5-37-155, 4/15, బ్రోదిపేట్, గుంటూరు, ఆం.ప్ర.-522002
బ్రాంచి ఆఫీసు: 2వ అంతస్తు, 40-1-129/1,ఆర్‌సిసి బిల్డింగ్, మహాత్మాగాంధీ రోడ్, చంద్రమౌళిపురం, విజయవాడ-520010.

ప్రైవేట్ ట్రీటి ద్వారా స్థిరాస్తుల అమ్మకం కొరకు ప్రకటన

ది సెక్యూరిటి ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9(1)తో చదువబడే రూల్ 8(8)తో చదువబడే, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద ప్రైవేట్ ట్రీటీ ద్వారా స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన.
దిగువ పేర్కొన్న తాకట్టుపెట్టిన ఆస్తి అమ్మకం కొరకు ఐసిఐసిఐ హెూమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (ఐసిఐసిఐ హెచ్‌ఎఫ్‌సి) పలుదఫాలుగా-వేలంలను నిర్వహించింది, అయితే, అట్టి అన్ని వేలాలు విఫలం చెందాయి. ఇప్పుడు, ఒక ఆసక్తిగల కొనుగోలుదారు సదరు ఆస్తిని రిజర్వుధరకు కొనుగోలుచేయుటలో ఒక ఆఫర్‌తో ఐసిఐసిఐ హెచ్‌ఎఫ్‌సిని ముందకువచ్చారు. ఇందుమూలంగా సర్వజనులకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీతలు& హామీదారులకు ప్రకటన ఇవ్వడమేమనగా, దిగువ వివరించిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తాకట్టు/చార్జ్‌చేయబడిన దానిని, ఐసిఐసిఐ హెూమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిచేత **భౌతికంగా స్వాధీనంచేసుకోబడినది** మరియు దానిని ఇందు దిగువ ఇవ్వబడిన సంక్షిప్త వివరాల ప్రకారం ప్రైవేట్ ట్రీటి రూపేనా "ఎక్కడ ఏది ఎలా ఉన్నది, అక్కడ అది అలాగే ఉంటుంది" ప్రాతిపదికన విక్రయించబడుతుంది.

క్ర సం.	రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలు/ హామీదారులు/చట్టబద్ధ వారసులు పేరు/ రుణ ఖాతా నంబరు	ఏవేని తెలిసిన రుణభారాలతో ఆస్తి వివరణ	బకాయి మొత్తాలు	రిజర్వు ధర / ధరావత్తు	ఆస్తి పరిశీలన తేది& సమయం	వేలం తేది& సమయం
(A)	(B)	(C)	(D)	(E)	(F)	(G)
1.	సుబ్బారావు తుమ్మట (రుణగ్రహీత), రజిని కుమారి తుమ్మటి (సహ- రుణగ్రహీత), లోన్ అకౌంట్ నం. LHVJW00001298197	ప్లాట్ నం.57, క్వీన్స్ పార్క్, ఎల్‌పి నం.146/2015/విజిఎ, చందర్లపాడు మండలం, కోనాయపాలెం, కృష్ణా, ఆం.ప్ర.-521183.	Rs. 10,75,937/- May 22, 2024	Rs. 2,82,000/- / Rs. 28,200/-	June 10, 2024 11:00 AM 03:00 PM	June 19, 2024 02:00 PM 03:00 PM
2.	రవి కుమార్ ఓరుగంటి (రుణగ్రహీత) శ్రీలక్ష్మి ఓరుగంటి (సహ-రుణగ్రహీత), లోన్ అకౌంట్ నం. LHVJW00001291504	ప్లాట్ నం.95, రోడ్ నం.2, ఫేజ్-2, డ్రీమ్ సిటీ, బిజర్ విగ్రహం దగ్గర, గుడివాడ-పామరు రోడ్‌కు దగ్గర, కొమరవోలు గ్రామం, పామర్రు మండలం, ఆం.ప్ర.-521322.	Rs. 29,08,408/- May 22, 2024	Rs. 7,30,000/- / Rs. 73,000/-	June 10, 2024 11:00 AM 03:00 PM	June 19, 2024 02:00 PM 03:00 PM

ఆన్‌లైన్ వేలం మా వేలం ఏజెనీ **గ్లోబెల్ టెక్** యొక్క వెబ్‌సైట్ (**యూఆర్‌ఎల్ లింక్**-https://BestAuctionDeal.com) పై నిర్వహించబడుతుంది. ఆసక్తిగల బిడ్డరుదారులు ధరావత్తు డిపాజిట్ (ఇఎండి) ఆర్‌టిజిఎస్/డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి)(రెఫర్ కాలం ఇ) రూపంలో **ఐసిఐసిఐ హెూమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్,** సుప్రియ టవర్స్, అప్పర్ గ్రౌండ్ ఫ్లోర్, డోర్ నం.5-37-155, 4/15, బ్రోదిపేట్, గుంటూరు, ఆం.ప్ర.-522002 **వద్ద జూన్ 18, 2024న లేదా ముందుగా సా॥ 04:00గం.లకు** ముందు దాఖలుచేయవలెను.
ఆసక్తిగల బిడ్డరుదారులు రిజిస్ట్రేషన్ ఫారం& బిడ్ నియమాలు& షరతులు కలిగియున్న సంతకంచేసిన కాపీని **ఐసిఐసిఐ హెూమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్,** సుప్రియ టవర్స్, అప్పర్ గ్రౌండ్ ఫ్లోర్, డోర్ నం.5-37-155, 4/15, బ్రోదిపేట్, గుంటూరు, ఆం.ప్ర.-522002 **వద్ద జూన్ 18, 2024న లేదా ముందుగా సా॥ 05:00గం.లకు** ముందు దాఖలుచేయవలెను. ధరావత్తు, డిమాండ్ డ్రాఫ్టు (డిడి)ని **కృష్ణా** వద్ద చెల్లుబడునట్లుగా **"ఐసిఐసిఐ హెూమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**-యాక్షన్" పేరున జాతీయ/షెడ్యూల్డు బ్యాంకు నుండి తీయవలెను.
పై పేర్కొన్న కొనుగోలులో ఆసక్తిగల వారి ఆఫర్ మొత్తాలకు మించిన గరిష్ట బిడ్స్‌ను సమర్పించవలసిందిగా సర్వజనులను కోరబడుచున్నది. ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా, ఆసక్తిగల కొనుగోలుదారు కంటే గరిష్ట ధర ఆఫర్‌లు అందని పిమ్మట, తాకట్టుపెట్టిన ఆస్తిని ఐసిఐసిఐ హెచ్‌ఎఫ్‌సి అనునది, ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9(1)తో చదువబడే రూల్ 8(8) ప్రకారం ఆసక్తిచూపుతున్న సదరు కొనుగోలుదారుకే విక్రయించబడుతుంది.
వేలం నియమాలు& షరతులు, పరిశీలన లేదా టెండర్లు దాఖలుచేయుటలో ఏవేని తదుపరి సందేహాల కొరకు, దయచేసి సంప్రదించండి: **ఐసిఐసిఐ హెూమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, ఫోన్: 022-69974300** లేదా మా **సేల్స్ & మార్కెటింగ్ పార్టనర్ నెక్షెన్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్.**
ఏ తదుపరి కారణాలు చూపకుండానే ఏదేని లేదా అన్ని బిడ్స్‌ను తిరస్కరించు అధికారాలను అధీకృత అధికారి కలిగియుంటారు.
అమ్మకం యొక్క వివరణాత్మ నియమాలు& షరతుల కొరకు, దయచేసి దర్శించండి:**https://www.icicihfc.com/**

తేది: మే 29, 2024 **అధీకృత అధికారి,**
ప్రదేశం: కృష్ణ **ఐసిఐసిఐ హెూమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**

BEFORE THE HONOURABLE DEBT RECOVERY TRIBUNAL VISAKHAPATNAM

M.A.NO.150/2023
in
O.A.NO.926/2023
Summons under sub-section (4) of section 19 of the Act, read with Sub-rule (2A) of rule 5 of the Debt Recovery Tribunal (Procedure) Rules, 1993.

Punjab National Bank, Sattenapalli Branch, Guntur
Vs
Sri Mandapu Krishna Rao and anothers

To,
1. **Shri Mandapu Krishna Rao, S/o. Venkateswarlu,** 1-38, Bhatlurlu Village, Sattenapalli, A.P-522403.
2. **Shri Nandigama Peddabbaye, S/o. Chinna Sitaramaiah,** 5-26, Gudupudi, Sattenapalli, A.P-522403.

SUMMONS TO DEFENDANTS BY WAY OF PAPER PUBLICATION

WHEREAS, **M.A.NO/150/2023 in OA/926/2023** was listed before Hon'ble Presiding Officer / Registrar on **11/09/2024.**
WHEREAS this Honorable Tribunal is pleased to issue summons / notice on the said Application under section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of **Rs.26,21,253/-** (Application along with copies of documents etc., annexed).
In accordance with sub-section (4) of section 19 of the Act, You, the Defendants are directed as under :-

1. To show cause within thirty days on the Service of summons as to why relief prayed for should not be granted;
2. To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial 3A of the original applications;
3. You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties:
4. You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which the security interest is created and / or other assets and properties specified or disclosed under serial no 3A of the original application without the prior approval of the Tribunal
5. You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course, of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
6. You are also directed to file the Written Statement with a copy thereof furnished to the applicant and to appear before **Presiding Officer/ Registrar on 11.09.2024 at 10:30 A.M.** failing the application shall be heard and decided in your absence.

Given under my hand and seal of this Tribunal on this 28th day of May 2024.

Signature of the Officer
Authorised to issue summons

IKF Home Finance Limited
IKF Home Finance
Regd. Off.: 40-1-144, 1st Floor,Corporate Centre, M.G. Road, VIJAYAWADA, AP - 520010
CIN: U65922AP2002PLC039417 **Phone:** 866+2474644, 2474633 **Fax:** 0866+2485755
Email: cs@ikfhomefinance.com **Web**: www.ikfhomefinance.com

EXTRACT OF FINANCIAL RESULTS FOR THE QUARTER ENDED AND YEAR ENDED MAR 31, 2024

(Amount in Lakhs unless otherwise stated)

Sl. No.	Particulars	Quarter ended 31-Mar-24 (Unaudited)	Quarter ended 31-Dec-23 (Unaudited)	Quarter ended 31-Mar-23 (Unaudited)	Year ended 31-Mar-24 (Audited)	Year ended 31-Mar-23 (Audited)
1.	Total Income from Operations	3,675.45	4,420.03	2,716.39	14,436.66	9,057.44
2.	Net Profit / (Loss) for the period (before Tax and Exceptional items)	603.42	1,471.85	379.43	3,248.67	1,437.77
3.	Net Profit / (Loss) for the period before tax (after Exceptional items)	603.42	1,471.85	379.43	3,248.67	1,437.77
4.	Net Profit / (Loss) for the period after tax (after Exceptional items)	371.39	1,112.05	261.02	2,368.25	1,071.61
5.	Total Comprehensive Income for the period [Comprising Profit / (Loss) for the period (after tax) and Other Comprehensive Income (after tax)]	379.35	1,038.39	347.91	2,352.29	1,129.72
6.	Paid up Equity Share Capital	6,924.82	6,440.42	6,214.32	6,924.82	6,214.32
7.	Reserves (excluding Revaluation Reserve)	14,413.93	10,079.31	8,106.38	14,413.93	8,106.38
8	Net worth	21,338.75	16,519.73	14,320.70	21,338.75	14,320.70
9	Outstanding Debt	71,545.77	66,618.28	52,387.60	71,545.77	52,387.60
10	Outstanding Redeemable Preference Shares	-	-	-	-	-
11.	Debt Equity Ratio	3.35	4.03	3.66	3.35	3.66
12.	Earnings Per Share (of Rs. 10 /- each) (for continuing and discontinued operations) -					
	1.Basic: (Rs)	0.56	1.73	0.53	3.69	2.18
	2.Diluted: (Rs)	0.56	1.73	0.53	3.69	2.18
13.	Capital Redemption Reserve	-	-	-	-	-
14.	Debenture Redemption Reserve	-	-	-	-	-
15.	Debt Service Coverage Ratio	NA	NA	NA	NA	NA
16.	Interest Service Coverage Ratio	NA	NA	NA	NA	NA

Note
a) The above is an extract of the detailed format of financial results filed with the Stock Exchanges under Regulation 52 of the SEBI (Listing and Other Disclosure Requirements) Regulations, 2015. The full format of the financial results are available on the websites of the BSE Limited and the company at www.bseindia.com and www.ikfhomefinance.com respectively.
b) For the items referred in sub-clauses (a),(b),(d) and (e) of the Regulation 52 (4) of the SEBI (Listing and Other Disclosure Requirements) Regulations, 2015, the pertinent disclosures have been made to the Stock Exchanges i.e. BSE Limited and can be accessed at www.bseindia.com.
c) The previous year/period figures have been regrouped/reclassified whenever necessary to confirm to the current financial period figures.

For and on behalf of the Board of Directors of
IKF Home Finance Limited
Sd/-
V Vasantha Lakshmi
Managing Director
DIN: 03610979

Place : Hyderabad
Date : 27 May 2024

సంపాదకీయం

నిర్లక్ష్యానికి భారీ మూల్యం

ప్రాణం పోయాల్సిన ఆసుపత్రులు, వినోదాన్ని అందించాల్సిన ప్లేజోన్లు చిన్నారుల ప్రాణాలను బలిగొనడం అత్యంత విషాదకరం. పుట్టే బిడ్డ కోసం కలలు కనని, పుట్టిన బిడ్డ ఎదుగుదలను చూడాలని తపన పడని తల్లిదండ్రులు ఎక్కడా కనిపించరు. వారికి చిన్న ముల్లు గుచ్చుకుంటేనే తల్లడిల్లిపోతాం...అలాంటిది బూడిదకుప్పలా మారారంటే ఆ తల్లుల, తండ్రుల, కుటుంబాల శోకాన్ని తీర్చగలిగే వారెవరు?

అభివృద్ధి నమూనాగా ఊదరగొడుతున్న గుజరాత్‌లోని రాజ్‌కోట్‌లో తొమ్మిదిమంది చిన్నారులుసహా 28 మంది బూడిద కుప్పగా మారడం, డిఎన్‌ఎ ఆధారంగా వారిని గుర్తించాల్సిన దుస్థితి రావడం ఘోరం. అదే రోజు ఢిల్లీలోని వివేక్ విహార్‌లోని బాలల ఆసుపత్రిలో ఏడుగురు నవజాత శిశువులు సజీవ దహనమయ్యారు. గంటల వ్యవధిలో జరిగిన ఈ రెండు ఘటనలు యావత్ దేశాన్ని కలచివేశాయి. రాజ్‌కోట్‌లోని టిఆర్‌పి గేమింగ్ జోన్‌లోని మొదటి ఫ్లోర్ పైకప్పునకు వెల్డింగ్ పనులు చేస్తుండగా.. ఆ నిప్పురవ్వలు పెట్రోలు డబ్బాలు లేదా ప్లాస్టిక్ లాంటి వస్తువులపై పడి మంటలు చెలరేగినట్లు సిసి టివి కెమెరాల్లో రికార్డయిన వీడియో ద్వారా తెలుస్తోంది. ఈ ఘటనపై సుమోటాగా విచారించిన గుజరాత్ హైకోర్టు మున్సిపల్ కార్పొరేషన్, రాష్ట్రప్రభుత్వంపై తీవ్రస్థాయిలో మండిపడింది. తగిన అనుమతుల కోసం దరఖాస్తు చేసుకోలేదంటూ రాష్ట్రప్రభుత్వ న్యాయవాది చెప్పడంపై ఆగ్రహించింది. 'మీ పరిధిలో అంత నిర్మాణం వెలిస్తే మీరు కళ్లు మూసుకుని ఉన్నారా? నిద్రపోతున్నారా? గత మూడున్నరేళ్లుగా అక్కడ గేమింగ్ జోన్ నడుస్తుంటే ఆ విషయం మీకు తెలియదా? అగ్నిమాపక అనుమతుల కోసం వారు దరఖాస్తు చేసుకున్నారా? అక్కడికి వెళ్లే వారికి ఇచ్చే టికెట్లపై వినోదం పన్ను (మున్సిపాల్టీకి చెల్లించే పన్ను) వసూలు చేస్తారు. అదైనా మీకు తెలుసా?' అని ప్రశ్నలు కురిపించింది. బాధ్యులపై కఠిన చర్యలు చేపట్టాలంటూ మరో న్యాయవాది చేసిన వాదనను కొట్టిపారేస్తూ 'ఎవరు కఠిన చర్యలు చేపడతారు? రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం మీద మాకు నమ్మకం పోయింది. నాలుగేళ్ల క్రితం మేం ఆదేశాలు జారీ చేశాం. వాటి అమలుకు రాష్ట్రప్రభుత్వం హామీ ఇచ్చింది. తాజా ఘటనతో కలిపి ఆరు అగ్ని ప్రమాదాలు జరిగాయి. ప్రాణాలు పోయిన తరువాతే అధికారులు రంగంలోకి దిగుతున్నారు. దీనినిబట్టి ప్రాణాలు పోవాలని కోరుకుంటున్నట్టున్నారు?' అంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది.

ఢిల్లీలోని వివేక్ విహార్‌లో ఉన్న బేబీకేర్ న్యూ బార్న్ ఆసుపత్రిలో ఆక్సిజన్ సిలిండర్ పేలడం నవజాత శిశువుల మరణానికి కారణమని చెబుతున్నారు. ఆ ఆసుపత్రి ఢిల్లీ నర్సింగ్ హోం నమోదు చట్టం కింద నమోదే కాలేదట. దాని యజమాని డాక్టర్ నవీన్‌పై క్రిమినల్ కేసులు సైతం ఉన్నాయి. 2021లో నమోదైన కేసులో ముందస్తు బెయిల్‌పై ఉన్నారు. ఈ రెండు ఘటనల్లోనూ ప్రమాదాలను నివారించడానికి, ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాలు కాపాడటానికి అవసరమైన కనీస సదుపాయాలే మృగ్యమయ్యాయి. అగ్నిమాపక పరికరాలు, అత్యవసర పరిస్థితుల్లో బయటకు వెళ్లే మార్గాలు, సహాయక చర్యలు చేపట్టేందుకు శిక్షణ పొందిన సిబ్బంది లేరు. సరైన భద్రతా ఏర్పాట్లు లేకుండా వీటిని నడపడానికి అనుమతించిన పాలకుల, అధికారుల బాధ్యతా రాహిత్యమే ప్రధాన కారణంగా ఉంటోంది. వీటితోపాటు దేశవ్యాప్తంగా అనేక ఘటనలు జరిగాయి. ఉత్తర ప్రదేశ్‌లో యోగి ఆదిత్యనాథ్ పాలనలో ఆక్సిజన్ అందక 2017లో 63 మంది బాలలు మరణించిన ఘటన చర్చనీయాంశమైంది. సర్కారు నిర్లక్ష్యంతో పిల్లల ప్రాణాలు పోతుండటాన్ని తట్టుకోలేక, సొంత సొమ్ముతో 250 ఆక్సిజన్ సిలిండర్లు సమకూర్చిన డాక్టర్ కఫీల్‌ఖాన్‌ను అభినందించపోగా, వేధించిన సంగతి కూడా గుర్తించాల్సిన అంశం. 2021లో మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లోని ఆసుపత్రిలో మంటలు చెలరేగి 10 మంది చిన్నారులు ఆహుతయ్యారు. 2018 నాటి ఫిక్కి-పింకర్టన్ అధ్యయనం ప్రకారం మన దేశంలోని పట్టణ ప్రాంతాల్లో అవసరమైన అగ్నిమాపక కేంద్రాలకంటే 40 శాతం కంటే తక్కువగా ఉన్నాయి. దేశంలోని అగ్నిమాపక మౌలిక సదుపాయాలను ఆధునీకరించాలని 15వ ఆర్థిక సంఘం స్పష్టం చేసింది. అయినా అడుగు ముందుకుపడింది లేదు. మరోవైపు రాజకీయ ఒత్తిళ్లు, అధికారుల నిర్లక్ష్యం చిన్నారుల, ప్రజల ఉసురు తీస్తూనే ఉన్నాయి. నిబంధనలు కఠినంగా అమలు జరిగేలా న్యాయవ్యవస్థ కొరడా ఝుళిపించడంతోపాటు ప్రజల అప్రమత్తత కూడా అవసరం.

మహనీయుల మాట

జాతి వేరనీ, దేశం వేరనీ, నువ్వు వేరనీ విడిగా ఉండకు. నీకు జరిగితే దేశానికి జరిగినట్టే. దేశం అనుభవించే బానిసతనం నీవూ అనుభవించవలసినదే.

- సరోజినీ నాయుడు,
కవయిత్రి.

బ్రిటన్ ఎన్నికలు-టోరీలకు గడ్డు పరిస్థితి!

అంతర్జాతీయం

ఎం. కోటేశ్వరరావు

వచ్చే ఏడాది జనవరి వరకు పార్లమెంటు గడువు ఉన్నప్పటికీ జులై నాలుగున ముందస్తు ఎన్నికలు జరిపేందుకు ప్రధాని రిషి సునాక్ నిర్ణయించాడు. లేబర్ పార్టీతో పోల్చితే టోరీల పలుకుబడి 21 పాయింట్లు తక్కువగా ఉన్నట్లు సర్వేలు చెబుతుండగా తీసుకున్న ఈ నిర్ణయం అనేక మందిని దిగ్భ్రాంతికి గురిచేసింది. అక్టోబరు లేదా నవంబరులో ఎన్నికలకు వెళతారన్న పండితుల అంచనాలు తలకిందులయ్యాయి. ఇటీవలి కాలంలో రిషి సునాక్ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అందువలన రానున్న రోజుల్లో పరిస్థితులు ఎలా ఉంటాయో తెలియదు, ఓటమి తీవ్రత ఎక్కువగా ఉండవచ్చు గనుక దీపం ఉండగానే ఇల్లు చక్కపెట్టుకోవాలన్న చందంగా ఇప్పుడు ఎన్నికలు జరిపితే ఓడినా గౌరవ ప్రదంగా కొన్ని సీట్లు తెచ్చుకోవచ్చన్న ఎత్తుగడే ప్రధానంగా కనిపిస్తోంది.మేనెల పదమూడవ తేదీ సర్వే ప్రకారం లేబర్ పార్టీ 44, టోరీలు 23పాయింట్లతో ఉండగా ప్రధాని రిషి సునాక్ పనితీరు బాగోలేదన్నవారు గత ఏడాది జూన్‌తో పోల్చితే 57 నుంచి 65శాతానికి పెరిగారు. వ్రతం చెడినా ఫలం దక్కుతుందా ?

సునాక్ దంపతుల సంపద 12 కోట్ల నుంచి 65.1కోట్ల పౌండ్లకు పెరిగిందని తాజాగా సండే టైమ్స్ ధనికుల జాబితాలో ప్రకటించింది. కానీ ప్రధానిగా జనాభిమానం మాత్రం దిగజారుతోంది. పద్నాలుగేళ్ల టోరీల పాలన పొదుపు చర్యలతో జనం విసిగిపోయారు.అన్ని విధాలుగా కార్మికవర్గం దెబ్బతిన్నది. లండన్ కింగ్స్ కాలేజీ జరిపిన అధ్యయనం ప్రకారం 2010-20 సంవత్సరాల మధ్య ప్రభుత్వ పొదుపు విధానాల వలన 148 వేల మంది మరణించారు. ఇళ్ల అద్దెలపై అడ్డుఅదుపూ లేదు, బలహీనవర్గాల ఇళ్ల పథకాన్ని రద్దు చేశారు. ప్రపంచంలో బాగా అభివృద్ధి చెందిన దేశాలలో బ్రిటన్ ఒకటిగా చెబుతున్న సంగతి తెలిసిందే. జనాభా 6.7 కోట్ల మందిలో ఒక ప్రమాణాన్ని తీసుకుంటే కోటీ పది లక్షలు, ఇళ్ల ధరలను కూడా పరిగణనలోకి తీసుకుంటే 1.44 కోట్ల మంది దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నట్లు అంచనా. పిల్లల్లో 42.2 లక్షల మంది దారిద్ర్యంలో ఉన్నారు. పది సంవత్సరాల క్రితం ఈ సంఖ్య 22.8 లక్షలు. 2021-22లో దాదాపు 2.8 లక్షల కుటుంబాలకు ఇళ్లు లేవు. అక్కడ ఉన్న చట్టాల ప్రకారం ఎవరికైనా ఇల్లు లేకపోతే కనీసం ఆరునెలలు ఉండేందుకు ప్రభుత్వం ఇంటి వసతిని చూపాల్సి ఉంటుంది. ఎక్కడో ఒక దగ్గర నిద్రపోతూ పని చేసే వారు గణనీయంగా ఉన్నారు. అలా నిద్రపోతూ దొరికిన వారికి వెయ్యి పౌండ్ల వరకు జరిమానా విధించే నిబంధనలను ప్రభుత్వం చేసింది. ద్రవ్యోల్బణం పెరుగుదల కారణంగా జీవన వ్యయం విపరీతంగా పెరిగింది. మన దేశంలో తగినంత ఉపాధి చూపటంలో విఫలమైన నరేంద్రమోడీ సర్కార్ నిర్వాకం కారణంగా పేదలు ఆహారధాన్యాలు కొనుగోలు చేయలేని దుస్థితిలో ఉన్నారు.ఈ కారణంగానే 80 కోట్ల మందికి నెలకు ఐదు కిలోల చొప్పున ఐదేళ్ల పాటు ఉచితంగా ఇస్తున్నట్లు సరిగ్గా ఎన్నికలకు ముందు ప్రకటించిన సంగతి తెలిసిందే. బ్రిటన్‌లో తినటానికి తిండి దొరకనివారికి ఆహార కూపన్ల ద్వారా వారానికి మూడు రోజుల పాటు ఆహార పొట్లాలను అందిస్తారు. వాటిని ఆహార బ్యాంకులని ముద్దుపేరుతో పిలుస్తారు. ట్రసెల్ అనే పేరుతో ఉన్న ఒక ట్రస్టు నిర్వహిస్తున్న ఆహార బ్యాంకు నుంచి 2008-09లో కేవలం 25,899 మంది ఇలా ఆహార పొట్లాలతో కడుపు నింపుకుంటే 2022-23నాటికి "మన హిందువు, భారత సంతతి "గా అనేక మంది కీర్తించిన రిషి సునాక్ ఏలుబడిలో వారి సంఖ్య 29 లక్షల 86 వేల 203కు పెరిగింది.

పొట్ట చేతబట్టుకొని లేదా అణచివేతలను తప్పించుకొనేందుకు శరణార్థులుగా వచ్చే వారిని సహించలేని స్థితిలో బ్రిటన్ పెట్టుబడిదారీ వర్గం ఉన్నదంటే అతిశయోక్తి కాదు. దీన్ని ఎదుర్కొనేందుకు అనుమతి లేకుండా వచ్చే వారిని బలవంతంగా ఆఫ్రికాలోని రువాండా దేశానికి తరలించి అక్కడ శిబిరాల్లో ఉంచి వారికి బ్రిటన్‌లో ఆశ్రయం కల్పించాలా లేదా అన్నది నిర్ణయించేందుకు రువాండా ప్రభుత్వంతో ఒక ఒప్పందం చేసుకున్నది బ్రిటన్. అందుకు గాను ప్రతి మనిషికి ఇంత అని చెల్లిస్తుంది. ఉదాహరణకు మూడు వందలు అంతకు మించి జనాలను పంపితే పన్నెండు కోట్ల పౌండ్లు ప్రభుత్వానికి, ఇరవైవేల చొప్పున శరణార్థులకు చెల్లిస్తుంది. డబ్బు కక్కుర్తితో ర్వాండా సర్కార్ కూడా శరణార్థులను స్వీకరించేందుకు అంగీకరించింది. ముందు రువాండాకు తరలించి బ్రిటన్‌లో ఆశ్రయం కల్పించేదీ లేనిదీ అక్కడ విచారిస్తారు. ఆశ్రయం కల్పించేందుకు నిర్ణయిస్తే బ్రిటన్‌కు తిరిగి అనుమతిస్తారు లేకపోతే రువాండా అంగీకరిస్తే అక్కడే ఉండేందుకు లేదా మూడో దేశం ఏదైనా అంగీకరిస్తే అక్కడకు పంపుతారు. ఇంగ్లీషు ఛానల్ దాటి పడవల ద్వారా అనుమతి లేకుండా ప్రవేశించిన వారు స్వచ్ఛందంగా వెనక్కు వెళ్లిపోయేం దుకు అంగీకరిస్తే వారికి మూడు వేల పౌండ్లు ఇస్తారు, లేకుంటే విమానాల ద్వారా రువాండాకు బలవంతంగా తరలిస్తారు. సుప్రీం కోర్టు ఈ ఒప్పందం చట్టవిరుద్ధమని కొట్టివేసిన తరువాత తీర్పును వమ్ము చేస్తూ మరొక చట్టాన్ని 2023 నవంబరులో పార్లమెంటు ఆమోదించింది. దీని మీద కూడా పిటీషన్లు దాఖలైతే విచారణకు 25 కోర్టు గదులు, 150 మంది న్యాయమూర్తులను సిద్ధంగా ఉంచారు. తన కుటుంబం ఆఫ్రికా నుంచి వలస వచ్చిన సంగతి గుర్తుంటే వలస వచ్చిన వారిని బలవంతంగా రువాండా పంపే కార్యక్రమానికి రిషి సునాక్ పూనుకొని ఉండేవాడు కాదు. ఓడమల్లయ్య-బోడి మల్లయ్య కథ మాదిరి ఒక కార్పొరేట్‌గా తన వర్గ స్వభావాన్ని ప్రదర్శించాడు.

కార్మికుల మీద దాడులు జరిపిన టోరీ పాలనకు స్వస్తి చెప్పేందుకు ముందుగానే వచ్చిన అవకాశమని కార్మిక సంఘాలు కూడా ఎన్నికలను స్వాగతించాయి. అయితే కెయిర్ స్టార్మర్ నాయకత్వంలో ఏర్పడే లేబర్ పార్టీ ప్రభుత్వం పట్ల అప్రమత్తంగా ఉండాలని కూడా కొన్ని సంఘాలు హెచ్చరించాయి. కార్మికవర్గ జీవితాలను ఫణంగా పెట్టి తాము బయటపడాలని కార్పొరేట్ శక్తులు చూస్తున్నాయని, స్టార్మర్ యజమానులకు, ఇజ్రాయిల్‌కు అనుకూలం, కార్మికులు, వలసలకు వ్యతిరేకి అని పేర్కొన్నాయి. ఇటీవల లేబర్ పార్టీ ప్రకటనలు చూస్తే యజమానులకు అనుకూలంగా ఉన్నందున ప్రభుత్వం ఏర్పడిన రోజు నుంచీ ప్రతిఘటించాల్సిందేనని సోషలిస్టు వర్కర్ వంటి సంస్థలు స్పష్టం చేశాయి. ఎవరు గెలిచినా సామ్రాజ్యవాద, పెట్టుబడిదారీ విధానాలకు వ్యతిరేకంగా పోరు కొనసాగాల్సిందేనని పేర్కొన్నాయి.

టోరీల పద్నాలుగేళ్ల చరిత్రను చూసినపుడు ప్రతి ప్రధానీ విఫలం చెందినట్లు రుజువైంది.ముందస్తు ఎన్నికలతో రిషి సునాక్ కూడా చారిత్రక వైఫల్యాన్ని అంగీకరించినట్లే. "ఇది ఏం చేయాలో తోచని వ్యక్తి ఆడుతున్న ఆట,దారులు కూడా మూసుకుపోయాయి, తన అవకాశాలు మెరుగుపడతాయన్న ఆశ సైతం కనిపించని స్థితి" అని ఫైనాన్షియల్ టైమ్స్ రాసింది. మార్చినెలలో 3.2 శాతం ఉన్న ద్రవ్యోల్బణం ఇప్పుడు 2.3 శాతానికి తగ్గటం తన ఘనతే అని చెప్పుకుంటూ ఓటర్ల ముందుకు వెళ్లాలని నిర్ణయించినట్లు చెబుతున్నారు. 2008 సంక్షోభం నుంచి బ్రిటీష్ పెట్టుబడిదారీ విధానం ఇంకా కోలుకోలేదని, అంతకు ముందుతో పోలిస్తే ఏడాదికి ప్రతి కార్మికుడు సగటున పద్నాలుగువేల పౌండ్లు నష్టపోతున్నట్లు ఒక అంచనా వెలువడింది. వేతన పెరుగుదల తీరుతెన్నులు చూస్తే నెపోలియన్ యుద్ధాల (1803-15) తరువాత ఇంత అధ్వాన్నంగా ఎప్పుడూ లేదని చెబుతున్నారు. ప్రభుత్వ ఖర్చులకు కోత, జన జీవితాలు గిడసబారి పోవటంతో ఆలస్యయ్యేకొద్దీ వ్యతిరేకత పెరుగుతుందని భయపడుతున్నారు. ఒక సర్వేలో ఈ ఏడాది తమ జీవన ప్రమాణాలు మెరుగుపడలేదని 58 శాతం మంది చెప్పారు. అనేక మంది రుణ ఊబిలో కూరుకుపోయారు. ఇలాంటి పరిస్థితిలో సునాక్ ప్రకటనతో అధికారం ముందుగానే దక్కనుందనే సంతోషంతో ప్రతిపక్ష లేబర్ పార్టీ పండుగ చేసుకుంటున్నది. జులై నాలుగు స్వాతంత్ర్య దినమని కొందరు వర్ణించారు. పిచ్చి పని అని టోరీ ఎంపీలు తమలో తాము గొణుక్కుంటున్నారు. కార్మికుల మీద దాడులు జరిపిన టోరీ పాలనకు స్వస్తి చెప్పేందుకు ముందుగానే వచ్చిన అవకాశమని కార్మిక సంఘాలు కూడా ఎన్నికలను స్వాగతించాయి. అయితే కెయిర్ స్టార్మర్ నాయకత్వంలో ఏర్పడే లేబర్ పార్టీ ప్రభుత్వం పట్ల అప్రమత్తంగా ఉండాలని కూడా కొన్ని సంఘాలు హెచ్చరించాయి. కార్మికవర్గ జీవితాలను ఫణంగా పెట్టి తాము బయటపడాలని కార్పొరేట్ శక్తులు చూస్తున్నాయని, స్టార్మర్ యజమానులకు, ఇజ్రాయిల్‌కు అనుకూలం, కార్మికులు, వలసలకు వ్యతిరేకి అని పేర్కొన్నాయి. ఇటీవల లేబర్ పార్టీ ప్రకటనలు చూస్తే యజమానులకు అనుకూలంగా ఉన్నందున ప్రభుత్వం ఏర్పడిన రోజు నుంచీ ప్రతిఘటించాల్సిందేనని సోషలిస్టు వర్కర్ వంటి సంస్థలు స్పష్టం చేశాయి. ఎవరు గెలిచినా సామ్రాజ్యవాద, పెట్టుబడిదారీ విధానాలకు వ్యతిరేకంగా పోరు కొనసాగాల్సిందేనని పేర్కొన్నాయి. బ్రిటన్ ప్రజాప్రతినిధుల సభ (కామన్స్) లోని 650 స్థానాలకు గాను 2019 ఎన్నికల్లో కన్సర్వేటివ్ (టోరీ) పార్టీ 43.6 శాతం ఓట్లతో 365, లేబర్ పార్టీ 32.1 శాతం ఓట్లతో 202 సీట్లు తెచ్చుకుంది.ఈసారి ఎన్నికల్లో టోరీ పార్టీకి 98, లేబర్ పార్టీకి 468 వస్తాయని సండే టైమ్స్ సర్వే పేర్కొన్నది. అనేక మంత్రులు కూడా ఓడిపోనున్నట్లు జోశ్యం చెప్పింది. ప్రధాని రిషి సునాక్ కూడా ప్రత్యర్థి కంటే కేవలం 2.5 శాతం ఆధిక్యంతోనే ఉన్నట్లు, ఓడిపోయినా ఆశ్చర్యం లేదని చెప్పింది. వేల్స్, స్కాట్లాండ్ ప్రాంతాలలో, లండన్ నగరంలో ఒక్క సీటూ గెలిచే అవకాశం లేదన్నది.

రిషి సునాక్ మనవాడు! బ్రిటన్ గద్దెపై తొలి హిందువు! భారత్‌కు అనుకూలంగా బ్రిటన్ విధానాలు! భారతీయులను అణగదొక్కిన వారి మీద ప్రతీకారం తీర్చుకున్న భారత్! బ్రిటన్ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన రిషి గురించి మన మీడియాలో ఊదరగొట్టిన అంశాలు. చర్చోపచర్చల సంగతి సరేసరి. తెల్లవారే సరికి బ్రిటన్ రూపురేఖలు మార్చగల ఆర్థికవేత్త అంటూ కొండంత రాగాలు. సునాక్ తాతలు ప్రస్తుతం పాకిస్తాన్‌లోని పంజాబ్ రాష్ట్రం గుజ్రాన్‌వాలాకు చెందిన వారు. దేశ విభజనకు ముందే వారు బతుకు తెరువు కోసం ఆఫ్రికాలోని కెన్యా, టాంజానియాకు వలస వెళ్లారు. కెన్యాలో సునాక్ తండ్రి, టాంజానియాలో తల్లి జన్మించారు.1960 దశకంలో వారి కుటుంబం బ్రిటన్ వలస వచ్చింది. తరువాత 1980 మే 16న రిషి సునాక్ బ్రిటన్‌లోని సౌతాంప్టన్‌లో జన్మించాడు. చదువుకొనేటపుడు మన దేశానికి చెందిన ప్రముఖ ఐటి సంస్థ ఇన్ఫోసిస్ నారాయణ మూర్తి కుమార్తె అక్షత లండన్‌లో చదివేటపుడు ప్రేమలో పడి వివాహం చేసుకున్నాడు.

అనేక దేశాల్లో భారతీయ మూలాలు ఉన్న వారు అనేక మంది ఉన్నత పదవులను అధిష్టించారు.ఆ జాబితాను చూసినపుడు రిషి సునాక్‌కు ఇచ్చినంత ప్రచారం మరొకరికి ఎవరికీ ఎన్నడూ ఇవ్వలేదు. వారిలో హిందువులు, ముస్లింలు, క్రైస్తవులు అందరూ ఉన్నారు. ఎందుకు వీరిని పట్టించుకోలేదు? ఎవరిని సంతుష్టీకరించేందుకు మన మీడియా ఇంతగా పాకులాడినట్లు? మీడియా అంతటిని హిందూ వ్యతిరేకులు ఆక్రమించారనే తప్పుడు ప్రచారాన్ని నిరంతరం సాగిస్తున్నవారు ఈ ప్రచారం గురించి ఏమంటారు? మీడియాను ఎవరు నియంత్రిస్తున్నారు? కన్సర్వేటివ్ పార్టీ నేత రిషి సునాక్ బ్రిటన్ చరిత్రలో కొత్త అధ్యాయాన్ని సృష్టించాడు. అది కాదనలేని వాస్తవం. పంజాబీ మూలాలున్న తొలి ఆసియన్‌ను ప్రధానిగా రాజు ఛార్లెస్ నియమించాడు. ఆరునెలల కాలంలోనే ఇద్దరు ప్రధానుల రాజీనామాతో మూడవ కృష్ణుడిగా రిషి రంగంలోకి వచ్చాడు. ఆరు సంవత్సరాల కాలంలో ఐదుగురు ప్రధానులు మారిన బ్రిటన్‌లో ఏర్పడిన అస్థిరతకు ఈ పరిణామాలు నిదర్శనం. బ్రిటన్ చరిత్రలో కేవలం 50 రోజులు మాత్రమే పదవిలో ఉండి అతి తక్కువ కాలం ప్రధానిగా పనిచేసిన వ్యక్తిగా లిజ్ ట్రస్ చరిత్రకెక్కారు. బ్రిటన్ కన్సర్వేటివ్ పార్టీకి 190 సంవత్సరాలు, తొలుత దాని పేరు టోరీ. నూట పన్నెండు సంవత్సరాల క్రితం కన్సర్వేటివ్ అని మార్చుకున్నది. అయినప్పటికీ ఈ పార్టీ వారిని ఇప్పటికీ టోరీలనే ఎక్కువగా పిలుస్తారు. ఇంత సుదీర్ఘ చరిత్ర కలిగిన పార్టీ 1906లో కనిష్టంగా 131 సీట్లు తెచ్చుకుంది. ఈ సారి రిషి సునాక్ నాయకత్వంలో 98కి మించి రావనే సర్వేలు నిజమైతే పార్టీ చరిత్రలో మరో అధ్యాయం నమోదౌతుంది.

ప్రజలతో పెనవేసుకున్న జీవితం ఆయనది

నివాళి

నేడు కా॥ జక్కా వెంకయ్య వర్ధంతి

చంద్ర రాజగోపాల్

కామ్రేడ్ జక్కా వెంకయ్య నెల్లూరు ప్రజలందరికి సుపరిచితుడు. పోరాట యోధుడు. సిద్ధాంతకర్త. వర్గ దృక్పథం నరనరాన జీర్ణించుకుని కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని ఆచరించిన వ్యక్తి. గతితార్కిక భౌతికవాద సూత్రాలను, రాజకీయ అర్థశాస్త్రాన్ని లోతుగా అధ్యయనం చేసి రాష్ట్రమంతా అనేక రాజకీయ పాఠశాలల్లో బోధించారు. సాధారణ అంశం, ప్రత్యేక అంశం ఆధారంగా సమస్యలకు సలహా చెప్పేవారు. 70 సంవత్సరాల స్వచ్ఛమైన, ఆదర్శవంతమైన, ప్రజలతో గాఢంగా పెనవేసుకున్న జీవితం ఆయనది.

స్వంత ఆస్తిని, తన జీవితాన్ని పార్టీకి అంకితం చేసిన వ్యక్తి. ప్రజలకు వెంకన్నగా, పార్టీకి జె.వి గా సుప్రసిద్ధుడు. జిల్లాలో సి.పి.ఎం పునర్నిర్మాణంలో ఆయనది ముఖ్య పాత్ర. అనేక ప్రజా ఉద్యమాలకు ఊపిరి పోసిన ప్రజా నాయకుడు. అణగారిన వర్గాల ఆశాజ్యోతి. వ్యవసాయ కార్మికులకు కూలి రేట్ల పెంపుదల, బంజరు, మిగులు భూములు, చెరువు లోతట్టు భూములు వేలాది ఎకరాలు పేదలకు దక్కేందుకు పెద్ద వర్గ ఉద్యమాలను నడిపారు. భూస్వాములు, గ్రామ పెత్తందార్లు జిల్లాలో పేదల పైన జరిపిన దాడులకు, సాంఘిక వివక్షతకు వ్యతిరేకంగా పోరాడిన ధీశాలి. 1979లో జిల్లాలో జరిగిన భూ పోరాటం ఓ మైలు రాయి. 1100 మంది అరెస్టయి బెయిల్ తీసుకోకుండా ఆయనతో పాటు 11 రోజులు జైలులో ఉన్నారు. దోపిడీకి గురవుతున్న రైతాంగ సమస్యలను ఆయన వెలుగులోకి తెచ్చాడు. నీటి పారుదల, వ్యవసాయ రంగంపై అపారమైన అనుభవమున్న వ్యక్తి. ఆయన సలహాలు జిల్లా వ్యవసాయ రంగానికి ఎంతో తోడ్పడ్డాయి. నేటికీ ప్రామాణికంగా ఉన్నాయి. రెండు సార్లు అల్లూరు శాసన సభ్యునిగా ఎన్నికై ఆ పదవికే వన్నె తెచ్చాడు. జిల్లాలో సాగిన అక్షరాస్యత, మత సామరస్య, అఖిలపక్ష రైతు ఉద్యమాలలో, సారా వ్యతిరేక పోరాటంలో ప్రధాన పాత్ర పోషించిన ప్రజా నాయకుడు. కమ్యూనిస్టుగా జీవితాంతం ఉన్నత విలువలు పాటించి పార్టీ, ప్రజల ఆదరాభిమానాలను చూరగొన్న వెంకన్న 88 ఏట అమరుడైనాడు. 43 సంవత్సరాల పాటు ఆయనతో కలిసి పని చేయడం నాకు ఎంతో స్ఫూర్తినిచ్చింది.

పార్టీ విస్తరణలో ....

నక్సలైట్ల చీలికతో 1969 లో జిల్లాలో పార్టీ చాలా బలహీన పడింది. 17 మంది జిల్లా కమిటీ సభ్యులలో 15 మంది నక్సలైటు ఉద్యమంలోకి వెళ్లారు. కా.వెంకయ్య, అల్లూరు ఏరియా సీనియర్ నాయకులు బీమవరపు శేషయ్య మాత్రమే పార్టీలో మిగిలారు. రాష్ట్ర కేంద్రాన్ని బలపరచుకునేందుకు విజయ వాడకు వచ్చి రాష్ట్ర కేంద్రంలో పని చేయమని రాష్ట్ర కమిటీ కా.వెంకయ్యను కోరింది. తాను నెల్లూరులోనే ఉండి జరిగిన నష్టాన్ని పూడ్చుకుని జిల్లా వ్యాపిత ఉద్యమాన్ని నిర్మిస్తానని చెప్పారాయన. విద్యార్థి ఉద్యమం నుంచి కార్యకర్తలను, హోల్‌టైమర్లను తయారు చేసుకుని నెల్లూరు జిల్లా పాత 10 నియోజక వర్గాలకు పార్టీని విస్తరించారు. జిల్లా వ్యాపిత ఉద్యమంగా మార్చారు. జిల్లా వ్యాపిత ఉద్యమం నిర్మించడం ద్వారా ఆయన వారికి సమాధానం చెప్పారు. జిల్లా సమగ్రాభివృద్ధి కోసం కృష్ణపట్నం పోర్టు, కడప రైల్వే లైను, జెన్కో ఆధ్వర్యంలో విద్యుత్ ప్లాంటు, వెనుకబడిన ఉదయగిరి ప్రాంతానికి సీతారామ సాగర్ నిర్మించాలని 1990 ఆగస్టు 15న నెల్లూరు పెన్నా బ్రిడ్జ్ నుంచి గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ వరకు 10 వేల మందితో మానవ హారం నిర్మించి వాటి సాధనకు ఆయన నాయకత్వంలో పెద్ద కృషి జరిగింది. కృష్ణపట్నం పోర్టు జెన్కో కేంద్రాలు కూడా ఏర్పడ్డాయి.

శాసన సభ్యునిగా ...

జక్కా వెంకయ్య 1985, 1994, అసెంబ్లీ ఎన్నికల్లో అల్లూరు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. నేడు పాలక వర్గ పార్టీలు శాసనసభకు రూ. 20 నుంచి రూ. 30 కోట్లు, పార్లమెంటుకు రూ.100 కోట్లు ఖర్చు పెడుతున్నాయి. 1985, 1994 ఎన్నికల్లో స్వల్ప మొత్తాలు మాత్రమే ఖర్చు పెట్టి ఆదర్శంగా నిలిచారు. రెండు మార్లు ఆయన పాదయాత్ర ద్వారా తన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయనతో పాటు 25 మంది దళ సభ్యులు, 10 మంది కళాకారుల బృందం, ఒక చక్కబండి మీద మైకుతో ప్రచారం చేశారు. ఎలాంటి ప్రచార రథాలు, కార్లు, జీపులు ఆర్భాటాలు లేవు. వెంకయ్య, దళ సభ్యులందరూ దళితవాడల్లో బస చేసేవారు. ఎమ్మెల్యే వేతనం పార్టీకి చెల్లించి పార్టీ హోల్‌టైమర్లుకు ఇచ్చే వేతనంతోనే చివరి వరకు జీవించిన ఆదర్శనీయుడు. శాసనసభలో వ్యవసాయ కార్మికుల సంక్షేమం కోసం ఒక ప్రైవేటు బిల్లు ప్రవేశ పెట్టాడు. అయితే ప్రభుత్వం దాన్ని ఆమోదించలేదు. జిల్లాలో వరదలు వచ్చినపుడల్లా 2000 గొలుసు కట్టు చెరువులు తెగి రైతులకు, వ్యవ సాయానికి భారీ నష్టం జరుగుతుండేది. ఆయన దీనిపైన శాస్త్రీయ ఆలోచన చేయడమేగాక, జిల్లాలో పాదయాత్ర నడిపి...అసెంబ్లీలో దీనిపై చర్చ పెట్టి నిధులు కేటాయింపు చేసి చెరువులు తెగకుండా కృషి చేశారు. ఆక్వా రైతులకు మీటర్లు వద్దని, రైతులకు మద్దతు ధర ఇవ్వాలని, వ్యవసాయ కార్మికులకు భూములు, ఇళ్ల స్థలాలు, చెరువు లోతట్టు భూములు పంచాలని పేద రైతుల వద్ద కొద్దిపాటి ప్రభుత్వ భూమి ఉన్నా తీసుకోవద్దని తీర్మానం చేయడంతో రైతులందరు వ్యవసాయ సమస్యలపైన ఆయన దగ్గరకు వచ్చేవారు. ఏనాడూ వ్యక్తిగత సమస్యలపై పోలీసు స్టేషన్లకు ఫోన్ చేసేవారు కాదు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండేవాడు. దాంతో అధికారులు, రైతులు, కూలీలు, ఆయన పట్ల ఎంతో గౌరవ భావనతో ఉండేవారు. ఇరిగేషన్ విషయాలలో నాటి కలక్టరు జన్నత్ హుస్సేన్, అన్ని పార్టీల ఎమ్మెల్యేలు ఆయన సలహాలు తీసుకునేవారు.

నిరాడంబర జీవితం

పుట్టింది భూస్వామ్య కుటుంబం. ఉన్న ఆస్తిని పార్టీకి ఇచ్చి సాదా జీవితం గడిపారు. 7 సంవత్సరాల పాటు పార్టీ ఆఫీసులో చిన్న గదిలో తానే వంట చేసుకుంటూ తన బట్టలు తానే ఉతుక్కుని రెండు బెంచీలను మంచంగా మార్చుకున్నారు. గదిలో ఫ్యాను కూడా వుండేది కాదు. అప్పటికి పార్టీ ఆఫీసులో రూములలో ఫ్యాన్లు లేవు. 2004లో ఆయనకి తీవ్రమైన గుండెపోటు వచ్చింది. అత్యంత ప్రమాదకర పరిస్థితి నుంచి మనోధైర్యంతో వైద్యం చేయించుకుని, చనిపోయేవరకు పార్టీకి పెద్ద దిక్కుగా ఉన్నారు. ఆయన సతీమణి పార్వతమ్మ ఇంటికి వచ్చినవారందరిని ఎంతో ఆదరణతో గౌరవించేవారు. కుటుంబ సభ్యులంతా వెంకయ్య బాటలోనే నడిచారు.

ఉద్యమ పథంలో...

నెల్లూరు జిల్లా కమ్యూనిస్ట్ ఉద్యమంలో 21 మంది నాయకులను, కార్యకర్తలను...భూస్వాములు, గూండాలు హత్య చేశారు. వాటన్నిటిని ఎదుర్కొని, ఆ కుటుంబాలన్నిటికి పునరావాసం ఏర్పాటు చేసి ఉద్యమం దెబ్బ తినకుండా ధైర్యంగా నిలబడ్డారు. పెనుబల్లి గ్రామంలో ఒక హత్య కేసులో ఆయనను ఇరికించారు. 1979లో జరిగిన భూ పోరాటంలో జిల్లా అంతటా వేలాది మంది భూములలోకి దిగి భూములు ఆక్రమించుకున్నారు. కొన్ని సాధించుకున్నారు. పోలీసులు దీనిని దుర్మార్గంగా అణచివేసేందుకు పేదలపై కాల్పులు జరపగా గాలంకి తిరిపాలు అమరుడయ్యారు. మరొక మహిళా కార్యకర్త రమణమ్మ చేయి తెగిపడింది. సోమరాజు పల్లిలో జరిపిన కాల్పులలో కా॥ నరసయ్యకు చేయి తెగిపోయింది. ఉద్రిక్తంగా జరిగిన ఈ పోరాటంలో ఆయన పాత్ర స్ఫూర్తిదాయకం. అన్ని కష్ట సమయాలలో పార్టీని కాపాడటంలో వెంకయ్య విశేషంగా కృషి చేశారు. డా.జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రం నిర్మాణం 2012లో ప్రారంభమైంది. ఆయన చనిపోయే వరకు విజ్ఞాన కేంద్ర నిర్వహణకు ఎంతో కృషి చేశారు.

కామ్రేడ్ జక్కా వెంకయ్య జీవితం పార్టీ కార్యకర్తలకు, అభిమానులకే కాక ప్రజలందరికీ ఆదర్శం. కామ్రేడ్ సుందరయ్య, డా. శేషారెడ్డి, డా. దశరథ రామి రెడ్డి స్ఫూర్తితో ఉద్యమంలోకి వచ్చిన జక్క వెంకయ్య...కా. సుందరయ్య లాగే ఆదర్శవంతమైన జీవితం గడిపారు. ఆయన ఆశయ సాధన మన లక్ష్యం. అదే మనం ఆయనకిచ్చే ఘనమైన నివాళి.

(నెల్లూరు జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో నేడు జక్కా వెంకయ్య మెమోరియల్ హాలు ప్రారంభ సందర్భంగా)

/ వ్యాసకర్త సి.పి.ఎం నెల్లూరు జిల్లా పూర్వ కార్యదర్శి /

జనవాక్యం

కుక్క కాటు మరణాలు పెరుగుతున్నాయ్

పార్వతీపురం మన్యం జిల్లా, జియ్యమ్మవలస మండలంలో నెల రోజుల వ్యవధిలో వీధి కుక్కల దాడిలో ఇరువురు ప్రాణాలు కోల్పోవడం బాధాకరం. ఈ రెండు దుర్ఘటనలు కుక్కలు గుంపుగా దాడి చేసి తీవ్రంగా గాయపర్చిన కారణంగా సంభవించాయి. ఏటేటా కుక్కకాటు వల్ల రేబిస్ సోకి జరుగుతున్న మరణాలకు, ఇలా దాడి ద్వారా కూడా మరణాల సంఖ్య కలవడం సామాజిక సమస్య. వెంటనే ప్రభుత్వం దృష్టి పెట్టాల్సిన తీవ్రత కలిగిన సమస్య. వీధి కుక్కల కాట్లు విషయంలో దేశానిది ప్రపంచంలో మొదటి స్థానం. ఈ మధ్య కాలంలో దేశం నలుమూలలా ఈ ప్రమాదం పెరిగింది. ఒక అంచనా ప్రకారం దేశంలో వీధి కుక్కల సంఖ్య ఆరు కోట్లు. ఏటేటా నమోదౌతున్న కాట్లు పాతిక లక్షల పైమాటే. ఇంకా గ్రామీణ ప్రాంతాలలో దృష్టిలోకి రానివి ఇంకా ఎక్కువే ఉంటాయి. అవి పెరుగుతూ రావడం ఆందోళనకరం. వీధికుక్కల్ని అదుపు చేయడంలో స్థానిక ప్రభుత్వాలది ముఖ్య పాత్ర. వాటి సంఖ్య పెరగకుండా శస్త్ర చికిత్సలు చేయించాలి. రేబిస్ తదితర వ్యాధులు రాకుండా టీకాలు వేయించాలి. పురపాలికలు, స్థానిక సంస్థలు తమ ప్రాంతంలో కుక్కలు ఎక్కువైతే వాటిని పట్టుకుని వేరే ప్రాంతంలో వదిలేస్తున్నాయి. ఆ కొత్త ప్రాంతానికి అవి సమస్యగా మారుతున్నాయి. తిండి, నీడ కరువైన ఆ ప్రాణులు ప్రమాదకరమైన ప్రవర్తన అలవర్చుకుంటున్నాయి. లేదా ఇలాంటి దుర్ఘటనలు ఎదురైనప్పుడు వాటిని చంపేయడం జరుగుతుంది. అలా చంపడం చట్టరీత్యా నేరమైనా, ప్రజలకు వేరే గత్యంతరం లేకుండా పోతుంది.కనుక పెరుగుతున్న కుక్క కాట్లకు సమగ్రమైన పరిష్కారం ఆలోచించాలి. ఏమైనా అనారోగ్య కారణాల వల్లనా అన్నది కూడా పశు వైద్య నిపుణుల సాయంతో తెలుసుకోవాలి. వాతావరణ మార్పులు, వాటి మనుగడ సమస్య, వ్యాధులు తదితర ప్రభావాలపై స్పష్టత ఉంటే దానికి తగ్గట్టుగా పరిష్కారం వెతకడం వీలౌతుంది. ఈ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం, స్థానిక సంస్థలు, ప్రజాసంఘాలు, మీడియా, ప్రజలు అంతా చేయి కలపాలి. ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాల్ని ప్రభుత్వం ఆదుకోవాలి.

- డా.డి.వి.జి. శంకరరావు,
మాజీ ఎంపీ, విజయనగరం.

BEFORE THE HONOURABLE DEBT RECOVERY TRIBUNAL VISAKHAPATNAM

O.A.NO.462/2024

Summons under sub-section (4) of section 19 of the Act, read with Sub-rule (2A) of rule 5 of the Debt Recovery Tribunal (Procedure) Rules, 1993.

Punjab National Bank, Mangalagiri Branch, Guntur
Vs
M/s. Vijaya Durga Paints Rep by its Prop. Mr. Ramesh, Mr. Ramesh Chintakrindi, Smt. Devi Chintakrindhi, W/o. Ramesh

To,
1. **M/s. Vijaya Durga Paints Rep by its Prop Mr. Ramesh,** D.No.8-638/A, Midde Centre, Beside Best Ind Hotel, Mangalagiri, Guntur-522503.
2. **Mr. Ramesh Chintakrinddhi, S/o Venkata Ratnam**
3. **Smt. Sri Devi Chintakrindhi, W/o Ramesh**
   2 & 3 address at
   D.No.8-638/A, Midde Centre, Beside Best Ind Hotel, Mangalagiri, Guntur-522503.
   D.No.8-245/A, Bhargav Peta, Mangalagiri, Andhra Pradesh, Guntur-522503.
   D.No.8-242, Bhargav Peta, Near Bapist Church, Mangalagiri, Guntur-522503.

SUMMONS TO DEFENDANTS BY WAY OF PAPER PUBLICATION

WHEREAS, **OA No.462/2024** was listed before Hon'ble Presiding Officer / Registrar on **04/07/2024.**

WHEREAS this Honorable Tribunal is pleased to issue summons / notice on the said Application under section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of **Rs.27,53,781.71/-** (Application along with copies of documents etc., annexed).

In accordance with sub-section (4) of section 19 of the Act, You, the Defendants are directed as under :-

1. To show cause within thirty days on the Service of summons as to why relief prayed for should not be granted;
2. To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial 3A of the original applications;
3. You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties:
4. You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which the security interest is created and / or other assets and properties specified or disclosed under serial no 3A of the original application without the prior approval of the Tribunal
5. You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course, of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
6. You are also directed to file the Written Statement with a copy thereof furnished to the applicant and to appear before **Presiding Officer/ Registrar on 04/07/2024 at 10:30 A.M.** failing the application shall be heard and decided in your absence.

Given under my hand and seal of this Hon'ble Tribunal on this 28th day of May 2024.

Signature of the Officer
Authorised to issue summons

సంపర మాజీ ఎమ్మెల్యే బుల్లబ్బాయిరెడ్డి కన్నుమూత

ప్రజాశక్తి -యు.కొత్తపల్లి (కాకినాడ జిల్లా)

బుల్లబ్బాయిరెడ్డి (ఫైల్)

కాకినాడ జిల్లా యు.కొత్తపల్లి మండలం సంపర నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే అనిశెట్టి బుల్లబ్బాయిరెడ్డి (73) అనారోగ్య కారణాలతో కన్నుమూశారు. బుల్లబ్బాయిరెడ్డి స్వగ్రామం నాగులాపల్లిలో ప్రజల సందర్శనార్థం భౌతికకాయాన్ని ఉంచారు. మంగళవారం సాయంత్రం నాగులాపల్లిలో అంత్యక్రియలు నిర్వహించారు. ఆయనకు భార్య, కుమారుడు ఉన్నారు. బుల్లబ్బాయిరెడ్డి గతంలో సంపర నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ తరపున 1989, 2004లో ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆయన హయాంలోనే ఉప్పాడ తీరంలో జియోట్యూబ్ నిర్మాణం జరిగింది. కాకినాడకు సెజ్‌ను తీసుకురావడంలో కృషి చేశారు. యు.కొత్తపల్లి మండలంలో విద్యాసంస్థలు స్థాపించారు. విభజన అనంతరం రాజకీయాలకు దూరంగా ఉన్న ఆయన 2019లో జనసేనలో చేరారు. బుల్లబ్బాయిరెడ్డి భౌతికకాయాన్ని కాకినాడ ఎంపి వంగా గీత సందర్శించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. పలువురు వైసిపి, కాంగ్రెస్, జనసేన నాయకులు భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.

జి. అనిల్

మహ్మద్ అస్రిఫ్


షాకిబ్‌ఖాన్

'గోస్తనీ'లో ముగ్గురు విద్యార్థుల మృతి

ప్రజాశక్తి - జామి (విజయనగరం)

విజయనగరం జిల్లా జామి మండలంలో విషాదం చోటు చేసుకుంది. గోస్తనీ నదిలో ముగ్గురు యువకులు మృతి చెందారు. నదిలో మునిగిపోతున్న యువకుడిని రక్షించేందుకు ఒకరి తర్వాత మరొకరు ఇలా మృత్యువాతపడ్డారు. పోలీసుల కథనం మేరకు..విజయనగరం జిల్లా జామి మండలం జాగారం వద్ద గోస్తనీ నదిపై చిన్న వాటర్ ఫాల్స్ ఉంది. దీన్ని చూసేందుకు విజయనగరం కంటోన్మెంట్‌కు చెందిన ఆరుగురు విద్యార్థులు మంగళవారం వచ్చారు. నదిలో దిగి స్నానం చేస్తుండగా జి. అనిల్ (14) మునిగిపోయారు. అతడిని కాపాడేందుకు ప్రయత్నించిన మహ్మద్ అస్రిఫ్ (17) గల్లంతయ్యారు. వీరిద్దరినీ రక్షించేందుకు ప్రయత్నించిన షాకిబ్‌ఖాన్ (16) కూడా నదిలో మునిగిపోయారు. ఒడ్డున ఉన్న మిగతా విద్యార్థులు స్థానికులకు సమాచారమిచ్చారు. స్థానిక ఎస్ఐ వీరబాబు తన సిబ్బందితో ఘటనాస్థలికి చేరుకుని యువకుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. విశాఖ నుంచి వచ్చిన ఎన్‌డిఆర్ఎఫ్ బృందాలు గాలించి ముగ్గురు విద్యార్థుల మృతదేహాలు వెలికితీశాయి. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం జిల్లా కేంద్రంలోని సర్వజన ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్.

HDB FINANCIAL SERVICES

రిజిష్టర్డు ఆఫీసు: రాధిక, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్డు, నవరంగపురం, అహ్మదాబాద్-09.
బ్రాంచి ఆఫీసు: 76-8-10/1, ఫ్లాట్ నం.4, భవాని టవర్స్, స్వాతి థియేటర్ రోడ్డు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రక్కన, భవానిపురం, విజయవాడ-520012.

ముందస్తు అమ్మకపు ప్రకటన

టు:
1. **మా క్రియేషన్స్,** డోర్ నం. 9-79-9, ధమాపురి వారి వీధి, హిందూ స్కూల్ దగ్గర, కొత్తపేట వార్డు-1, విజయవాడ-520002, **2. గెహ్లాట్ నందిని,** డోర్ నం.1-178, బోస్ బొమ్మ సెంటర్, తాడెపల్లి, గుంటూరు-522501. **3. భవర్లాల్ గెహ్లాట్ (చట్టబద్ధ వారసులు),** డోర్ నం.1-178, బోస్ బొమ్మ సెంటర్, తాడెపల్లి, గుంటూరు-522501. **(ఎ) గెహ్లాట్ నందిని (చట్టబద్ధ వారసులు),** డోర్ నం.1-178, బోస్ బొమ్మ సెంటర్, తాడెపల్లి, గుంటూరు-522501.

డియర్ సర్/మ్యాడం,
విషయం: ముందస్తు అమ్మకపు ప్రకటన
రెఫరెన్స్: మా క్రియేషన్స్ పేరున **రుణ ఖాతా నం.లు 3461051**

1. మీరు హామీచూపిన పై చెప్పిన సదుపాయం పొంది, **లోన్ ఖాతా నం.లు 3461051** పరిధిలో మీరు ఒక రుణ సదుపాయం పొందియున్నారు. మీరు ఆస్తికి సంబంధించిన టైటిల్ డీడ్స్ తాకట్టుపెట్టినవి షెడ్యూలు ఆస్తిని ఇందు దిగువ ప్రత్యేకంగా వివరించబడినవి. రికార్డుల ప్రకారం, రుణానికి సంబంధించిన వడ్డీ వాయిదాలు & అసలు ను చెల్లించుటలో మీరు డిఫాల్టిచెందారు మరియు మీ రుణ ఖాతా అనునది నాన్-పెర్ఫామింగ్ అసెట్‌గా వర్గీకరించబడినది. మీరు తదుపరి జాగ్రత్త వహించవలసింది ఏమనగా, దానిననుసరించి చెల్లించు తేదీ వరకు తదుపరి వడ్డీ మరియు దానిపై ఇతర వ్యయాలుతో **13.02.2022** నాటికి **రూ.30,67,536/- లు (రూపాయలు ముప్పై లక్షల అరవై ఏడు వేల ఐదు వందల ముప్పై ఆరు మాత్రమే)**ల కొరకు చెల్లించవలసిందిగా కోరుతూ సెక్షన్ 13(2) క్రింద మిమ్ములను **13.06.2022న డిమాండ్ నోటీసు** జారీచేశాము. అయితే, పై సదరు నోటీసుకు మీరు స్పందించక, పోవడంతో **తేది: 01.09.2022 నాటి స్వాధీనతా ప్రకటన** ఆధారంగా పై చెప్పిన ఆస్తిని **స్వాధీనంచేసుకున్నాము** మరియు **24.05.2024**న షెడ్యూలు ఆస్తిని **భౌతికంగా స్వాధీనంచేసుకున్నాము.**
2. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8 సబ్-రూల్ (5)(6)తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద పేరు పేర్కొన్న ఆస్తిని స్వాధీనంచేసుకున్నామని మీరు తదుపరి జాగ్రత వహించండి, పేరు చూపిన వాణిజ్య ఆస్తిని ప్రజల నుండి టెండర్లు ఆహ్వానించుట ద్వారా లేదా బహిరంగ వేలం నిర్వహించుట ద్వారా లేదా ప్రైవేట్ ట్రీటి ద్వారా అమ్మకానికి ముందుకుసాగుతాము: ఇప్పుడు మీ రుణ ఖాతా పై మీ మిగతా పూర్తి బకాయి **27.05.2024** నాటికి **రూ.37,80,210/-**గా దయచేసి గమనించండి మరియు ఈ నోటీసు తేదీ నుండి 30 రోజుల్లోగా రూ.37,80,210/-లను చెల్లించవలసిందిగా మిమ్ములందరినీ కోరబడుచున్నది, విఫలం చెందిన పేరుగల ఏదైతే స్థిరాస్తిని **బహిరంగ వేలం** ద్వారా విక్రయించబడుతుంది.
3. సార్ఫసీ యాక్ట్ యొక్క సెక్షన్ 13(8) తో చదువబడే ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(5)&(6) క్రింద దీనిని దయచేసి 30 30 నోటీసుగా భావించగలరు, ఏదైతే అన్ని ఖర్చులు, చార్జీలు మరియు వ్యయాలతో మీ రుణ ఖాతా పై మిగతా మొత్తాలను రికవరీ చేయుల కొరకు తాకట్టుపెట్టిన ఆస్తిని అమ్మకానికి పెట్టబడుతుంది, ఏదైతే దయచేసి గమనించగలరు.

సెక్యూరిటీస్ యొక్క షెడ్యూలు

గుంటూరు జిల్లా, మంగళగిరి సబ్-రిజిస్ట్రార్ ఆఫీసు, తాడెపల్లి గూడెం, తాడెపల్లి మున్సిపల్ ఏరియా పరిధుల్లో, తాడెపల్లి రెవెన్యూ గ్రామం వద్ద డోర్ నం.1-57 దగ్గరలో బ్లాక్ నం.1, డోర్ నం.210, పూర్తి విస్తీర్ణం 137.14చ.గ.లు గల ఆస్తి యొక్క మొత్తం భాగం మరియు సరిహద్దులు: ఉత్తరం: 30.0అ.ల దారి, దక్షిణం: 4.0అ.ల సైటు దారి, తూర్పు: ఉయ్యాల సరోజిని యొక్క 1అ.ల వెడల్పు రూఫ్ వాటర్ ఫాలింగ్ ప్లేస్ 20.6అ.లు, పడమర: బొజ్జగాని మేరి ఆస్తి 41.0అ.లు, ఈ సరిహద్దుల మధ్య దానిపై అన్ని ఈజిమెంట్ హక్కులతో గ్రౌండ్, మొదటి అంతస్తుల ఆర్‌సిసి భవనముతో 137.14చ.గ.లు లేదా 114.66చ.మీ.లు.

తేది: 27.05.2024
ప్రదేశం: తాడెపల్లి

సం/- అధీకృత అధికారి,
హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

జీడికి మద్దతు ధర ఇవ్వాల్సిందే

జీడి, రైతు, ప్రజాసంఘాల నాయకుల డిమాండ్

ప్రజాశక్తి - వజ్రపుకొత్తూరు (శ్రీకాకుళం)

80 కేజీల జీడిపిక్కల బస్తాకు రూ.16 వేలు మద్దతు ధర ఇవ్వాలని, రైతు భరోసా కేంద్రాల ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని జీడి రైతు, రైతు, ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శ్రీకాకుళం జిల్లా వజ్రపుకొత్తూరు మండలం అక్కుపల్లిలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కొత్త ప్రభుత్వం ఏర్పడే వరకు రైతులు తమ జీడి పంటను విక్రయించవద్దని రైతులను కోరారు. జీడి మద్దతు ధర, జీడి బోర్డు, కార్పొరేషన్ ఏర్పాటుతో పాటు ధరల స్థిరీకరణ నిధి నుంచి జీడి రైతులకు ఆర్థిక సాయం అందించాలని కోరారు. జీడికి మద్దతు ధర కల్పించాలని, ఎన్నికల్లో రాజకీయ పార్టీలు ఇచ్చిన హామీలు అమలు చేయాలన్న నినాదాలతో పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ పోస్టర్లను గ్రామాల్లో పంపిణీ చేసి రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలను రైతులకు గుర్తు చేస్తామన్నారు. జీడి మద్దతు ధర కోసం ఏడాది కాలంగా పోరాటాలు చేస్తూ లక్ష సంతకాలు సేకరించి ముఖ్యమంత్రికి పంపించామని గుర్తుచేశారు. జీడికి మద్దతు ధర కోసం ఎన్నికల్లో హామీలు ఇచ్చిన పార్టీలు అధికారంలోకొచ్చాక వాటిని అమలు చేయాలని కోరారు. జీడి రైతుల కోర్కెల సాధనకు అందరూ కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో జీడి రైతుసంఘం జిల్లా కన్వీనర్ తెప్పల అజయ్ కుమార్, రైతుసంఘం నాయకులు రమేష్, సిఐటియు నాయకులు ఎన్.గణపతి, ప్రజాసంఘాల నాయకులు ఆర్.గణపతి, కె.పురుషోత్తం, ఎస్.దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

భౌతిక స్వాధీనతా ప్రకటన

ICICI Bank
బ్రాంచ్ ఆఫీసు: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రీ టవర్, బొమ్మనహల్లి హొసూర్ మెయిన్ రోడ్, బెంగళూరు- 560068.

ఏదైతే,
క్రింది సంతకందారులు ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదవగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీచేయబడినవి.

రుణగ్రహీత బకాయి మొత్తాలను తిరిగిచెల్లించుటలో విఫలం చెందినకారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ-పేర్కొన్న తేదీలలో సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువగల సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలతో క్రింది సంతకందారు దిగువ వివరించిన ఆస్తిని దిగువ పేర్కొన్న తేదీలలో స్వాధీనం చేసుకొన్నారు. ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, సదరు ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు ఏదేని లావాదేవీలు జరుపదలచిన వారు ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ వారికి చెల్లించుటకులోబడి ఉంటుందని తెలియజేయనైనది.

క్ర. సం.	రుణగ్రహీత పేరు / రుణ ఖాతా నెంబర్	ఆస్తి వివరణ/ భౌతికంగా స్వాధీనతా తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం (రూ.)	బ్రాంచ్ పేరు
1.	అక్షయ బ్యాటరీ కంపెనీ, ప్రతినిధియైన దీని పార్ట్‌నర్స్: డి వి వి రవికుమార్, ఎన్ సునీల్ కుమార్, వి భరత్ చౌదరి, కిషోర్ యార్లగడ్డ, రాంబాబు సి & వెంకట లక్ష్మి యెర్రా, దేవెళ్ల శ్రావణి & దేవెళ్ల బుల్లమ్మాయి/ డి.నెం.1-40, ఫ్లాట్ నెం.408, ఆర్ఎస్ నెం. 404/1, ఆర్ ఆర్ హెట్స్, పోరంకి, విజయవాడ-521137/ 241151000001 & 241155000006.	**ఆస్తి 3:** ఆర్ఎస్ నెం.594/1, 594/2, డోర్ నెం.17-1-24/1 దగ్గర, 1వ వార్డు, 17వ బ్లాక్, మండపేట, తూర్పు గోదావరి-533308 లోని విస్తీర్ణపు నివాసిత ఆస్తి మొత్తం భాగం. సరిహద్దులు: తూర్పు: ఇతరులకు చెందిన స్థలం, పడమర: డోర్ నెం.17-1-24/1తో వీర్రాజుకు చెందిన ఆస్తి, ఉత్తరం: కె.సూర్యనారాయణ గోడ, దక్షిణం: ఇతరులకు చెందిన స్థలం. **భౌతిక స్వాధీనతా తేది: 24 మే, 2024**	June 15, 2023 Rs. 4,99,74,742.00/-	మండపేట

ఇందుమూలంగా పైన పేర్కొన్న రుణగ్రహీత(లు)/ హామీదారు(ల)ను బాకీ మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా 30 రోజుల ప్రకటన ఇవ్వబడుతుంది, లేనిచో సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 మరియు 9 క్రింద నియమాల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 30 రోజులు ముగిసిన తరువాత సదరు తాకట్టుపెట్టిన ఆస్తులు విక్రయించబడును.

తేది: మే 29, 2024
ప్రదేశం: విజయవాడ

అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్

రిలయన్స్ కమర్షియల్ ఫైనాన్స్ లిమిటెడ్

Reliance Commercial Finance Limited (Subsidiary of Authum Investment & Infrastructure Limited)

బ్రాంచ్ ఆఫీసు: రిలయన్స్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, 3వ అంతస్తు, ధృవ్ ఆర్కేడ్, బేరింగ్ నెం.6-3-248/బి/1, సీవన్ నగర్, బంజారా హిల్స్, హైదరాబాద్-500034.
రిజిష్టర్డు ఆఫీసు: రిలయన్స్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, రూబీ టవర్, 11వ అంతస్తు, నార్త్ వెస్ట్ వింగ్, ప్లాట్ నెం.29, జె.కె.సావంత్ మార్గ్, దాదర్, ముంబయి-400028

స్వాధీనతా ప్రకటన (సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(2) ప్రకారం)

ఏదైతే, దిగువ సంతకందారులు రిలయన్స్ కమర్షియల్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (అమలు) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువుతూ సెక్షన్ 13(12) క్రింద అతనికి ఇవ్వబడిన అధికారాలను అమలు చేస్తూ డిమాండ్ నోటీసును జారీ చేశారు. క్రింద వివరించబడిన రుణగ్రహీతలు/సహ రుణగ్రహీతలను పిలుస్తూ నోటీసు తేదీ నుండి 60 రోజులలో చెల్లించాలని కోరడమైనది.

రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, రుణగ్రహీతలు/సహ రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలు తెలియజేయునది ఏమనగా రూల్ 8తో చదువుతూ పేర్కొన్న యాక్ట్ యొక్క సెక్షన్ 13 సబ్ సెక్షన్ (4) క్రింద అతను/ఆమెకు ప్రధానం చేసిన అధికారాలను ఉపయోగించుకుంటూ క్రిందపేర్కొన్న తేదీలలోదిగువ వివరించిన ఆస్తులను దిగువ సంతకందారుడు స్వాధీనం చేసుకున్నారు.

ముఖ్యంగా రుణగ్రహీత మరియు హామీదారు మరియు సాధారణంగా ప్రజలు ఈ ఆస్తితో వ్యవహరించవద్దని దీని ద్వారా హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తికి సంబంధించిన ఏవైనా వ్యవహారాలు రిలయన్స్ కమర్షియల్ ఫైనాన్స్ లిమిటెడ్ కు చెల్లించాల్సిన ఛార్జీలకు లోబడి ఉంటుంది. రుణగ్రహీత జాగ్రత్త వహించవల్సింది ఏమనగాఈ నోటీసు స్వీకరణ తరువాత 30 రోజుల్లోపు తాకట్టుపెట్టిన ఆస్తిని విడిపించుకొనుటకు రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలకు తెలియజేయడమైనది.

క్ర. సం	రుణ నెంబర్లు, రుణగ్రహీత/సహ-రుణగ్రహీత పేరు మరియు చిరునామా వివరాలు	డిమాండ్ నోటీసుల/ ప్రచురణ తేది	భౌతిక స్వాధీనతా తేది	డిమాండ్ నోటీసులో మొత్తం (రూ.)
	రుణ నెంబర్లు: **RLSRVIJ000280099, RLSLVIJ000254357**	25.01.2017	24.05.2024	**21.07.2014** నాటికి బకాయి **రూ.1,21,77,056/-** (రూపాయలు ఒకకోటి ఇరవైఒక లక్షల డెబ్బైఏడువేల యాభైఆరు మాత్రమే మాత్రమే)
1	**మెసర్స్ రోహిత్ ప్రెస్,** డోర్ నెం.75-12-26, భవానీపురం, విజయవాడ, ఆం.ప్ర-520012			
2	**మెసర్స్ రోహిత్ ప్రెస్,** ఆర్.ఎస్.94/3, డోర్ నెం.75-12-26, భవానీపురం, విజయవాడ, ఆం.ప్ర-520012			
3	**మెసర్స్ వినాయక పేపర్స్,** ఆర్ఎస్ నెం.2/3, షెడ్ నెం.4, సూర్యపాలెం రోడ్, గౌపూడి, కృష్ణ, ఆంధ్రప్రదేశ్-521225			
4	**శ్రీమతి సాతులూరి సునీత,** డోర్ నెం.6-21-42, కెటి రోడ్, కొత్తపేట రోడ్, కొత్తపేట, విజయవాడ,ఆంధ్రప్రదేశ్-520001			
5	**శ్రీమతి సాతులూరి సునీత,** డోర్ నెం. 3-12, ఆర్ఎస్.నెం.75/5ఏ, ప్లాట్ నెం. 88, రాయనపాడు, కృష్ణా జిల్లా, విజయవాడ రూరల్ మండలం, ఆంధ్రప్రదేశ్-521241			
6	**శ్రీమతి సాతులూరి సునీత,** డోర్ నెం.7-112, రాయనపాడు, ఆర్ఎస్ నెం.75/5ఏ, ప్లాట్ నెం. 91, కృష్ణా జిల్లా, విజయవాడ రూరల్ మండలం, ఆంధ్రప్రదేశ్-521241			
7	**శ్రీ సాతులూరి సుబ్బా రాయుడు,** శ్రీమతి మోక్ష సాధని సాతులూరి డి.నెం.6-21-42, కెటి రోడ్, కొత్తపేట రోడ్, కొత్తపేట, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520001			

ఆస్తి యొక్క వివరణ: 1) ఆస్తి/సెక్యూరిటి ఇంట్రెస్ట్ వివరాలు: ఆస్తి నెం.1:- డోర్ నెం.3-12, పూర్తి ఆర్.ఎస్.నెం.75/5ఏ, రాయనపాడు, కృష్ణా జిల్లా, విజయవాడ రూరల్ మండలం, ఆంధ్రప్రదేశ్ -521241, **2)** ఆస్తి నం.2: పూర్తి ఆర్.ఎస్.నెం. 75/5ఏ, ప్లాట్ నెం.91, డోర్ నెం.7-112, కృష్ణా జిల్లా, విజయవాడ రూరల్ మండలం, ఆంధ్రప్రదేశ్-521241

తేది :29-05-2024
ప్రదేశం: రాయనపాడు

సం/-
అధికృత అధికారి, రిలయన్స్ కమర్షియల్ ఫైనాన్స్ లిమిటెడ్

కంబోడియాలో చిక్కుకున్న యువకులను తీసుకొచ్చే ఏర్పాట్లు చేయాలి: చంద్రబాబు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

కంబోడియాలో చిక్కుకున్న తెలుగు యువకులను రాష్ట్రానికి తీసుకొచ్చే ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వాన్ని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు డిమాండ్ చేశారు. రాష్ట్రానికి చెందిన వందలాది మంది యువకులు కంబోడియాలో చిక్కుకుని ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డికి ఆయన మంగళవారం లేఖ రాశారు. ఉపాధి అవకాశాలు కల్పిస్తామని నకిలీ ఏజెన్సీలు యువతను మోసం చేస్తూ మానవ అక్రమ రవాణాకు పాల్పడుతున్నాయని పేర్కొన్నారు. కాంబోడియా, లావోస్, ఇతర ప్రాంతాల నుంచి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ బాధిత యువత గమ్యస్థానాలకు చేరుకుంటోందన్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని సంప్రదించి వీలైనంత త్వరగా బాధితులను తిరిగి రాష్ట్రానికి తీసుకొచ్చేలా ఏర్పాట్లు చేయాలని సిఎస్‌కు రాసిన లేఖలో చంద్రబాబు పేర్కొన్నారు.

ఎన్నికల ఘర్షణలపై హోంశాఖ ఆరా

- జిల్లాల వారీగా కేసుల వివరాల సేకరణ

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

ఎన్నికల సందర్భంగా రాష్ట్రంలో చోటుచేసుకున్న ఘర్షణలపై హోంశాఖ ప్రత్యేకంగా ఆరా తీస్తోంది. సిట్ దర్యాప్తుకు తోడు హోంశాఖ విచారణ కూడా ఘర్షణలు జరిగిన అన్ని ప్రాంతాల్లోనూ సాగుతోంది. కేంద్రం నుంచి వచ్చిన సూచనల మేరకు ఈ వివరాలను సేకరిస్తున్నట్లు చెబుతున్నారు. పోలింగ్ రోజు, అనంతరం టతాడిపత్రి, మాచర్ల, విశాఖపట్నం, తిరుపతి, వంటి ప్రాంతాల్లో భారీగా ఘర్షణలు జరిగిన సంగతి తెలిసిందే. దీనిపై ఆగ్రహం వ్యక్తం చేసిన కేంద్ర ఎన్నికల సంఘం తక్షణమే సిట్‌ను ఏర్పాటుచేయాలని రాష్ట్ర డిజిపి, సిఎస్‌లను పిలిపించి మరీ ఆదేశించింది. దీంతో ఒక ఐజి స్థాయి అధికారి నేతృత్వంలో స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్‌ను ఏర్పాటు చేసి 48 గంటల్లో కేంద్ర ఎన్నికల సంఘానికి నివేదిక కూడా పంపించారు. అయితే అతి తక్కువ సమయంలో విచారణ సాధ్యం కాని నేపథ్యంలో మరికొంత సమయం కావాలని సిట్ కోరినట్లు వార్తలు వచ్చాయి. కేంద్ర ఎన్నికల కమిషన్ ఎప్పుడైనా వివరాలు అడిగితే హోంశాఖ కూడా స్పందించాల్సిఉండటంతో ఆ సమాచారాన్ని సేకరిస్తున్నట్లు చెబుతున్నారు. మొన్నటి వరకు హోంశాఖ ముఖ్య కార్యదర్శిగా ఉన్న హరీష్‌కుమార్ గుప్తాయే ఇప్పుడు రాష్ట్ర డిజిపిగా ఉండడం గమనార్హం. అయితే గుప్తా స్థానంలో హోంశాఖ ముఖ్య కార్యదర్శిగా మరో సీనియర్ ఐపిఎస్ అధికారి ఇన్‌ఛార్జ్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

పునాది దశలోనే పటిష్టమైన విద్య

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

పునాది దశలోనే 1, 2 తరగతుల విద్యార్థులకు చదవడం, రాయడం వంటి అంశాలు నేర్పించడంపై ఉపాధ్యాయులు దృష్టి సారించి వారికి పటిష్టమైన విద్యనందించాలని సమగ్రశిక్షా ఎస్‌పిడి బి శ్రీనివాసరావు పేర్కొన్నారు. విజయవాడ ఆంధ్ర లయోలా కళాశాల ప్రాంగణం ఎస్-జె ఎక్సలెన్సీలో 60 రోజుల సర్టిఫికెట్ కోర్సు (జ్ఞాన ప్రకాష్) కంటెంట్‌పై మూడు రోజులపాటు జరిగే రిఫ్రెషర్ శిక్షణ మంగళవారం మొదటిరోజు ప్రారంభమైంది. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తామనే నమ్మకం కలిగించడమే కాకుండా పిల్లల విద్యాభివృద్ధిలో వారిని భాగస్వామ్యం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో సమగ్రశిక్షా ఎస్‌సిఇఆర్‌టి ప్రథమ్ సిబ్బంది పాల్గొన్నారు.

కెనరా బ్యాంక్ Canara Bank

(భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate A Government of India Undertaking

ప్రాంతీయ కార్యాలయం : విజయవాడ
డోర్ నెం. 54-15-18/6, యలమంచిలి కాంప్లెక్స్ (స్పెన్సర్స్) ఎదురుగా, విజయవాడ-520008. ఫోన్: 0866-2468600

స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన **కెనరా బ్యాంక్** వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) చెల్లించవలసిన బకాయి మొత్తంను రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్ అధీకృత అధికారిచే నిర్మాణాత్మక/భౌతికంగా స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ఛార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను **"ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా"** మరియు **"అక్కడ ఏమున్నదో అది"** అనే ప్రాతిపదికన తేది **21.06.2024 న విక్రయించబడునని** యావన్మంది ప్రజానీకానికి మరియు ముఖ్యంగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు & హామీదారులకు తెలియజేయడమైనది.

ఇ-వేలం తేది: 21-06-2024, ఉ॥ 10.30 గం.ల నుండి ఉ॥ 11.30 గం.ల వరకు
రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును ఆర్.టి.జి.ఎస్/నెఫ్ట్/ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా కెనరా బ్యాంక్ ఖాతా నెం. 209272434, తేది: 19.06.2024, సా॥ 5.00 గం.ల లోపుగా చెల్లించవలెను.

కెనరా బ్యాంక్, వెంకటేశ్వరపురం బ్రాంచ్ (1391), ఫోన్: 8331015687

1. **ఋణగ్రహీత(లు): శ్రీ తోట రమణ కుమార్ మరియు శ్రీమతి తోట విజయలక్ష్మి.**
బకాయి మొత్తం: తేదీ **27.05.2024** నాటికి **రూ. 32,55,388.00/-** + తదుపరి వడ్డీ, వ్యయాలు & ఇతర ఖర్చులు.
ఒకవేళ ఎన్‌కంబ్రెన్స్‌లు ఏమైనా ఉన్నచో వాటితో కలిపి స్థిరాస్తి వివరములు :
కృష్ణా జిల్లా, విజయవాడ-10, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, పటమట సబ్-రిజిస్ట్రీ, మొగల్రాజపురం, శివాలయం వీధి, ఆర్.ఎస్.నెం. 11/3, మొత్తం 498.0 చ॥గ॥ లేదా 416.328 చ॥మీ॥ స్థలంలో అవిభాజ్యపు 45.27 చ॥గ॥ లేదా 37.85 చ॥మీ॥ ఉమ్మడి వాటా కలిగి **మధు ప్లాజా, గ్రౌండ్ ఫ్లోర్ నందు 1080 చ॥అ॥ ప్లింత్ ఏరియా కలిగిన ఫ్లాట్ నెం. జి-1** అన్ని సౌకర్యాలతో. **స్థలానికి హద్దులు:** తూర్పు: మున్సిపల్ రోడ్డు, దక్షిణం: వీరమాచనేని సీతారామయ్య ఆస్తి, పడమర: బోయపాటి శ్రీనివాస అప్పారావు యొక్క ఆస్తి, ఉత్తరం: నూతి పోరంబోకు. **ఫ్లాట్‌కు హద్దులు:** తూర్పు: మున్సిపల్ రోడ్డు, దక్షిణం: వీరమాచనేని సీతారామయ్య ఆస్తి, పడమర: గ్రౌండ్ ఫ్లోర్‌లో ఫ్లాట్ నెం. జి-2, ఉత్తరం: పార్కింగ్ స్థలం.
రిజర్వుధర రూ. 51,84,000/- | **ధరావత్తు సొమ్ము రూ. 5,18,400/-**

కెనరా బ్యాంక్, విజయవాడ సిద్దార్థ నగర్ బ్రాంచ్ (13365), ఫోన్: 9440905156

2. **ఋణగ్రహీత(లు): శ్రీ అంకన్న మతి (అప్లికెంట్) మరియు శ్రీమతి అశ్విని మతి (కో-అప్లికెంట్).**
బకాయి మొత్తం: 27.05.2024 తేదీ నాటికి రూ. 24,74,987.00/- + తదుపరి వడ్డీ, వ్యయాలు & ఇతర ఖర్చులు.
ఒకవేళ ఎన్‌కంబ్రెన్స్‌లు ఏమైనా ఉన్నచో వాటితో కలిపి స్థిరాస్తి వివరములు:
ఐటమ్ నెం-1: కృష్ణా జిల్లా, విజయవాడ, కృష్ణలంక, బాలాజీనగర్ వద్ద మరియు పటమట ఆర్‌యస్ నెం. 37/1బి, 38/1ఎ మరియు వి.జి.టి. ప్రొసీడింగ్స్ నెం.సి-3/6878/82, తేది.04-04-1983, అసెస్‌మెంట్ నెం.232595, డోర్ నెం.61-7/13-20 నందు 369.27 చ॥గ॥ లేదా 308.75 చ॥మీ॥ ల విస్తీర్ణముగల ఖాళీస్థలము ఫ్లాట్ నెం.1 మరియు 2 మరియు అందలి స్ట్రక్చర్‌కు సంబంధించిన యావదాస్తి **ఈ దిగువ హద్దులలో: తూర్పు:** నల్లజర్ల కనకదుర్గ, కురుమద్దాలి వెంకట ఫణికిరణ్ మరియు ఇతరులు; **దక్షిణం:** సానికొమ్ము ఆదిలక్ష్మి ఆస్తి; **పడమర:** మునిసిపల్ కార్పొరేషన్ రోడ్డు; **ఉత్తరం:** డొంక రోడ్డు.
ఐటమ్ నెం-2: పటమట, ఆర్‌యస్ నెం. 37/1బి, 38/1ఎ నందు ఫామ్ అయిన ఐటమ్ నెం.1 నందు 369.27 చ॥గ॥ లేదా 308.75 చ॥మీ॥ ల విస్తీర్ణముగల ఖాళీస్థలములో అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు భాగమైన 22.0 చ॥గ॥ లేదా 18.394 చ॥మీ॥ విస్తీర్ణముగల స్థలము, బిల్డర్‌చే ఆర్.ఎఫ్. నెం.54/2008, జి2, బి.ఎ. నెం.02719/2007, తేది: 15-02-2008 ప్రొసీడింగ్స్ ప్రకారము గ్రౌండ్+3 అంతస్తులకు అనుమతి పొంది నిర్మించిన వైష్ణవి రెసిడెన్సీ భవనము నందు గ్రౌండ్ ఫ్లోర్‌లో 575-0 చ॥అ॥ ప్లింత్ ఏరియా + 150.0 చ॥అ॥ ఉమ్మడి ఏరియా + 25.0 చ॥అ॥ స్కూటర్ పార్కింగ్ ఏరియా గల **ఫ్లాట్ నెం. జిఎఫ్ఎ** కు సంబంధించిన యావదాస్తి **ఈ దిగువ హద్దులలో: తూర్పు:** శూన్యాకాశము; **దక్షిణం:** శూన్యాకాశము; **పడమర:** లిఫ్ట్ మరియు మెట్లు; **ఉత్తరం:** ఉమ్మడి ఏరియా మరియు పార్కింగ్ ఏరియా.
రిజర్వుధర రూ. 23,10,000/- | **ధరావత్తు సొమ్ము రూ. 2,31,000/-**

కెనరా బ్యాంక్, విజయవాడ మధునగర్ బ్రాంచ్ (1620), ఫోన్: 8331015690

3. **ఋణగ్రహీత(లు): శ్రీమతి శాంతి గొట్టిముక్కల, భర్త: శ్రీనివాసరావు.**
బకాయి మొత్తం: 27.05.2024 తేదీ నాటికి రూ. 59,06,318.00/- + తదుపరి వడ్డీ, వ్యయాలు & ఇతర ఖర్చులు.
ఒకవేళ ఎన్‌కంబ్రెన్స్‌లు ఏమైనా ఉన్నచో వాటితో కలిపి స్థిరాస్తి వివరములు:
ఆస్తి నెం-1: గుంటూరు జిల్లా, నల్లపాడు ఎస్ఆర్ఒ, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, నల్లపాడు గ్రామం, సమీప డి.నెం. 3-73/2, డి.నెం 403/C లోని, మొత్తం 470 చ॥గ॥ లేదా 392.96 చ॥మీ॥ స్థలంలో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు వాటా 23.5 చ॥గ॥ లేదా 19.64 చ॥మీ॥ వాటాతో "అభయ రెసిడెన్సీ", **గ్రౌండ్‌ఫ్లోర్‌లోని 625 చ॥అ॥ (ఉమ్మడి ఏరియాలు కలుపుకొని) ప్లింత్ ఏరియా కలిగిన 2 బెడ్‌రూమ్ ఫ్లాట్ నెం. 101** శ్రీమతి శాంతి గొట్టిముక్కల పేరునగలదు. **స్థలానికి హద్దులు:** తూర్పు: 30.0 అ॥ వెడల్పు మున్సిపల్ రోడ్డు – 64.7 అ॥, దక్షిణం: దామచర్ల వీరాంజనేయులు ఆస్తి – 65.6 అ॥, పడమర: ముక్కా గురవారెడ్డి ఆస్తి – 64.7 అ॥, ఉత్తరం: దుగ్గెంపూడి పద్మావతి మరియు ఇతర ఆస్తి – 65.6 అ॥. **ఫ్లాట్ నెం.101:** తూర్పు: ఉమ్మడి వరండా, దక్షిణం: శూన్యాకాశం, పడమర: శూన్యాకాశం, ఉత్తరం: శూన్యాకాశం.
రిజర్వుధర రూ. 18,12,000/- | **ధరావత్తు సొమ్ము రూ. 1,81,000/-**
ఆస్తి నెం-2: గుంటూరు జిల్లా, నల్లపాడు ఎస్ఆర్ఒ, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, నల్లపాడు గ్రామం, సమీప డి.నెం. 3-73/2, డి.నెం 403/C లోని, మొత్తం 470 చ॥గ॥ లేదా 392.96 చ॥మీ॥ స్థలంలో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు వాటా 23.5 చ॥గ॥ లేదా 19.64 చ॥మీ॥ వాటాతో "అభయ రెసిడెన్సీ" **గ్రౌండ్‌ఫ్లోర్‌లోని 625 చ॥అ॥ ప్లింత్ ఏరియా (ఉమ్మడి ఏరియాలు కలుపుకొని) కలిగిన 2 బెడ్‌రూమ్ ఫ్లాట్ నెం. 102** శ్రీమతి శాంతి గొట్టిముక్కల పేరునగలదు. **స్థలానికి హద్దులు:** తూర్పు: 30.0 అ॥ వెడల్పు మున్సిపల్ రోడ్డు – 64.7 అ॥, దక్షిణం: దామచర్ల వీరాంజనేయులు ఆస్తి – 65.6 అ॥, పడమర: ముక్కా గురవారెడ్డి ఆస్తి – 64.7 అ॥, ఉత్తరం: దుగ్గెంపూడి పద్మావతి మరియు ఇతర ఆస్తి – 65.6 అ॥. **ఫ్లాట్ నెం.102:** తూర్పు: శూన్యాకాశం, దక్షిణం: శూన్యాకాశం మరియు లిఫ్ట్, పడమర: ఉమ్మడి వరండా, ఉత్తరం: శూన్యాకాశం.
రిజర్వుధర రూ. 18,12,000/- | **ధరావత్తు సొమ్ము రూ. 1,81,000/-**

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్ సంబంధిత బ్రాంచ్ మేనేజర్ గారిని లేదా కెనరా బ్యాంక్, విజయవాడ ప్రాంతీయ కార్యాలయం, అధీకృత అధికారి గారిని బ్యాంకు పనివేళలలో సంప్రదించగలరు. ఇ-వేలం విధానం మరియు నియమ నిబంధనల కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వెబ్‌పోర్టల్ https://www.bankeauctions.com శ్రీ పి. ధరణీకృష్ణ, మొబైల్: 9948182222.

తేది: 28.05.2024, ప్రదేశం: విజయవాడ
సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

HEMADRI CEMENTS LIMITED

Address: Vedadri Village, Jaggaiahpetv Mandal, Krishna Dist (A.P) - 521 457
Statement of Audited Financial Results for the Quarter & Financial Year ended 31-03-2024 pursuant to Regulation 33 of SEBI (LODR) Regulations, 2015
CIN : L26942AP1981PLC002995

S.No.	Particulars	Three months' ended			Year Ended	
	Period Ending	**31.3.2024**	**31.12.2023**	**31.3.2023**	**31.3.2024**	**31.3.2023**
		UnAudited	**UnAudited**	**UnAudited**	**Audited**	**Audited**
1	**Revenue from Operations**	-	1,498.47	1,917.28	5,585.93	6,837.24
2	Other Operating Income	-		-	-	-
3	Other Income	-	0.66	165.21	100.30	232.43
	Total Income	-	**1,499.13**	**2,082.49**	**5,686.23**	**7,069.67**
4	**Expenses**					
	a) Cost of Material consumed	-	349.65	407.50	1,258.01	1,674.46
	b) Purchase of Stock-in-Trade	-	-	-	-	-
	c) Changes in inventories of finished goods,work-in-progress and stock -in- trade	-	(365.25)	287.88	(346.71)	158.87
	d) Power and Fuel	-	1,174.89	1,084.80	3,461.64	4,454.08
	e) Employee benefits expenses	-	130.23	189.60	586.97	615.94
	f) Finance costs	-	32.47	27.45	139.09	76.80
	g) Depreciation and amortisation expense	-	46.77	51.56	188.19	194.74
	h) Other Expenses	-	167.89	934.53	1,680.53	1,941.10
	Total Expenses	-	**1,536.65**	**2,983.32**	**6,967.72**	**9,115.99**
5	**Profit Before Tax and Exceptional Items(3-4)**	-	**(37.52)**	**(900.83)**	**(1,281.49)**	**(2,046.32)**
6	Exceptional items					
7	**Profit Before Tax (5-6)**	-	**(37.52)**	**(900.83)**	**(1,281.49)**	**(2,046.32)**
8	**Tax Expense**					
	Current Tax	-	-	-	-	-
	MAT credit	-		-	-	-
	Deferred Tax	-	-	**(527.63)**	**(188.32)**	**(527.63)**
	Excess Provision reversed	-	-	**10.53**	**-**	**10.53**
	Net Tax Expense / (Benefit)	-	-	**(517.10)**	**(188.32)**	**(517.10)**
9	Net Profit / (Loss) for the period	-	(37.52)	**(383.73)**	**(1,093.17)**	**(1,529.22)**
10	**Other Comprehensive Income**					
	(i)Items that will not be reclassified to Profit and Loss	-	-	**(5.17)**	**(35.32)**	**(5.17)**
	ii) Income tax on above	-	-	(1.34)	(9.18)	(1.34)
11	**Other Comprehensive Income**	-	-	**(3.83)**	**(26.14)**	**(3.83)**
	Total Comprehensive Income (Comprising Profit and Other Comprehensive Income) (9+10)	-	**(37.52)**	**(387.56)**	**(1,119.31)**	**(1,533.05)**
	PAID UP CAPITAL (66,70,000 nos's of equity share of Rs10/- each)	**667.00**	**667.00**	**667.00**	**667.00**	**667.00**
12	Earrings Per Share					
	(a) Basic Rs.	-	(0.56)	(5.75)	(16.39)	(22.93)
	(b) Diluted Rs.	-	(0.56)	(5.75)	(16.39)	(22.93)

Notes:
1.The Company's business operations comprises of a single segment viz., cement and materials
2. The Above Statement has been prepared to the extent applicable, in accordance with the Companies (Indian Accounting Standards) Rules, 2015 prescribed under Section 133 of the Companies Act, 2013 and Other recognised Accounting Practices and Policies adopted by the Company w.e.f 01.04.2018.
3. The above Audited Results were reviewed by the Audit Committee and approved by the Board of Directors at their meeting held on 27-05-2024
4. Previous period numbers have been regrouped wherever necessary.

For Hemadri Cements Limited
Dr. Sivasamy Raju
Director
DIN:06961330

Place : Chennai
Date : 27-05-2024

సమావేశంలో మాట్లాడుతున్న నూతి బాపయ్య చౌదరి

కర్నూలులో మెగా ఉచిత వైద్య శిబిరం

నాట్స్ సౌజన్యంతో సుందరయ్య స్ఫూర్తి కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహణ

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్
వైద్యాన్ని ప్రతి ఒక్కరికీ అందించాలని 'భాషేరమ్యం-సేవే గమ్యం' నినాదంతో ఉత్తర అమెరికా తెలుగు సంఘం (నాట్స్) పని చేస్తుందని ఆ సంఘం అధ్యక్షులు నూతి బాపయ్య చౌదరి (బాపు) తెలిపారు. సుశీల నేత్రాలయం, మైత్రి హాస్పిటల్స్ సౌజన్యంతో సుందరయ్య స్ఫూర్తి కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం కర్నూలు ప్రెస్ క్లబ్ సమీపంలో సుందరయ్య స్ఫూర్తి భవన్‌లో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఎముకలు, గర్భిణులు, కళ్ళ, చిన్న పిల్లల సమస్యలు, జనరల్ మెడిసిన్ సమస్యలకు చికిత్స అందించారు. సుమారు వెయ్యి మంది ఈ సేవలు పొందారు. ఈ సందర్భంగా బాపు మాట్లాడుతూ.. నాట్స్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు, మహిళకు కుట్టు మిషన్ శిక్షణా కేంద్రాలు, ఆర్‌డిటి వారి ఆధ్వర్యంలో సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ముందుగా నగరంలో ఇంత పెద్ద వైద్య శిబిరం ఏర్పాటు చేసిన సుందరయ్య స్ఫూర్తి కేంద్రం వారికి నాట్స్ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సుశీల నేత్రాలయం, మైత్రి హాస్పిటల్స్ ఇలాంటి వైద్య శిబిరాలు మరెన్నో నిర్వహించాలని, నాట్స్ సహకారం అందిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సుందరయ్య స్ఫూర్తి కేంద్రం చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, కన్వీనర్ జెన్. శేషయ్య, కార్యదర్శి గౌస్ దేశాయ్, కోశాధికారి కెవి నారాయణ, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పి. నిర్మల, సుశీల నేత్రాలయ హాస్పిటల్ డాక్టర్ నేహా సుధాకర్, మైత్రి హాస్పిటల్ వైద్యులు డాక్టర్ వినోద్, డాక్టర్ శ్రీకర్, డాక్టర్ శశాంక్, డాక్టర్ సాదియాలు, చీఫ్ ఫార్మసిస్ట్ రజియా, మెడికల్ రెప్ యూనియన్ నాయకులు వెంకట్, ప్రసాద్ శర్మ, చంద్రశేఖర్, సుందరయ్య స్ఫూర్తి కేంద్రం వలంటీర్లు పాల్గొన్నారు.

ఒఎన్‌జిసి పైపులైన్ పనులను
అడ్డుకున్న రైతులు

పైపు లైను పనులను అడ్డుకున్న సీతారాంపురం సౌత్ రైతులు

ప్రజాశక్తి - నరసాపురం
ఒఎన్‌జిసి పైపులైన్ పనులను రైతులు మంగళవారం అడ్డుకున్నారు. పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం మండలం సీతారామపురం సౌత్‌లోని డ్రిల్లింగ్ సైట్ నుంచి ఒఎన్‌జిసి పైపులైన్ పనులను మంగళవారం ఉదయం జెసిబితో చేపట్టారు. సీతారామపురం సౌత్‌లోని కూనపరెడ్డివారి మెరక గ్రామస్తులు జెసిబిని అడ్డుకున్నారు. ఒఎన్‌జిసి అధికారులు అక్కడికి చేరుకుని సర్దిచెప్పే ప్రయత్నం చేసినా గ్రామస్తులు అంగీకరించలేదు. రైతులు మారుబోయిన శ్రీనివాసరావు, కూనపరెడ్డి మంగతాయారు మాట్లాడుతూ సీతారామపురం సౌత్ గ్రామంతో పాటు కూనపరెడ్డివారి మెరకకు చెందిన 30 మంది రైతులకు నష్టపరిహారం అందించే విషయంలో ఒఎన్‌జిసి అధికారులు నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భీమవరంలో రైతులతో కలెక్టర్ నిర్వహించిన సమావేశ సమాచారం తమకు ఎందుకివ్వలేదని ప్రశ్నించారు. పైపులైన్ పనులు తమ గ్రామంలోని రైతుల స్థలాలు, సరివి, మామిడి తోటల గుండా వెళ్తుంటే తమకు ఎలాంటి పరిహారం ఇవ్వలేదని నిలదీశారు. తమకు న్యాయం చేసే వరకు శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తామని స్పష్టం చేశారు. వెంటనే పరిహారం చెల్లించాలని కోరారు. దీంతో అధికారులు పనులను నిలిపివేసి వెనుదిరిగారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
RACPC, 26-1-52, కన్నవారితోట, గుంటూరు-4, ఫోన్: 0863-2337730

ఇ-వేలం ద్వారా వాహనం అమ్మకం

ఈ దిగువ ఉదహరించిన ఖాతాదారులు మా బ్యాంకు నుండి వాహనము కొనుగోలు నిమిత్తం లోను సౌకర్యమును పొందియున్నారు. బ్యాంకుకు చెల్లించవలసిన వాయిదాలను సక్రమంగా చెల్లించనందున బ్యాంకు వారు వాహనమును స్వాధీనం చేసుకొని **"యధాతథ స్థితి"** లో వాహనము లోన్ తాలూకు అసలు బకాయి సొమ్ము, వడ్డీ మరియు ఇతర ఖర్చులు రాబట్టుకొనుటకై ఆన్‌లైన్ వేలమును అహ్వానించడమైనది.

ఋణగ్రహీత పేరు & అకౌంట్ నెం.	వాహనము మోడల్	వాహనము నెం.	రిజర్వు ధర & ధరావత్తు
శ్రీ పాలడుగు రాధాకృష్ణ అకౌంట్ నెం.38147733075	I20 ASTA CRDI MOTOR CAR Diesel-2019	AP07ED 2466	రూ.3,90,000/- రూ.39,000/-

ఇ-వేలం తేది మరియు సమయం : 06-06-2024, సమయం మ॥ 12.00 గం.లకు
బిడ్స్ సమర్పించుటకు ఆఖరు తేది & సమయం : 05-06-2024, సా॥ 04.00 గం.ల వరకు
(5 నిమిషాల చొప్పున అపరిమిత పొడిగింపుతో)

బిడ్ పెంపుదల : బిడ్డర్స్ వారి ఆఫర్ ధరలను రూ.10,000/-లతో గుణింపు అన్‌లైన్‌లో హెచ్చించవలెను.

నియమ నిబంధనలు : 1) రిజర్వు ధరకన్నా తక్కువ ధరకు వాహనము అమ్మబడదు. 2) విజయవంతమైన పాటదారుడు అంగీకరించిన అమ్మకపు ధర రెండు రోజులలోపు చెల్లించవలెను. చెల్లించని పక్షంలో ఎటువంటి నోటీసు లేకుండా అప్పటి వరకు చెల్లించిన మొత్తమును కోల్పోవుదురు. 3) వేలం వాయిదా వేయుటకు, రద్దు చేయుటకు బ్యాంకు వారికి అధికారం కలదు. **4) 02.06.2024 తేదిన ఉ.10 గం.ల నుండి 12 గం.ల వరకు** వాహనము తనిఖీ చేసుకోగలరు. వాహన తనిఖీ కొరకు సంప్రదించవలసిన నెంబర్లు. **చీఫ్ మేనేజర్ : 70930 53666, ఎన్‌పిఏ మేనేజర్ నెం.9866274894 & రికవరీ ఏజెంట్: 9347544565. 5)** ఇతర వివరములకు **అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆర్‌ఏసిపిసి, కన్నవారితోట, గుంటూరు, ఫోన్ : 0863-2337730** నందు మరియు ఇ-వేలం కొరకు **మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, శ్రీ ధరణికృష్ణ మొబైల్ నెం.9948182222** నందు సంప్రదించవచ్చును. ధరావత్తును చెల్లించు ఖాతా నెం. **37608342919, (IFSC : SBIN0005256)**, అకౌంట్ పేరు : **Parking A/c with INB**

తేది : 28.05.2024 — సం/- అధీకృత అధికారి
ప్రదేశం: గుంటూరు — SBI, RACPC, గుంటూరు

కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్
CanFinHomes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS ◆ DEPOSITS Translating Dreams into Reality
బ్రాంచి చిరునామా : 40-5-19/17, 1వ అంతస్తు, సిద్ధార్థ కాలేజి బస్టాప్ దగ్గర, మొగల్‌రాజపురం, విజయవాడ - 520010. సెల్ : 7625079119
Email: vijaywada@canfinhomes.com. CIN:L8511OKA1987LC008699

స్థిరాస్తి అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

అనుబంధం IV-A రూల్ 9 (1) కి సంబంధించిన నిబంధనలను చూడండి

సెక్యూరిటైజేషన్ మరియు రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం రూలు 9(1) కి సంబంధించిన నిబంధనతో చదివిన ఆర్థిక ఆస్తుల భద్రత మరియు పునర్నిర్మాణం మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ అమలు చట్టం, 2002 కింద స్థిరాస్తుల విక్రయం కోసం విక్రయ నోటీసు

సాధారణ ప్రజానీకమునకు ముఖ్యంగా ఋణగ్రహీతలకు / హామీదారులకు నోటీసు ఇచ్చి తెలియ జేయునది ఏమనగా బ్యాంకు వారు దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఛార్జీలు మొ॥నవి తిరిగి రాబట్టుకొనుటకు వారికి హామీగా ఉంచి, భౌతికంగా స్వాధీనత చేసుకోబడిన స్థిరాస్తులను క్రింద సూచించిన విధముగా ఇ-వేలం ద్వారా**అధీకృత అధికారి, కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్**, విజయవాడ బ్రాంచి వారిచే అమ్ముటకు నిర్ణయించడమైనది. దిగువ స్థిరాస్తి **అమ్మకం "ఎక్కడ ఏది ఉన్నదో, అది, ఎలా ఉన్నదో అలా మరియు అక్కడ ఏది ఉంటే అది"** ప్రాతిపదిన దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతలకు మరియు హామీదారుల నుండి రావలసిన **బకాయి మొత్తము** ది. 28-05-2024 నాటికి **రూ. 30,96,401/- (అక్షరాలా ముప్పై లక్షల తొంభై ఆరు వేల నాలుగు వందల ఒక్క రూపాయి మాత్రమే)** తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా రాబట్టుకొనేందుకు **కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్** వారిచే ఇ-వేలం అమ్మకం ద్వారా **ది. 20-06-2024**న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించడమైనది. **ఋణగ్రహీతలు : 1) శ్రీ అయ్యాల తిరుమల సత్య వరప్రసాద్ (అప్లికెంట్), 2) శ్రీ సతీష్ సాగర్ అయ్యాల (కో అప్లికెంట్), రిజర్వు ధర : రూ. 13,50,000/- (అక్షరాలా పదమూడు లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే)** మరియు **ధరావత్తు సొమ్ము రూ. 1,35,000/- (అక్షరాలా ఒక లక్ష ముప్పై ఐదు వేల రూపాయలు మాత్రమే) గా నిర్ణయించడమైనది.**

స్థిరాస్తి వివరములు :
కృష్ణా జిల్లా, విజయవాడ రూరల్ మండలం గ్రామం & పంచాయితీ, రామవరప్పాడు, ఆర్.ఎస్.నెం. 121/6, డి.నెం. 5-18 వద్ద 155.76 చ॥గ॥ల విస్తీర్ణంలో నిర్మించిన సంధ్య రెసిడెన్సీ నందు అవిభక్త వాటా 22.34 చ॥గ॥లతో పాటు గ్రౌండ్ ఫ్లోర్‌లో ప్లింత్ ఏరియా 560 చ॥అ॥లు, కామన్ ఏరియా 150 చ॥అ॥లు, పార్కింగ్ ఏరియా 40 చ॥అ॥లతో గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఫ్లాట్ నెం. జి.ఎఫ్-1. **ఫ్లాట్‌కి హద్దులు : తూర్పు :** ఛాగంటిపాటి విజయలక్ష్మి గారి ఆస్తి, **పడమర :** పార్కింగ్, లిఫ్ట్ & మెట్లు, **దక్షిణం :** కురిచేటి వెంకట రాధాకృష్ణమూర్తి గారి ఆస్తి, **ఉత్తరం :** 6 అ॥ వెడల్పు బజారు. **స్థలమునకు హద్దులు : తూర్పు :** ఛాగంటిపాటి విజయలక్ష్మి మరియు ఇతరుల ఆస్తి, **పడమర :** ఆకుల హరిబాబు గారి ఆస్తి, **దక్షిణం :** కురిచేటి వెంకట రాధాకృష్ణమూర్తి గారి ఆస్తి, **ఉత్తరం :** 6 అ॥ వెడల్పు బజారు, **ఏవైనా ఇతర తనఖాలు : లేవు.**

అమ్మకం పూర్తి నియమములు మరియు నిబంధనలు కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్ వారి అధికారిక వెబ్‌సైట్ : (http://www.canfinhomes.com) ను దర్శించండి
ఈ-వేలంలో పాల్గొనడానికి లింక్ : (http://www.canfinhomes.com/searchauction.aspx)

తేది : 28-05-2024 — సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విజయవాడ — కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

ఐసిఐసిఐ బ్యాంక్‌కు భారీ జరిమానా

యెస్ బ్యాంక్‌పైనా ఆర్‌బిఐ కొరడా • నిబంధనలు పాటించక పోవడంతో చర్యలు

ముంబయి : ప్రయివేటు రంగంలోని ఐసిఐసిఐ బ్యాంక్, యెస్ బ్యాంక్‌లకు రిజర్వ్ బ్యాంక్ షాక్ ఇచ్చింది. ఆర్‌బిఐ మార్గదర్శకాలను పాటించడంలో విఫలమైన ఆ రెండు బ్యాంక్‌లపై భారీ జరిమానా విధిస్తూ చర్యలు తీసుకుంది. 2022 మార్చి 31 నుంచి బ్యాంక ఆర్థిక పరిస్థితులపై ఆర్‌బిఐ తనిఖీలు నిర్వహించింది. ఇందులో ఆ బ్యాంక్‌లు పలు మార్గదర్శకాలు పాటించలేదని తేలింది. ప్రాజెక్టు రిపోర్టులు, ఆర్థిక పరిస్థితులను పరిశీలించకుండానే పలు సంస్థలకు టర్మ్‌లోన్‌లు ఇస్తున్నట్లు గుర్తించింది. ఈ మేరకు బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టం 1949లోని పలు నిబంధనల ప్రకారం ఐసిఐసిఐ బ్యాంక్‌పై చర్యలు తీసుకుంది. ఈ నేపథ్యంలో ఐసిఐసిఐ బ్యాంక్‌కు రూ.కోటి జరిమానా విధించింది. కస్టమర్ సర్వీస్, అంతర్గత, కార్యాలయ ఖాతాలకు సంబంధించిన మార్గదర్శకాలను ఉల్లంఘించిన కారణంగా యెస్ బ్యాంక్‌కు రూ.91 లక్షల జరిమానా విధించింది.

HDFC BANK We understand your world **హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్**
40-5-4ఎ, 3వ అంతస్తు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ హౌస్, టిక్కెలి రోడ్, విజయవాడ-520010.

లాంఛనప్రాయ స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)
(ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ ఎన్ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ 8(1)తో చదువబడే అనుబంధం 4 ప్రకారం)
ఏదైతే, క్రింది సంతకందారు **హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, సదరు చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసులు జారీచేసి, దిగువ రుణగ్రహీతలు/చట్టబద్ధ వారసులు మరియు చట్టబద్ధ ప్రతినిధులను వారి సదరు పేర్లకు ఎదురుగా పేర్కొనబడిన మొత్తాలను సదరు నోటీసులో పేర్కొన్నట్లుగా వర్తించబడు రేట్లతో చెల్లించు మరియు/లేదా రియలైజేషన్ తేదీ వరకు దానిపై వడ్డీ, ఇన్సిడెంటల్ వ్యయాలు, ఖర్చులు, చార్జీలు మొ॥లగువాటితోసహా సదరు నోటీసులోని తేదీ నుండి 60 రోజుల్లోగా తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది.

కస్టమర్ పేరు	13(2) నోటీసు తేది	నోటీసు మొత్తం
శ్రీమతి బంగారు అహల్య దేవి & ఇతరులు	13/02/24	Rs.74,01,164.00

సెక్యూర్డ్ స్థిరాస్తి యొక్క షెడ్యూలు: షెడ్యూలు-1: శ్రీమతి బంగారు అహల్య దేవి చే స్వంతమైన ఆస్తి, ప. గోదావరి జిల్లా, ఎస్ఆర్ఓ తనుకు, తనుకు మండలం, తనుకు టౌన్& మున్సిపల్, ప్రసాద్ థియేటర్ దగ్గర, ఆర్‌డబ్ల్యు6, బైపాస్ రోడ్ ద్వారా పాత టౌన్, మిషన్ స్కూల్ రోడ్, వార్డు నం.7, అసెస్మెంట్ నం.1081018123, కొత్త డోర్ నం. 13-1-15, 14-13-1, దగ్గర డోర్ నం.13-43, ఆర్.ఎస్.నం.137/1ఎలో 117చ.గ.లు లేదా 98.0చ.అ.ల సైటు విస్తీర్ణంతో ల్యాండ్ యొక్క మొత్తం భాగం. **సరిహద్దులు:** తూర్పు: నేకూరి బాబూ రావు సైటు 70ఎల్, పడమర: మున్సిపల్ రోడ్, ఉత్తరం: సాల పాపారావు సైటు, దక్షిణం: వెలుబాడి చిన్న వెంకన్న సైటు.
కృష్ణా జిల్లా (శ్రీ నీలపు లక్ష్మణ రావుచే స్వంతమైన ఆస్తి), ఎస్ఆర్ఓ ఇబ్రహీంపట్నం, ఇబ్రహీంపట్నం గ్రామం& గ్రామపంచాయతికు చెందిన ఎల్‌పి నం.43/82 ఆధారంగా అమరావతి సీమ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీచే ఆమోదించబడిన సర్వే నం. ఆర్.ఎస్.నం.205/1బి, 1సి, 3ఎ,3బి,4ఎ,4బి, లేఔట్ ప్లాట్ నం.37,38 (పంజాబ్ నేషనల్ బ్యాంక్ దగ్గర, డోర్ నం.17-55, అసెస్మెంట్ నం.7490, 20-12/10)లో "ఇక్యా రెసిడెన్సీ"లో నిర్మాణాలతో సైటులో పార్కింగ్ ఏరియా, 100చ.అ.ల ఉమ్మడి బాల్కనీతో 1210చ.అ.ల ప్లింత్ ఏరియాతో గ్రౌండ్ ఫ్లోర్ పై ఫ్లాట్ నం.102, 60.8చ.గ.లు లేదా 50.836చ.మీ.ల విస్తీర్ణపు విడదీయలేని & సూచించజాలని 1/10వ ఉమ్మడి వాటాకు సమానమైన నిర్మాణం దానిపై 608చ.గ.లు లేదా 508.367చ.మీ.ల విస్తీర్ణపు విడదీయలేని నివాసిత ఖాళీ సైటు యొక్క మొత్తం భాగం. **సరిహద్దులు: (ఆస్తి సరిహద్దులు):** తూర్పు: 33అ.ల వెడల్పు రోడ్డు 114అ.లు, పడమర: ప్లాట్ నం.36,39, 114అ.ల మిగతా భాగం, దక్షిణం: 33అ.ల వెడల్పు రోడ్డు 48అ.లు, ఉత్తరం: 33అ.ల రోడ్డు 48అ.లు, **(ఫ్లాట్‌కు సరిహద్దులు):** తూర్పు: ఒపెన్ టు స్కై, పడమర: ఒపెన్ టు స్కై, దక్షిణం: ఒపెన్ టు స్కై, ఉత్తరం: కారిడార్, మెట్లు, లిఫ్టు.

రుణగ్రహీత మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీతలు మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువబడే చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ 4 క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, ఇందు దిగువ వివరించిన ఆస్తిని **23 మే, 2024**న లాంఛనప్రాయంగా స్వాధీనంచేసుకున్నారు.
సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుకొనుటకు, అందుబాటులోగల సమయంకు సంబంధించి, చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) యొక్క నియమాలపై రుణగ్రహీత శ్రద్ధవహించవలసిందిగా కోరబడుచున్నది.

తేది: 23.05.2024 — **అధీకృత అధికారి**
ప్రదేశం: విజయవాడ — **హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్**

ఆర్థిక అక్షరాస్యతపై షార్ట్ ఫిల్మ్ పోటీలు

ప్రథమ బహుమతి రూ.25వేలు

హైదరాబాద్ : ఆర్థిక అక్షరాస్యతపై షార్ట్ ఫిల్మ్ పోటీలను నిర్వహిస్తున్నట్లు ఫార్ట్యూన్ అకాడమీ కో-ఫౌండర్ డాక్టర్ మణి పవిత్ర తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లో ఆమె మీడియాతో మాట్లాడుతూ.. దేశ జనాభాలో 77 శాతం అక్షరాస్యులు ఉన్నప్పటికీ.. దాదాపు మూడో వంతు ప్రజలు ఆర్థిక నిరక్షరాస్యులుగానే ఉన్నారని తెలిపారు. గ్లోబల్ ఫైనాన్షియల్ లిటరసీ సర్వే ప్రకారం.. కేవలం 24 శాతం కంటే తక్కువ మంది ఆర్థిక అక్షరాస్యులుగా ఉన్నారన్నారు. సైబర్ మోసాలకు గురౌతున్న వారిలో కూడా ఎక్కువ మంది చదువుకున్న వాళ్లే ఉంటున్నారన్నారు. ఆర్థిక అక్షరాస్యత రేటుతో 144 దేశాలలో భారత్ 73వ స్థానంలో ఉందన్నారు. వ్యక్తిగత ఆర్థిక నిర్వహణ, బడ్జెటింగ్, పెట్టుబడి వంటి వివిధ ఆర్థిక నైపుణ్యాలను అర్థం చేసుకోవడం, సమర్థవంతంగా ఉపయోగించడంపై తాము అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ నేపథ్యంలో ఫార్ట్యూన్ అకాడమీ ఆర్థిక అక్షరాస్యతపై షార్ట్ ఫిల్మ్ కాంటెస్ట్‌ను నిర్వహిస్తోందన్నారు. ఇంగ్లీష్ లేదా తెలుగులో రెండు నిమిషాల కంటే తక్కువ వ్యవధిలో ఉండాలన్నారు. తొలి ముగ్గురు విజేతలకు వరుసగా రూ.25వేలు, రూ.15వేలు, రూ.10వేలు చొప్పున, ఆ తర్వాత ఐదుగురికి రూ.1000 చొప్పున కన్సోలేషన్ బహుమతులు ఇస్తామన్నారు. వచ్చే జులై 31 వరకు ఎంట్రీలను స్వీకరిస్తామని తెలిపారు. ఆసక్తి కలిగిన వారు తమ వీడియోలను fortuneacademyhub@gmail.comకు ఇమెయిల్ చేయాలని సూచించారు.

यूनियन बैंक ऑफ इंडिया యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ
నున్న బ్రాంచి : మెయిన్ రోడ్డు, నున్న, విజయవాడ రూరల్.

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, నున్న బ్రాంచి అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు చట్టం నందలి రూలు 8(6) ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సాధారణ ప్రజానీకమునకు ముఖ్యంగా ఋణగ్రహీతలకు / హామీదారులకు నోటీసు ఇచ్చి తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారు దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఛార్జీలు మొ॥నవి తిరిగి రాబట్టుకొనుటకు వారికి హామీగా ఉంచి, నిర్మాణాత్మకంగా స్వాధీనత చేసుకోబడిన స్థిరాస్తులను క్రింద సూచించిన విధముగా ఇ-వేలం ద్వారా బ్యాంకు వారిచే అమ్ముటకు నిర్ణయించడమైనది. దిగువ స్థిరాస్తి **అమ్మకం "ఎక్కడ ఏది ఉన్నదో, అది, ఎలా ఉన్నదో అలా మరియు అక్కడ ఏది ఉంటే అది"** ప్రాతిపదిన దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతలకు మరియు హామీదారుల నుండి రావలసిన **బకాయి మొత్తమును** కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో రాబట్టుకొనేందుకు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, నున్న (14441) శాఖ వారిచే** ఇ-వేలం అమ్మకం ద్వారా **ది. 12-06-2024**న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించడమైనది. **బిడ్లు సమర్పించుటకు ఆఖరుతేది ఈ-ఆక్షన్‌కి ముందు వరకు**

1) ఋణగ్రహీత / హామీదారుల వివరములు : 1) ఎస్.వి.ఆర్. ఇండస్ట్రీస్, ఆర్.ఎస్.నెం. 110/1, గెయిల్ గ్యాస్ కంపెనీ దగ్గర, చొప్పరమెట్ల గ్రామం, ఆగిరిపల్లి, ఏలూరు జిల్లా, ఏపి - 521211. **2) శ్రీ యలవర్తి రవి,** తండ్రి : గాబ్రియేల్, డోర్ నెం. 42-51-17, పాత అజిత్‌సింగ్ నగర్, విజయవాడ - 520015. **3) యలవర్తి వీరమ్మ,** భర్త : యలవర్తి రవి, డోర్ నెం. 42-51-17, పాత అజిత్‌సింగ్ నగర్, విజయవాడ - 520015.
బకాయి మొత్తం : ది. 06-02-2024 నాటికి రూ. 22,16,664.00/- (అక్షరాలా ఇరవై రెండు లక్షల పదహారు వేల ఆరు వందల అరవై నాలుగు రూపాయలు మాత్రమే) ఒప్పందం చేసుకున్న రేటు ప్రకారం ది. 06-02-2024 నుండి తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
ఆస్తి వివరములు : శ్రీ యలవర్తి రవి, తండ్రి : గాబ్రియేల్ గారి పేరిట ఏలూరు జిల్లా, ఆగిరిపల్లి మండలం, చొప్పరమెట్ల గ్రామం, గెయిల్ గ్యాస్ కంపెనీ దగ్గర, ఆర్.ఎస్.నెం. 110/1 వద్ద 968 చ॥గ॥ల నాన్ అప్రూవ్డ్ లేఅవుట్ ఖాళీ భూమి, వ్యవసాయ భూమి మరియు ఇండస్ట్రియల్ ఏరియా. **హద్దులు : తూర్పు :** కే. తిరుపతిరావు గారి ఆస్తి, **పడమర :** డొంక, **దక్షిణం :** యం. ముక్తేశ్వరరావు గారి ఆస్తి, **ఉత్తరం :** ఆర్. సాంబశివరావు గారి ఆస్తి. సేల్ డీడ్ నెం. 2114/2014.

రిజర్వు ధర : రూ. 11,52,000/- ధరావత్తు : రూ. 1,15,200/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం **https://www.ibapi.in మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్ సైట్ : www.unionbankofindia.co.in** నందు చూడగలరు. **అధీకృత అధికారి/ చీఫ్ మేనేజర్ శ్రీమతి రాజేశ్వరి** గారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తులపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు, ఆసక్తిగల బిడ్డర్లు ఆస్తి పరిశీలన కోసం **మొబైల్ నెం. 8355814441 (M), Mail ID : ubin0814440@unionbankofindia.bank** లలో సంప్రదించవచ్చు.

చట్టబద్ధమైన ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూలు 8(6)/ రూలు 9(1) అనుసరించి చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకం నోటీసు
చెల్లించవలసిన బకాయిలను పూర్తిగా చెల్లించని సందర్భంలో పైన తెలిపిన తేదీన ఈ-వేలం అమ్మకం నిర్వహణ గురించి సదరు ఋణం తీసుకున్న ఋణగ్రహీత / సహబాధ్యతగల వారికి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని చట్టం 8(6) రూలు / 9(1) క్రింద దీనిని నోటీసుగా పరిగణించవలెను.

తేది : 27-05-2024 — సం/- అధీకృత అధికారి,
ప్రదేశం : విజయవాడ — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, నున్న (14441) బ్రాంచి

यूनियन बैंक ऑफ इंडिया యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ
భారతీనగర్ బ్రాంచి : డి.నెం. 54-15-9/1, సర్వీసు రోడ్డు, భారతీనగర్, రింగ్‌రోడ్డు, విజయవాడ, కృష్ణా జిల్లా, ఏపి - 520008

NOTICE UNDER SECTION 13 (2) OF ACT 54 OF 2002 FOR ENFORCEMENT OF SECURITY INTEREST

డిమాండ్ నోటీసు

టు : అప్లికెంట్ : 1) శ్రీధర్ మామిడాల, ఫ్లాట్ నెం. ఎఫ్.ఎఫ్-4, 4వ అంతస్తు, శ్రీ లక్ష్మీ బృందావన్, ఎ-బ్లాక్, రమేష్ నిలయం దగ్గర, ప్రసాదంపాడు, విజయవాడ. **2) శ్రీధర్ మామిడాల,** ఫ్లాట్ నెం. 403, పాతూరు టవర్స్, ఇ.ఎస్.ఐ. హాస్పిటల్ రోడ్డు, గుణదల, విజయవాడ - 520008. **3) శ్రీధర్ మామిడాల,** ఫ్లాట్ నెం. టి-4, సుమలత మాన్షన్, ఈనాడు వెనుక, పటమట, విజయవాడ - 520010. **కో-అప్లికెంట్ : 1) మామిడాల ఉష,** ఫ్లాట్ నెం. ఎఫ్.ఎఫ్-4, 4వ అంతస్తు, శ్రీ లక్ష్మీ బృందావన్, ఎ-బ్లాక్, రమేష్ నిలయం దగ్గర, ప్రసాదంపాడు, విజయవాడ. **2) మామిడాల ఉష,** ఫ్లాట్ నెం. 403, పాతూరు టవర్స్, ఇ.ఎస్.ఐ. హాస్పిటల్ రోడ్డు, గుణదల, విజయవాడ - 520008.

నేచర్ ఆఫ్ లిమిట్	మంజూరు మొత్తం	ది. 30-04-2024 నాటికి బకాయి మొత్తము (రూ.)
Housing Loan - 640606650000147	Rs. 25,00,000/-	Rs. 29,98,191.38

ప్రాథమిక హామీ : షెడ్యూల్-ఎ : ఐటమ్ నెం. 1 : విజయవాడ, గుణదల ఎస్.ఆర్.ఓ. అధికార పరిధి, ప్రసాదంపాడు గ్రామ పంచాయితీ లిమిట్స్, విజయవాడ రూరల్, ప్రసాదంపాడు గ్రామం, ఆర్.ఎస్.నెం. 68/14, 68/15, 68/16, 68/17 వద్ద గల ఆస్తి. **హద్దులు : తూర్పు :** కోడి రమేష్ బాబు గారి ఆస్తి, **దక్షిణం :** గుంటూరు మధుసూధనరావు గారి ఆస్తి, **పడమర :** ధనియాల తిరుపతయ్య & ధనియాల రమణయ్య గార్ల ఆస్తి, **ఉత్తరం :** శ్రీలక్ష్మీ రెసిడెన్సీ కి చెందిన ఆస్తి కొంత వరకు మరియు కోడి రమేష్ బాబు గారి ఆస్తి కొంత వరకు. పై సరిహద్దుల మధ్య 1335 చ॥గ॥లు విస్తీర్ణంలోని ఆస్తి నందు 1080 చ॥గ॥లు లేదా 903.92 చ॥మీ॥ ఆస్తి మాత్రమే.
ఐటమ్ నెం. 2 : విజయవాడ, గుణదల ఎస్.ఆర్.ఓ. అధికార పరిధి, ప్రసాదంపాడు గ్రామ పంచాయితీ లిమిట్స్, విజయవాడ రూరల్, ప్రసాదంపాడు గ్రామం, ఆర్.ఎస్.నెం. 68/18 వద్ద భూ యజమానులు మరియు డెవలపర్స్‌కి చెందిన ఉమ్మడి పాత్‌వే. **హద్దులు : తూర్పు :** పంచాయితీ రోడ్డు, **దక్షిణం :** కోడి వెంకట జగన్ మోహన్ రావు గారి ఆస్తి, **పడమర :** ఐటమ్ నెం. 1కి చెందిన ఆస్తి, **ఉత్తరం :** భూపతిరాజు ఉదయ్ కుమారి మరియు ఇతరులకు చెందిన ఆస్తి. పై సరిహద్దుల మధ్య గల 106.75 చ॥గ॥లు. ఐటమ్ నెం. 1 & 2 ఆస్తులు మొత్తం 1186.75 చ॥గ॥లు విస్తీర్ణంలోని అవిభక్త లేదా పేర్కొనబడని ఆస్తి 32 చ॥గ॥లు లేదా 26.70 చ॥మీ॥ల విస్తీర్ణంలోని జాయింట్ వాటా.
షెడ్యూల్-బి : ప్రసాదంపాడు గ్రామం, సమీప డోర్ నెం. 7-10/2 & 3 వద్ద నిర్మించిన 'శ్రీ లక్ష్మీ బృందావన్" అపార్ట్‌మెంట్ నందు ఎ-బ్లాక్ లోని నాల్గవ అంతస్తులోని ప్లింత్ ఏరియా 1076 చ॥అ॥లు, కామన్ ఏరియా 269 చ॥అ॥లు మరియు 80 చ॥అ॥ల కార్ పార్కింగ్ ఏరియాతో నాల్గవ అంతస్తులోని ఫ్లాట్ నెం. ఎఫ్.ఎఫ్-4కి చెందిన నివాస ఫ్లాట్ మరియు దానికి చెందిన అన్ని ఫిక్సర్స్ మరియు ఫిట్టింగ్స్, ఎలక్ట్రికల్ ఫిట్టింగ్స్, సర్వీస్ కనెక్షన్ మరియు దాని సెక్యూరిటీ డిపాజిట్, లెట్రిన్స్, బాత్‌రూమ్స్, వాటర్ ట్యాప్ మరియు అన్ని సౌలభ్య హక్కులతో సహా. **హద్దులు : తూర్పు :** శూన్యాకాశము, **దక్షిణం :** ఫ్లాట్ నెం. ఎఫ్.ఎఫ్-3, **పడమర :** కామన్ కారిడార్, **ఉత్తరం :** శూన్యాకాశము.

అమ్మా / అయ్యా,
విషయం : ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టము ప్రకారము నోటీసు - మీరు మా నుండి పొందిన ఋణ సౌకర్యములకు సంబంధించి - నిరర్థక ఆస్తులుగా వర్గీకరణ.
ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా మీరు **హౌసింగ్ లోన్ క్రింద మా భారతి నగర్ బ్రాంచి** వద్దనున్న మీ ఋణ బకాయిలను / వడ్డీని చెల్లించుటలో విఫలమైనందున మీ **ఖాతాను ది. 30-04-2024 న నిరర్థక ఆస్తిగా (NPA)** వర్గీకరించ బడినది. ఎగువ తెలిపిన తేదిన మీ ఋణ ఖాతాల బకాయిలు మొత్తము పైన తెలుపబడినవి. అనేక మార్లు విన్నపములు చేసినప్పటికీ, మీరు మీ ఖాతాలోని బకాయి మొత్తములను చెల్లించలేదు / మీ ఋణములను చెల్లించలేదు. అందువలన సెక్యూరిటైజేషన్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 యొక్క సెక్షన్ 13 (2) ప్రకారము మీ యొక్క బకాయి మరియు ఋణ పత్రములో అంగీకరించబడిన నియమ నిబంధనలలో ఉన్న ఒప్పందపు రేటు ప్రకారము పైన తెలుపబడిన బకాయి తదుపరి నెలవారి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా ఈ నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసి ఉంటుందని, అట్లు చేయుటలో విఫలమైనచో మీరు మా బ్యాంకుకు హామీ ఇచ్చిన ఆస్తులపై సదరు చట్టం ప్రకారం లభించు ఏవేని లేదా అన్ని హక్కులను ప్రయోగించ వలసి ఉంటుందని తెలియజేయడమైనది.
1) మీరు సదరు బకాయిలను 60 రోజులలోగా తిరిగి చెల్లించుటలో విఫలమైనచో, బ్యాంకు వారు సదరు చట్టం ప్రకారం వారికి సంక్రమించిన అన్ని హక్కులను వినియోగించి హామీ ఇవ్వబడిన ఆస్తుల విక్రయ ధనముతో బకాయిలను పూర్తిగా చెల్లించబడనప్పుడు, మిగిలిన బకాయి సొమ్ము మీ నుండి రాబట్టుకొనుటకు, న్యాయస్థానము / డెట్ రికవరీ ట్రిబ్యునల్ నందు తగు న్యాయపరమైన చర్యలు తీసుకోబడునని తెలియజేయడమైనది.
2) సదరు చట్టం యొక్క సెక్షన్ 13 (13) ప్రకారము ఈ నోటీసు పొందిన అనంతరం మీరు పైన చెప్పబడిన ఆస్తులను సాధారణ వ్యాపార కార్యకలాపాలు తప్ప బ్యాంకు వారి అనుమతి లేకుండా విక్రయించరాదు. మరియు లావాదేవీలు జరుపరాదు సదరు సెక్షన్‌లో నిబంధనలలో ఏ విధమైన అతిక్రమణ జరిగిన తీవ్ర పరిణామాలకు దారి తీస్తుందని గమనించగలరు.
3) SARFAESI చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) ప్రకారము ఋణగ్రహీత తనఖా ఆస్తిని గడువు లోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసి ఉన్నది.

తేది : 02-05-2024 — సం/- ఆథరైజ్డ్ ఆఫీసర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు..

న్యూఢిల్లీ: ఢిల్లీ నుంచి వారణాసి వెళ్తున్న ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు కలకలం సృష్టించింది. మంగళవారం ఉదయం 5.35 గంటలకు ఇండిగో 6ఈ2211 విమానం ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి వారణాసి బయల్దేరాల్సి ఉన్నది. టేకాఫ్‌కు సిద్ధమవుతుండగా బాత్రూమ్‌లో ఓ టిష్యూ పేపర్‌పై బాంబు అని రాసి ఉండటాన్ని సిబ్బంది గుర్తించారు. వెంటనే అప్రమత్తమైన సిబ్బంది ప్రయాణికులను అత్యవసర ద్వారం ద్వారా కిందికి దించేశారు. అనంతరం ఎయిర్‌పోర్టు అధికారులకు సమాచారం అందించారు. రంగంలోకి దిగిన బాంబు స్క్వాడ్ సిబ్బంది విమానాన్ని క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. ప్రయాణికులంతా క్షేమంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఉదయం 5.35 గంటలకు విమానంలో బాంబు ఉందన్న సమాచారం తమకు అందిందని, వెంటనే క్విక్ రియాక్షన్ టీమ్ విమానం వద్దకు చేరుకున్నదని ఢిల్లీ ఫైర్ సర్వీస్ అధికారులు తెలిపారు. ప్రయాణికులను అత్యవసర ద్వారం గుండా కిందికి దించేశామని వెల్లడించారు. విమానాన్ని నిర్మానుష్య ప్రదేశానికి తరలించారని, ఏవియేషన్ సెక్యూరిటీ అధికారులు, బాంబు డిస్పోజల్ టీం క్షుణ్ణంగా తనిఖీచేస్తున్నదని ఎయిర్‌పోర్టు అధికారులు చెప్పారు.

రంజిత్‌సింగ్ హత్య కేసులో డేరా బాబా నిర్దోషి

పంజాబ్-హర్యానా హైకోర్టు తీర్పు

అమృత్‌సర్: డేరా సచ్చా సౌదా చీఫ్ గుర్మీత్ రామ్ రహీమ్ సింగ్ అలియాస్ డేరా బాబా తన మేనేజర్ రంజిత్ సింగ్ హత్య కేసులో నిర్దోషి అని పంజాబ్-హర్యానా హైకోర్టు ప్రకటించింది. డేరా బాబా దగ్గర మేనేజర్‌గా పనిచేసిన రంజిత్ సింగ్ 2002 జూలై 10న హర్యానా రాష్ట్రం కురుక్షేత్ర జిల్లా ఖాన్‌పూర్ కొలియన్ గ్రామంలో దారుణ హత్యకు గురయ్యారు. ఈ కేసులో సమగ్ర దర్యాప్తు జరిపిన సిబిఐ 2007లో ఆరుగురు నిందితులపై చార్జిషీట్ దాఖలు చేసింది. 2021 అక్టోబర్ 1న కింది కోర్టు ఈ కేసులో డేరా బాబాతోపాటు మరో నలుగురిని దోషులుగా నిర్ధారించింది. వీరిని హైకోర్టు నిర్దోషులుగా పేర్కొంటూ, కింది కోర్టు ఇచ్చిన తీర్పును కొట్టివేసింది.

అమరరాజా లాభాల్లో 61% వృద్ధి

హైదరాబాద్ : ఆటోమోటివ్ బ్యాటరీ తయారీదారు అమరరాజా ఎనర్జీ 2024 మార్చితో ముగిసిన త్రైమాసికంలో 61.4 శాతం వృద్ధితో రూ.229.8 కోట్ల నికర లాభాలు సాధించింది. ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.142 కోట్ల లాభాలు నమోదు చేసింది. 2023-24 మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో కంపెనీ రెవెన్యూ 19.5 శాతం పెరిగి రూ.2,908 కోట్లకు చేరింది. 2022-23 ఇదే క్యూ4లో రూ.2,433.2 కోట్ల రెవెన్యూ ఆర్జించింది. చివరి డివిడెండ్ కింద ప్రతీ రూ.1 ముఖ విలువ కలిగిన షేర్‌పై రూ.5.10 లేదా 510 శాతం డివిడెండ్ చెల్లించడానికి ఆ కంపెనీ బోర్డు ఆమోదం తెలిపింది. మంగళవారం బిఎస్ఇలో అమరరాజా ఎనర్జీ షేర్ 2.21 శాతం పెరిగి రూ.1,246.45 వద్ద ముగిసింది.

AMARA RAJA
Gotta be a better way

పాన్, ఆధార్ లింక్‌కు మే 31 గడువు

న్యూఢిల్లీ : ఇప్పటికీ పాన్, ఆధార్ కార్డ్‌ను అనుసంధానం చేసుకోని వారు 2024 మే 31లోపు ప్రక్రియ పూర్తి చేయాలని ఐటి శాఖ మరోమారు తెలిపింది. పాన్ కార్డు ఉన్న ప్రతి వ్యక్తి ఆదాయపు పన్ను చట్టం-1961 ప్రకారం ఆధార్‌తో అనుసంధానం చేసుకోవాలని సూచించింది. ఇప్పటికీ లింక్ చేయని వారి పాన్ నిరుపయోగంగా మారినప్పటికీ.. అలాంటి వారు రూ.1,000 అపరాధ రుసుముతో అనుసంధానం పూర్తి చేసుకోవచ్చని పేర్కొంది.

సెన్సెక్స్‌కు 220 పాయింట్ల నష్టం

ముంబయి : అమ్మకాల ఒత్తిడితో మంగళవారం దేశీయ స్టాక్ మార్కెట్లు నష్టాలు చవి చూశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు ఉన్నప్పటికి రాణించలేకపోయాయి. సెన్సెక్స్ చివరికి 220 పాయింట్ల నష్టంతో 75,170కు జారింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 44.30 పాయింట్లు కోల్పోయి 22,888 వద్ద ముగిసింది. సెన్సెక్స్‌లో పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టెక్ మహీంద్రా, భారతీ ఎయిర్‌టెల్, ఎన్‌టిపిసి, టాటా మోటార్స్ షేర్లు అధికంగా నష్టపోయిన వాటిలో ముందు వరసలో ఉన్నాయి. ఏషియన్ పెయింట్స్, విప్రో, జెఎస్‌డబ్ల్యు స్టీల్, హిందుస్థాన్ యూనిలీవర్, బజాజ్ ఫిన్‌సర్వ్ షేర్లు అధికంగా లాభపడిన వాటిలో టాప్‌లో ఉన్నాయి.

అగ్నిబాణ్ రాకెట్ ప్రయోగం వాయిదా

ప్రజాశక్తి-సూళ్లూరుపేట (తిరుపతి)
శ్రీహరికోట రాకెట్ ప్రయోగ కేంద్రంలో ప్రయివేటు ప్రయోగ వేదికపై నుండి మంగళవారం ఉదయం 5.45 గంటలకు జరగాల్సిన అగ్నిబాణ్ రాకెట్ ప్రయోగాన్ని తాత్కాలికంగా వాయిదా వేశారు. 700 కిలోమీటర్ల ఎత్తులో ఉండే కక్ష్యలోకి 300 కిలోల బరువు కలిగిన ఉపగ్రహాలను తీసుకెళ్లడానికి అగ్నికుల్ కాస్మోస్ సంస్థ వారు ఈ రాకెట్‌ను రూపొందించారు. ఈ ప్రయోగాన్ని ఏప్రిల్ ఏడున జరపాల్సి ఉంది. కానీ.. ప్రయోగానికి 129 సెకండ్ల ముందు సాంకేతిక లోపాన్ని గుర్తించి వాయిదా వేశారు. తిరిగి మంగళవారం జరపాలని నిర్ణయించారు కానీ మళ్లీ సాంకేతిక లోపం రావడంతో ఈ ప్రయోగాన్నీ తాత్కాలికంగా హోల్డ్ చేశారు. ఇస్రో చైర్మన్ సోమనాద్ ప్రయోగాన్ని పర్యవేక్షించడానికి షార్ కు విచ్చేశారు.

बैंक ऑफ महाराष्ट्र Bank of Maharashtra भारत सरकार का उद्यम — एक परिवार एक बैंक
బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర
జెడ్.ఓ. ఇ.నెం.4-3-448 నుండి 460 & 465 నుండి 468, 1వ అంతస్తు, వినూత్న పిట్టీస్ మెజెస్టి, గోపాల్‌బాగ్, బ్యాంక్ స్ట్రీట్ దగ్గర, కోఠి, హైదరాబాద్.

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన

సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు నియమంతో చదవగల సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 (షార్ఫసీ యాక్ట్) క్రింద స్థిరా అసెట్స్ అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.
ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)కు ప్రకటన ఇవ్వడమేమనగా సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తాకట్టుపెట్టిన/ చార్జ్‌చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను, **బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర** (సెక్యూర్డు క్రెడిటార్) యొక్క అధీకృత అధికారిచే **నిర్మాణాత్మకంగాస్వాధీనంలోకి** తీసుకోబడినవి, వాటిని మొత్తం ప్లస్ లెక్కించని వడ్డీ మరియు తదుపరి వడ్డీ & వ్యయాలు & దానిపై ఇతర చార్జీలతో రికవరీ కొరకు **"ఎక్కడ ఏలా ఉన్నది మరియు అక్కడ అలాగే ప్రతిపాదికన" 14.06.2024**న విక్రయించబడును.

క్ర.సం.	రుణగ్రహీత మరియు హామీదారు పేరు	మొత్తం బకాయిలు
	1. మెసర్స్ నార్ర కన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఫ్లాట్ నం.డి1-202, కాంతి శిఖర అపార్టుమెంట్స్, పంజాగుట్ట, హైదరాబాద్-500082. **2) శ్రీ నర్రా శ్రీనివాస్,** డైరెక్టర్ **మెసర్స్ నర్రా కన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్,** ఫ్లాట్ నం.డి1-202, కాంతి శిఖర అపార్టుమెంట్స్, పంజాగుట్ట, హైదరాబాద్-500082. **మరియు: శ్రీ నర్రా శ్రీనివాస్,** 301, 3వ అంతస్తు, శ్రీనిధి టవర్స్, ఎస్‌బిహెచ్ కా-ఆప. హౌసింగ్ సొసైటీ లిమిటెడ్, ఎస్‌బిహెచ్ కాలనీ, శ్రీనగర్ కాలనీ, యెల్లారెడ్డిగూడ, హైదరాబాద్-500073. **3) శ్రీమతి నర్రా అనిత,** డైరెక్టర్ **మెసర్స్ నర్రా కన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్,** ఫ్లాట్ నం.డి1-202, కాంతి శిఖర అపార్టుమెంట్స్, పంజాగుట్ట, హైదరాబాద్-500082. **మరియు: శ్రీ నర్రా అనిత,** 301, 3వ అంతస్తు, శ్రీనిధి టవర్స్, ఎస్‌బిహెచ్ కా-ఆప. హౌసింగ్ సొసైటీ లిమిటెడ్, ఎస్‌బిహెచ్ కాలనీ, శ్రీనగర్ కాలనీ, యెల్లారెడ్డిగూడ, హైదరాబాద్-500073. **4) నర్రా శ్రీనివాస్,** హామీదారు, 301, 3వ అంతస్తు, శ్రీనిధి టవర్స్, ఎస్‌బిహెచ్ కా-ఆప. హౌసింగ్ సొసైటీ లిమిటెడ్, ఎస్‌బిహెచ్ కాలనీ, శ్రీనగర్ కాలనీ, యెల్లారెడ్డిగూడ, హైదరాబాద్-500073. **5) శ్రీమతి నర్రా అనిత, భర్త శ్రీ నర్రా శ్రీనివాస్,** హామీదారు, 301, 3వ అంతస్తు, శ్రీనిధి టవర్స్, ఎస్‌బిహెచ్ కా-ఆప. హౌసింగ్ సొసైటీ లిమిటెడ్, ఎస్‌బిహెచ్ కాలనీ, శ్రీనగర్ కాలనీ, యెల్లారెడ్డిగూడ, హైదరాబాద్-500073. **6) శ్రీ ఎం. శ్రీధర్,** హామీదారు, ఫ్లాట్ నం.204, పూజా రెసిడెన్సీ, బొల్లారం రోడ్, చైతన్య కాలేజి దగ్గర, శేరిలింగంపల్లి, మియాపూర్, హైదరాబాద్-500029. **7) శ్రీమతి పెద్ది విజయలక్ష్మి,** హామీదారు, **భర్త కీ॥శే॥ శ్రీ పెద్ద సత్య ప్రసాద్,** ఇ.నం.1-14, వీరంక లాకులు, గుర్రాల లంక, పామిడిముక్కల, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆం.ప్ర.-521250.	**రూ.6,45,93,181/- (రూపాయలు ఆరు కోట్ల నలభై ఐదు లక్షల తొంభై మూడు వేల నూటా ఎనభై ఒకటి మాత్రమే)** ప్లస్ లెక్కించని వడ్డీ& తదుపరి వడ్డీ ప్లస్ వ్యయాలు& ఇతర చార్జీలు.

స్థిరాస్తి వివరణ: 1) గణపతి సచ్చినాదం దాత టెంపుల్ వెనుక, ఎస్.జి.ఎస్.నగర్, గండిగుంట గ్రామం, వుయ్యూరు మండలం, కృష్ణా జిల్లా వద్ద డోర్ నం.6-52దగ్గర **శ్రీ ఎన్. శ్రీనివాస్**చేత స్వంతమైన ఆర్.ఎస్.నం.946/4 వద్ద ప్లాట్ నం.1లోని 402.2చ.గ.ల విస్తీర్ణంతో ఖాళీ ప్లాటు యొక్క మొత్తం భాగం మరియు **సరిహద్దులు: ఉత్తరం:** 33అ.ల రోడ్డు, **దక్షిణం:** ప్లాట్ నం.2, **తూర్పు:** 33అ.ల రోడ్డు మరియు **పడమర:** శ్రీ ఎం. విశ్వేశ్వర రావు ఆస్తి.
రిజర్వు ధర: రూ.70,00,000/- — **ధరావత్తు (ఈఎండి): రూ.7,00,000/-**

స్థిరాస్తి వివరణ: 2) గండిగుంట గ్రామం, వుయ్యూరు మండలం, కృష్ణా జిల్లా వద్ద **శ్రీ ఎన్. శ్రీనివాస్** చే స్వంతమైన ఆర్.ఎస్.నం.146/6 వద్ద 277.60చ.గ.ల విస్తీర్ణంతో (రిజిస్టర్డు సేల్ డీడ్ నం.3403/2011) ఖాళీ ఇంటి సైటు యొక్క మొత్తం భాగం. మరియు **సరిహద్దులు: ఉత్తరం:** ఎం. సంధ్యారాణికు చెందిన ల్యాండ్, **దక్షిణం:** మహ్మద్ గాలిద్‌కు చెందిన సైటు, **తూర్పు:** నడుచుట కొరకు 5అ.ల ఉమ్మడి రోడ్డు, **పడమర:** డి. శ్రీహరికు చెందిన ల్యాండ్.
రిజర్వు ధర: రూ.55,00,000/- — **ధరావత్తు (ఈఎండి): రూ.5,50,000/-**

అమ్మకపు వివరణాత్మక నియమ నిబంధనల కొరకు సెక్యూర్డు క్రెడిటార్ వెబ్‌సైట్: **http://www.bankofMaharashtra.in** లో కల్పించిన లింక్‌ను చూడండి.

ప్రదేశం: హైదరాబాద్, తేది:28-05-2024, — **సం/- అధీకృత అధికారి& చీఫ్ మేనేజర్, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర**

కేరళలో భారీ వర్షాలకు ఆరుగురి మృతి

తిరువనంతపురం : కేరళను భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. దక్షిణ తమిళనాడులో ఏర్పడిన తుపాను కారణంగా కేరళవ్యాప్తంగా సోమవారం రాత్రి నుంచి ప్రారంభమైన వర్షాలు మంగళవారం కూడా కొనసాగాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఆరుగురు మరణించారు. తిరువనంతపురం ముతలాపొజి హార్బర్ ప్రాంతంలో ఒక పడవ బోల్తా పడటంతో అంచుతెంగుకు చెందిన మత్స్యకారుడు అబ్రహం (60) మరణించాడు. ఇడుక్కిలోని మరయూర్ సమీపంలో పాంబార్‌కు చెందిన 57 ఏళ్ల రాజన్ చేపలు పట్టుకుంటున్న సమయంలో నదిలో పడి మరణించాడు. తిరువనంతపురంలోని అరువిక్కరకు చెందిన 56 ఏళ్ల అశోక్, కన్నూరుకు చెందిన 14 ఏళ్ల సినాన్, పెరుంబవూరులో 10వ తరగతి విద్యార్థి ఎల్విన్ నదిలోని మునిగి చనిపోయారు. మావేలికరకు చెందిన 31 ఏళ్ల అరవింద్ కొబ్బరి చెట్టు మీద పడి మరణించాడు. భారీ వర్షాల కారణంగా కొచ్చిలో అనేక లోతట్టు ప్రాంతాలు ముంపునకు గురయ్యాయి. భరణంగానం వద్ద కొండచరియలు విరిగిపడి ఏడు ఇళ్లు ధ్వంసమయ్యాయి. అనేక పర్యాటక ప్రాంతాలను అధికారులు మూసివేశారు.

కవిత పిటిషన్లపై తీర్పు రిజర్వు

- ఢిల్లీ హైకోర్టులో ముగిసిన వాదనలు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఢిల్లీ లిక్కర్ కేసులో బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత పిటిషన్‌పై ఇరువురి వాదనలు ముగియడంతో ఢిల్లీ హైకోర్టు తీర్పును రిజర్వు చేసింది. కవిత సాక్షులను బెదిరించారని, కీలక ఆధారాలను చెరిపేశారని ఢిల్లీ హైకోర్టు ముందు దర్యాప్తు సంస్థలు సిబిఐ, ఇడి వాదనలు వినిపించాయి. లిక్కర్ కేసులో ఇడి, సిబిఐ కేసుల్లో బెయిల్ మంజూరు, అలాగే ట్రయల్ కోర్టు కవిత అరెస్టుకు సిబిఐకి అనుమతి, కస్టడీ ఇవ్వడాన్ని సవాల్ చేస్తూ కవిత ఢిల్లీ హైకోర్టులో వేర్వేరు పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై సోమవారం కవిత తరపున వాదనలు విన్న జస్టిస్ స్వర్ణకాంత శర్మ ఏకసభ్య ధర్మాసనం.. మంగళవారం ఇడి, సిబిఐ వాదనలను విన్నది. అనంతరం తీర్పును రిజర్వు ధర్మాసనం రిజర్వు చేసింది.

బిభవ్ కుమార్‌కు మూడు రోజుల కస్టడీ

న్యూఢిల్లీ : ఆప్ ఎంపి స్వాతి మాలివాల్‌పై వేధింపుల కేసులో బిభవ్‌కుమార్‌కు ఢిల్లీలోని కోర్టు మంగళవారం మూడు రోజుల పోలీస్ కస్టడీ విధించింది. ఈ నెల 13న ఢిల్లీ ముఖ్యమంత్రి నివాసంలో జరిగిన ఈ దాడిలో కేజ్రీవాల్ వ్యక్తిగత కార్యదర్శి బిభవ్‌కుమార్ ప్రధాన నిందితుడిగా ఉన్న విషయం తెలిసిందే. సోమవారం ఆయన బెయిల్ పిటీషన్‌ను సెషన్స్ కోర్టు తిరస్కరించింది. ఈ కేసులో ఈ నెల 16న ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. 18న బిభవ్‌కుమార్‌ను పోలీసులు అరెస్టు చేశారు. అదే రోజు ఆయనకు ఐదు రోజుల కస్టడీ విధించారు. గత శుక్రవారం మళ్లీ నాలుగు రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించారు. మంగళవారం ఈ కస్టడీ ముగియడంతో కోర్టులో హాజరుపర్చారు. పోలీసులు కస్టడీ కోసం విజ్ఞప్తి చేయగా, కోర్టు మూడు రోజుల కస్టడీ మంజూరు చేసింది.

రాజ్‌కోట్ గేమ్ జోన్ ప్రమాదం

- మరో అరెస్టు

అహ్మదాబాద్ : రాజ్‌కోట్ గేమ్ జోన్ ప్రమాదం కేసులో మంగళవారం మరొక వ్యక్తిని గుజరాత్ పోలీసులు అరెస్టు చేశారు. టిఆర్‌పి గేమ్ జోన్ నిర్వహిస్తున్న ధవల్ కార్పొరేషన్‌కు చెందిన ఐదుగురు పార్టనర్లలో ఒకరైన ధవల్ ధక్కర్‌ను రాజస్థాన్‌లోని అబు రోడ్‌లో అరెస్టు చేసినట్లు బనస్కాంత జిల్లా ఎస్‌పి అక్షయ్ రాజ్ మక్వానా మీడియాకు తెలిపారు. దీంతో ఈ ప్రమాదంలో ఇప్పటి వరకూ నలుగుర్ని అరెస్టు చేశారు. ఇప్పటికే ఈ కేసులో ఇద్దరు పార్టనర్లు యువరాజ్‌సింగ్ సోలంకి, రాహుల్ రాథోడ్, గేమ్ జోన్ మేనేజర్ నితిన్ జైన్‌లను పోలీసులు అరెస్టు చేశారు. వీరికి సోమవారం రాజ్‌కోట్‌లోని ఒక కోర్టు 14 రోజుల పోలీస్ కస్టడీ విధించింది. ఈ నెల 25న గేమ్‌జోన్‌లో జరిగిన ప్రమాదం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది.

రేమాల్‌తో బెంగాల్ అతలాకుతలం
రంగంలోకి రెడ్ వాలంటీర్లు

- ముమ్మరంగా సహాయ కార్యక్రమాలు

కోల్‌కతా : రేమాల్‌తో అతలాకుతలమైన పశ్చిమ బెంగాల్‌లో రెడ్ వాలంటీర్లు రంగంలోకి దిగారు. సహాయక, పునరావాస కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. కోవిడ్ మహమ్మారి, లాక్‌డౌన్ సమయంలో సహాయక కార్యక్రమాల్లో పాల్గొన్న రెడ్ వాలంటీర్లు ప్రస్తుత తుపాను సమయంలోనూ తమదైన శైలిలో సేవలందిస్తున్నారు. ప్రజలను కాపాడుతున్నారు. తమ ట్రేడ్ మార్క్ రెడ్ టీ షర్టులు ధరించి బైకులు, సైకిళ్లపై ప్రయాణిస్తూ సహాయక చర్యలు చేపట్టేందుకు ప్రభావిత ప్రాంతాలకు చేరుకుంటున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో ఎన్నికలు హోరాహోరీగా జరుగుతున్నప్పటికీ, రెడ్ వాలంటీర్లు తుపాను బాధితులను రక్షించడానికి ప్రాధాన్యత ఇస్తున్నారు. రెడ్ వాలంటీర్లల్లో ప్రస్తుత లోక్‌సభ ఎన్నికల్లో సిపిఎం నుంచి పోటీచేస్తున్న యువ అభ్యర్థులు కూడా ఉండటం విశేషం. డైమండ్ హార్బర్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న ప్రతీకూర్ రెహ్మాన్, మధురాపూర్ స్థానం నుంచి పోటీ చేస్తున్న శరత్‌చంద్ర హల్దార్ తదితరులు సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. కోల్‌కతాలో మెటియాబురుజ్ ప్రాంతంలోని బాధితులను సహాయక కేంద్రాలకు తీసుకెళ్లడంలో రెడ్ వాలంటీర్లు కీలక పాత్ర పోషించారు. బషీర్‌హాట్ ప్రాంతంలో సిపిఎం అభ్యర్థి నిరపద సర్దార్ రెడ్ వాలంటీర్ల బృందంతో కలిసి తాగునీటి ఏర్పాట్లు చేస్తున్నారు. నీటిలో మునిగిపోయిన గ్రామాల్లో బావులను బాగు చేయించే ప్రయత్నం చేస్తున్నారు. సుందర్‌బన్స్‌లోని రైదిఘి ప్రాంతంలో వామపక్ష నాయకులు కాంతి గంగూలీ సహాయక చర్యలకు నాయకత్వం వహిస్తున్నారు. తూర్పు మేదినీపూర్ జిల్లా, నందిగ్రామ్, ఇతర తీర ప్రాంతాల్లో సురక్షితమైన తాగునీటి కొరత సమస్య ఎక్కువగా ఉంది. దీనిని తీర్చడానికి రెడ్‌వాలంటీర్లు నడుం బిగిస్తున్నారు. కోవిడ్-19 కాలంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహాయక, ఆరోగ్య సంరక్షణ కార్యక్రమాలతో కొట్టుమిట్టాడుతున్న సమయంలో సుమారు ఎనిమిది వేల మంది వామపక్ష భావాలు గల విద్యార్థులు, యువతతో రెడ్ వాలంటీర్ల బృందం ఏర్పడింది.

బెంగాల్‌లో ఆరుగురు మృతి : 15 వేలకు పైగా ఇళ్ల ధ్వంసం

రేమాల్ తుపాను బెంగాల్‌లో అతలాకుతలం సృష్టించింది. ఆరుగురు మరణించారు, 15 వేలకు పైగా ఇళ్లు ధ్వంసమయ్యాయని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇందులో వెయ్యి ఇళ్లు పూర్తిగా ధ్వంసం కాగా, మిగిలిన ఇళ్లు పాక్షికంగా ధ్వంసమయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా 2,400 చెట్లు నేలకూలాయి. దీంతో అనేక ప్రాంతాల్లో రోడ్డు రవాణా స్తంభించింది. దాదాపు 337 విద్యుత్ స్తంభాలు నేలమట్టం కావడంతో పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. తుపానుకు కక్‌ద్వీప్, నమ్‌ఖానా సాగర్ దీవులు, డైమండ్ హార్బర్, ఫ్రేజర్‌గంజ్, బక్ఖలి, హింగల్‌గంజ్, మందర్మణి ప్రాంతాలు ఎక్కువగా ప్రభావితమయ్యాయి. సుందర్‌బన్స్‌లోని సుమారు 410 ప్రాంతాల్లో నది కట్టలు తెగిపోవడంతో జనావాస భూములు, పంట భూములు ముంపునకు గురయ్యాయి.

అస్సాంలో విద్యార్థి మృతి

- పలువురికి తీవ్రగాయాలు

డిస్పూర్, గౌహతి : రేమాల్ తుపాను ప్రభావంతో అస్సాంలో మంగళవారం ఒక వ్యక్తి మృతి చెందగా, అనేకమంది గాయపడ్డారు. రాష్ట్రంలో మంగళవారం బలమైన గాలులతో కూడిన భారీ వర్షాలు కురిశాయి. మోరిగావ్ జిల్లాలో డిఫలోకోరి వద్ద రోడ్డుపై ప్రయాణిస్తున్న ఆటోపై చెట్టు పడిపోవడంతో 17 ఏళ్ల కాలేజీ విద్యార్థి కౌశిక్ బోర్డోలోయ్ అక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ఆటోలో ఉన్న మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. సోనిత్‌పూర్ జిల్లాలో డేకియాజులిలో స్కూల్ బస్సుపై చెట్టు పడిపోవడంతో అందులో ఉన్న 12 మంది చిన్నారులు గాయపడ్డారు. వీరిని చికిత్స కోసం స్థానిక ఆసుపత్రిలో చేర్చారు. రాజధాని డిస్పూర్, గౌహతి పట్టణాలతో సహా అస్సాం వ్యాప్తంగా పలుచోట్ల చెట్లు నేలకూలినట్లు అధికారులు తెలిపారు. దిగువ అస్సాంలో విద్యుత్ స్తంభాలు పడిపోవడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడిందని, వివిధ ప్రాంతాల్లో నీరు నిలిచిందని అధికారులు చెప్పారు. కామరూప్ (మెట్రో), ధుబ్రి, గోల్‌పరా, కామ్‌రూప్, మోరిగావ్, నాగావ్, సోనిత్‌పూర్, డిమా హసావో జిల్లాలు ఎక్కువగా ప్రభావితమయ్యాయని తెలిపారు. అనేక రోడ్డు మార్గాలను మూసివేశారు. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకూ మోరిగావ్, నాగావ్, డిమా హసావో జిల్లాల్లో పాఠశాలలు, ఇతర విద్యా సంస్థలు మూసివేశారు. ఫెర్రీ సర్వీసులు రద్దు చేయడంతో అనేక బోట్లు, ఫెర్రీలు బ్రహ్మపుత్ర నది ఒడ్డున నిలిచిపోయాయి. గౌహతి, జోర్హాట్, తేజ్‌పూర్, మోరిగావ్, ధుబ్రి, గోల్‌పరా, దక్షిణ సల్మారా, బార్‌పేట్, కచార్, కరీంగంజ్ జిల్లాల్లో ఫెర్రీ సర్వీసులు నిలిచిపోయాయి. 'పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తున్నాం. ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో తప్ప బయటకు రావొద్దు' అని ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ విజ్ఞప్తి చేశారు. పరిస్థితులను ఎదుర్కోవడానికి ఎన్‌డిఆర్‌ఎఫ్, ఎస్‌డిఆర్‌ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉన్నాయని అధికారులు తెలిపారు.

పాట్నా యూనివర్శిటీలో మూక దాడి

- విద్యార్థి మృతి

పాట్నా : బీహార్‌లోని పాట్నా యూనివర్శిటీ లా కాలేజీ ప్రాంగణంలో జరిగిన మూక దాడిలో ఒక విద్యార్థి ప్రాణాలు కోల్పోయాడు. సోమవారం మధ్యాహ్నం 1:30 గంటలకు 10 మందికిపైగా గుర్తుతెలియని వ్యక్తులు హాకీ స్టిక్‌లు, కర్రలు, ఇనుప రాడ్లు, ఇటుకలతో దాడి చేయడంతో విద్యార్థి అక్కడికక్కడే మరణించాడు. మృతుడ్ని బిఎన్ కాలేజీలో ఇంగ్లీష్ ఒకేషనల్ కోర్సు చదువుతున్న అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థి హర్ష్ రాజ్ (22)గా గుర్తించారు. ఇతడిది వైశాలి జిల్లా కాగా, పాట్నాలోని బోరింగ్ కెనాల్ రోడ్ ప్రాంతంలో అద్దె ఇంట్లో ఉండి చదువుకుంటున్నాడు. పరీక్షలు రాసి బయటకు వచ్చిన వెంటనే హర్ష్‌రాజ్‌పై లా కాలేజీ ప్రాంగణంలోని ఆడిటోరియం సమీపంలో ఈ మూక దాడి జరిగింది. తీవ్ర గాయాలపాలైన అతన్ని పాట్నా మెడికల్ కాలేజీ అండ్ హాస్పటల్‌కు తీసుకెళ్లగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు చెప్పారు. ఈ ఏడాది చివరల్లో జరగనున్న పాట్నా యూనివర్శిటీ స్టూడెంట్స్ యూనియన్ ఎన్నికల్లో పోటీ చేయాలని హర్ష్‌రాజ్ నిర్ణయం తీసుకోవడమే, ఆయన హత్యకు కారణమని బంధువులు, స్నేహితులు వెల్లడించారు. సోషల్ మీడియాలో చురుగ్గా ఉండే హర్ష్‌రాజ్ కరోనా సమయంలో చాలా మందికి సహాయం చేశాడు. లోక్ నాయక్ యువ పరిషత్ అనే ఒక సంస్థను కూడా నడుపుతున్నాడు. జర్నలిస్టుగా పనిచేస్తున్న హర్ష్‌రాజ్ తండ్రి అజిత్‌కుమార్ ఫిర్యాదు మేరకు సుల్తాన్‌గంజ్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. సుమారు 12 మందిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.

అన్ని పరీక్షలనూ రద్దు చేసిన విసి

మూకదాడిలో విద్యార్థి మృతి చెందడంపై పాట్నా యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ కెసి సిన్హా దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధ్యులను గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసుల్ని కోరారు. అలాగే, తదుపరి ఉత్తర్వులు జారీ చేసే వరకూ ప్రస్తుతం జరుగుతున్న పరీక్షలన్నింటినీ రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కేసులో ఇప్పటి వరకూ ఎవర్నీ అరెస్టు చేయలేదని, క్యాంపస్‌లోని సిసిటివి ఫుటేజీని పరిశీలించి నిందితుల్ని గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నామని పోలీసులు తెలిపారు.

ఉమర్ ఖలీద్‌కు బెయిల్ తిరస్కృతి

న్యూఢిల్లీ : జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్శిటీ (జెఎన్‌యు) మాజీ స్కాలర్ ఉమర్ ఖలీద్ బెయిల్ పిటిషన్‌ను ఢిల్లీ కోర్టు మంగళవారం తిరస్కరించింది. 2020లో ఈశాన్య ఢిల్లీలో జరిగిన అల్లర్లలో కుట్ర కేసులో ఖలీద్‌ను ఆ ఏడాది సెప్టెంబరులో అరెస్టు చేశారు. ఖలీద్ బెయిల్ పిటిషన్‌ను అదనపు సెషన్స్ న్యాయమూర్తి సమీర్ బాజ్‌పాయ్ తోసిపుచ్చారు. అయితే ఆ ఉత్తర్వుల వివరాలు ఇంకా అందాల్సి వుంది. 23చోట్ల నిరసనలకు ఖలీద్ కుట్ర పన్నాడని, ఫలితంగా అవన్నీ ఢిల్లీలో అల్లర్లకు దారి తీశాయని పేర్కొంటూ యుఎపిఎ కింద ఆయనను అరెస్టు చేశారు. తొలిసారిగా 2022 మార్చిలో మొదటిసారిగా ఖలీద్‌కు విచారణా కోర్టు బెయిల్ తిరస్కరించింది. దాంతో ఆయన ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. అక్కడా ఆయనకు ఉపశమనం లభించలేదు. తిరిగి 2023 మేలో బెయిల్ కోసం సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా, 14సార్లు వాయిదా పడింది. దాంతో ఖలీద్ తరపు న్యాయవాది కపిల్ సిబల్ తమ బెయిల్ పిటిషన్ ఉపసంహరించుకుంటున్నట్లు కోర్టుకు తెలియజేశారు. తిరిగి ఈ ఏడాది ఫిబ్రవరి 14న మరోసారి విచారణా కోర్టును నిందితుడు ఆశ్రయించారు. జాప్యం జరిగిన కారణంగా, ఈ కేసులో ఇతర నిందితులతో సమానంగా తనకు రెగ్యులర్ బెయిల్ ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కేసులోని మిగిలిన నిందితులు ముగ్గురికీ గతంలోనే ఢిల్లీ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది.

జార్ఖండ్‌లో సిపిఎం విస్తృత ప్రచారం

రాజ్‌మహల్ : జార్ఖండ్‌లో సిపిఎం అభ్యర్థి గోపిన్ సొరేన్‌కు మద్దతుగా ఆ పార్టీ విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తోంది. సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు రామచంద్రడోమ్, జార్ఖండ్ రాష్ట్ర కార్యదర్శి ప్రకాష్ విప్లవ్, రాంపరీ తదితరులు నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన బహిరంగ సభల్లోనూ, ర్యాలీల్లోనూ పాల్గొన్నారు.

సొరేన్ బెయిల్ పిటిషన్‌పై సమాధానం ఇవ్వండి

- ఇడికి జార్ఖండ్ హైకోర్టు ఆదేశం

రాంచి : జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సొరెన్ పెట్టుకున్న బెయిల్ పిటిషన్‌పై సమాధానం ఇవ్వాల్సిందిగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి)ని జార్ఖండ్ హైకోర్టు మంగళవారం ఆదేశించింది. భూ కుంభకోణానికి సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో జనవరి 31న సొరేన్‌ను ఇడి అరెస్టు చేసింది. తన బెయిల్ పిటిషన్‌పై త్వరగా విచారణ జరపాలని కోరుతూ సోమవారం హైకోర్టులో సొరేన్ పిటిషన్ వేశారు. సొరెన్ తరపు వాదనలు వినిపిస్తూ సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్, రాజకీయ కుట్రకు జెఎంఎం నేత బలయ్యారని విమర్శించారు. దీంతో సొరేన్ అభ్యర్థనపై సమాధానం చెప్పాల్సిందిగా కోర్టు, ఇడిని ఆదేశించింది. తదుపరి విచారణా తేదీని జూన్ 10గా నిర్ణయించింది.

చొరబాట్లతో సంతాల్ పరగణాల్లో గిరిజన జనాభా తగ్గుతోంది : మోడీ

డుంకా (జార్ఖండ్) : చొరబాట్లతో జార్ఖండ్‌లోని సంతాల్ పరగణాల్లో గిరిజన జనాభా తగ్గుతోందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆరోపించారు. డుంకాలో మంగళవారం నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడుతూ జార్ఖండ్‌లోని జెఎంఎం నేతృత్వంలోని ప్రభుత్వం చొరబాట్లను ప్రోత్సహిస్తోందన్నారు. చొరబాటుదారులు గిరిజనుల భూములను లాక్కొని, మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. జెఎంఎం ప్రభుత్వం మత రాజకీయాలకు పాల్పడుతోందని, దేశంలో బ్రిటీష్ కాలం నుంచి ఆదివారం సెలవుదినంగా పాటిస్తున్నా.. జార్ఖండ్‌లో ఒక జిల్లాలో దానిని శుక్రవారంగా మార్చారని అన్నారు. రాష్ట్రప్రభుత్వం అవినీతికి పాల్పడుతోందని, రాష్ట్రం 'నోట్ల గుట్టల'కు ప్రసిద్ధి చెందిందని చెప్పారు.

ప్రజాసమస్యలపై మాట్లాడండి : మోడీ వ్యాఖ్యలపై కల్పనా సొరేన్

భారతదేశం ఏ ఒక్కరికో చెందినది కాదని, ప్రతి ఒక్క భారతీయుడిదీ అని జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సొరేన్ భార్య కల్పనా సొరేన్ అన్నారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా పకుర్‌లో ఆమె విలేకర్లతో మాట్లాడారు. తాము స్థానికుల హక్కులను కాపాడటం గురించి మాట్లాడుతున్నామని, ప్రధాని కులం, మతం గురించి మాట్లాడుతున్నారని చెప్పారు. ప్రజలు ఎదుర్కొనే సమస్యలపై మాట్లాడాలని ఆమె సూచించారు.

ఇజ్రాయిల్‌పై వెల్లువెత్తుతున్న ఆగ్రహావేశాలు

జెరూసలెం : గత ఏడు మాసాలుగా ఒక చోటు నుంచి మరో చోటుకు మారుతూ వస్తున్న పాలస్తీనా నిర్వాసితులపై ఆదివారం జరిగిన బాంబు దాడిపై అంతర్జాతీయంగా తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. గాజాపై దాడులను తక్షణమే నిలిపివేయాలని, అంతర్జాతీయ మానవతా సాయం అందేందుకు వీలుగా గాజా సరిహద్దులను తెరవాలని అంతర్జాతీయ న్యాయస్థానం (ఐసిజె) ఇచ్చిన ఆదేశాలను బేఖాతరు చేస్తూ రఫాపై ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహు దాడులను మరింత తీవ్రతరం చేశారు. పశ్చిమ రఫాలోని తెల్ అల్ సుల్తాన్ ప్రాంతంలో ఐరాస ఆధ్వర్యంలోని శరణార్థి సహాయక శిబిరం (యుఎన్‌ఆర్‌డబ్ల్యుఎ)పై బాంబుల వర్షం కురిపించడంతో మహిళలు, పిల్లలతో సహా 45 మంది సజీవ దహనమయ్యారు. ఇది విషాదకరమైన పొరపాటు అని నెతన్యాహు చెప్పారు. రఫాపై మిలటరీ ఆపరేషన్ మొదలైన తర్వాత తాజాగా ఆదివారం రాత్రి జరిగిన ఈ ఘటనపై పాలస్తీనా ఆరోగ్య మంత్రిత్వ శాఖ స్పందించింది. "సంఘటనా స్థలం నుండి ఏ మాత్రమూ గుర్తించడానికి వీల్లేని విధంగా ఉన్నాయి. పిల్లల శరీరాలైతే ఛిద్రమైపోయాయి. ఫ్రాన్స్ ఈ ఘటనపై తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది. తక్షణమే ఈ కార్యకలాపాలు నిలిపివేయాలని కోరింది. రఫాలో ఇక ఎక్కడా పాలస్తీనియన్లకు సురక్షితమైన ప్రదేశం అంటూ లేకుండా పోయిందని అధ్యక్షుడు ఎమ్మాన్యుయెల్ మాక్రాన్ అన్నారు. అంతర్జాతీయ చట్టాన్ని గౌరవిస్తూ తక్షణమే కాల్పుల విరమణ అమలు చేయాలని కోరారు. ఇటలీ రక్షణ మంత్రి గైడో క్రాసెటో స్పందిస్తూ, ఇజ్రాయిల్ విద్వేషాన్ని వ్యాప్తి చేస్తోందన్నారు.

ఇజ్రాయిల్ దాడి అనంతరం బీతావహంగా మారిన రఫా నగరం

46మంది పాలస్తీనియన్ల మృతి

సెంట్రల్ రఫాకు ఇజ్రాయిల్ యుద్ధ ట్యాంకులు

గత 24 గంటల్లో గాజావ్యాప్తంగా జరిగిన దాడుల్లో 46మంది పాలస్తీనియన్లు మరణించారు. 110మంది గాయపడ్డారు. ఇజ్రాయిల్ దాడుల కారణంగా రఫాలో మిగిలిన రెండు ఆస్పత్రుల్లో ఒకటైన కువైట్ ఆస్పత్రిని మూసివేశారు. పశ్చిమ రఫాలో మారణహోమం సృష్టిస్తున్న ఇజ్రాయిల్ మంగళవారం సెంట్రల్ రఫాకు తన యుద్ధ ట్యాంకులను భారీగా తరలించింది. అల్ అవద్ మసీదు, ఆ చుట్టు పక్కల ప్రాంతాల్లో ఇజ్రాయిల్ సైన్యం మోహరించింది. ఇజ్రాయిల్ గూఢచారి సంస్థ మొసాద్ మాజీ చీఫ్ యోసి కోహెన్ ఐసిసి చీఫ్ ప్రాసిక్యూటర్‌ను బెదిరించారుఉ. నెతన్యాహును యుద్ధ నేరస్థుడిగా ప్రకటించి, అరెస్టు వారెంట్ జారీ చేయాలని గత వారం ఐసిసి చీఫ్ ప్రాసిక్యూటర్ కోరిన సంగతి తెలిసిందే. అప్పటినుండి ఆయనను మొసాద్ వెంటాడుతోంది.ఇప్పటివరకు 36,096మంది పాలస్తీనియన్లు మరణించగా, 81,136మంది గాయపడ్డారు. గాజాలో కీలకమైన మానవతా సాయం అందకపోవడం పట్ల జపాన్ తీవ్రంగా ఆందోళన చెందుతోందని ఆ దేశ విదేశాంగ మంత్రి యోకో కామికవా తెలిపారు. అంతర్జాతీయ న్యాయస్థానం జారీ చేసిన ఆందోళనలను తక్షణమే అమలు చేయాల్సిందిగా ఆయన కోరారు. సోమవారం ఇజ్రాయిల్ విదేశాంగ మంత్రితో ఫోన్‌లో మాట్లాడిన ఆయన జపాన్ వైఖరిని స్పష్టం చేశారు.

పాలస్తీనాకు గుర్తింపు

మూడు దేశాల కేబినెట్లు లాంఛనపూర్వకంగా ఆమోదం

పాలస్తీనాను పూర్తి స్థాయి దేశంగా గుర్తిస్తున్నట్లు మూడు యూరపు దేశాలు (స్పెయిన్, నార్వే, ఐర్లండ్) గత వారం చేసిన ప్రకటనకు సంబంధిత మంత్రివర్గాలు లాంఛన పూర్వకంగా ఆమోదం తెలిపాయి. దీంతో అ ప్రకటన కార్యరూపం దాల్చింది. .ఐర్లండ్ కేబినెట్ కూడా పాలస్తీనా దేశాన్ని గుర్తిస్తూ ఆమోద ముద్ర వేసింది. డబ్లిన్‌లో పాలస్తీనా పతాకాన్ని ఎగురవేశారు. పాలస్తీనా దేశాన్ని గుర్తించాలనే దేశాల్లో నార్వే కూడా వుందని,ఇప్పటికి 30ఏళ్లకు పైగా ఇదే వైఖరిని కొనసాగిస్తూ వచ్చామని విదేశాంగ మంత్రి ఎస్పెన్ బర్త్ చెప్పారు. నార్వే, పాలస్తీనా సంబంధాల్లో ఇదొక మైలురాయని వ్యాఖ్యానించారు.

తక్షణమే కాకపోయినా తాము కూడా ఈ దిశగా చర్యలు తీసుకుంటామని మాల్టా, స్లొవేనియాలు పేర్కొన్నాయి. ఇప్పటివరకు పాలస్తీనాను 144 దేశాలు గుర్తించాయి.

కేజ్రీవాల్ బెయిల్ పై అత్యవసర విచారణకు నో

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ బెయిల్ పొడిగింపుపై అత్యవసర విచారణకు సుప్రీంకోర్టు నిరాకరించింది. తనకు మరో వారం రోజుల పాటు మధ్యంతర బెయిల్ గడువు పొడిగించాలని కేజ్రీవాల్ పెట్టుకున్న అత్యవసర పిటిషన్‌ను సుప్రీంకోర్టు వెకేషన్ బెంచ్ తోసిపుచ్చింది. అనారోగ్యం పరిస్థితుల రీత్యా తన బెయిల్‌ను పొడిగించాలని కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ జెకె మహేశ్వరి, జస్టిస్ కెవి విశ్వనాథన్‌తో కూడిన ధర్మాసనం మంగళవారం విచారణ జరిపింది. ఈ పిటిషన్‌పై తదుపరి ఆదేశాల కోసం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్‌కు పంపుతున్నట్లు వెకేషన్ బెంచ్ స్పష్టం చేసింది. మద్యం కేసులో మనీ లాండరింగ్ వ్యవహారంలో సిఎం కేజ్రీవాల్‌ను ఈ ఏడాది మార్చి 21న ఇడి అరెస్టు చేసింది. అనంతరం ఆయన్ను తీహార్ జైలుకు తరలించింది. అయితే సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో తన పార్టీ తరపున ప్రచారం నిర్వహించుకోవాలంటూ ఆయన సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో మే 10న కేజ్రీవాల్‌కు షరతులతో కూడిన మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది.

సుప్రీంకోర్టును కూల్చొద్దు

న్యూఢిల్లీ: సుప్రీంకోర్టు భవనాన్ని కూల్చవద్దని కేంద్రప్రభుత్వంతోపాటు కోర్టు రిజిస్ట్రీకి ఆదేశాలివ్వాలని కోరుతూ పిటిషన్ దాఖలైంది. భారీ కట్టడాన్ని కూల్చివేసే బదులు వేరే చోట కొత్త భవనాన్ని నిర్మించాలని, ప్రస్తుతం ఉన్న భవనాన్ని ఇతర అవసరాలకు వాడుకోవచ్చని పిటీషనర్ తెలిపారు. "స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశంలో నిర్మించిన ముఖ్యమైన కట్టడాల్లో సుప్రీంకోర్టు ఒకటి. దీన్ని కూల్చివేస్తే చరిత్రలో ఒక భాగాన్ని నాశనం చేసినట్లే అవుతుంది. ప్రస్తుతం అద్దె ప్రాతిపదికన ప్రైవేటు ప్రాంతాల్లో కొనసాగుతోన్న అనేక కోర్టులు, ట్రైబ్యునళ్లు, ప్రభుత్వ కార్యాలయాలకు ఇక్కడ వసతి కల్పించవచ్చు' అని పిటిషనర్ పేర్కొన్నారు. ఇప్పటివరకు కొత్త భవనానికి సంబంధించిన నమూనాను కూడా కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు విడుదల చేయలేదని, ప్రజలతో పాటు బార్ అసోసియేషన్‌లతోనూ దీనిపై చర్చించలేదన్నారు. "ప్రస్తుతం 17 కోర్టు రూమ్‌లు, రెండు రిజిస్ట్రీ రూమ్‌లు ఉన్నాయి. ఈ మొత్తం భవనాన్ని కూల్చివేసి రూ.800 కోట్లతో కొత్త భవనం నిర్మించాలని యోచిస్తున్నారు. ఇందులో 27 కోర్టు రూమ్‌లు, నాలుగు రిజిస్ట్రీ రూమ్‌లు నిర్మించేందుకు కేంద్రప్రభుత్వం ప్రణాళికలు వేసింది. సుప్రీంకోర్టులో కేసుల సంఖ్య గణనీయంగా పెరుగుతున్నందున పదేళ్ల తర్వాత ఇవి కూడా సరిపోవు" అని కెకె రమేష్ తన పిటిషన్‌లో పేర్కొన్నారు.

ఏడో దశలో...
199 మంది అభ్యర్థులు నేరచరితులే !

- కోటీశ్వరులు 299 మంది

న్యూఢిల్లీ : లోక్‌సభకు జూన్ 1వ తేదీన జరిగే ఏడవ, చివరి విడత ఎన్నికల్లో 904 మంది అభ్యర్థులు పోటీపడుతున్నారు. అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ (ఎడిఆర్) నివేదిక ప్రకారం వీరిలో 22% మంది... అంటే 199 మందికి నేర చరిత్ర ఉంది. ఏడు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతంలో జరిగే ఏడో విడత ఎన్నికల్లో బరిలో నిలిచిన అభ్యర్థుల అఫిడవిట్లను ఎడిఆర్, నేషనల్ ఎలక్షన్ వాచ్ విశ్లేషించాయి. తుది దశలో బీహార్, ఛత్తీస్‌గఢ్, హిమాచల్ ప్రదేశ్, జార్ఖండ్, ఒడిషా, పంజాబ్, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్‌లోని 57 స్థానాలకు ఎన్నికలు జరుగుతాయి.

కేసుల స్వభావం

తమపై తీవ్రమైన క్రిమినల్ కేసులు ఉన్నాయని 151 మంది (17%) అభ్యర్థులు తమ అఫిడవిట్లలో ప్రకటించారు. ఈ తరహా కేసుల్లో నేరం రుజువైతే ఐదు లేదా అంతకంటే ఎక్కువ సంవత్సరాల జైలుశిక్ష పడుతుంది. ఇవి నాన్ బెయిలబుల్ కేసులు. ఏడో దశలో పోటీ చేస్తున్న అభ్యర్థుల్లో 13 మందికి శిక్షలు పడ్డాయి. తమపై హత్య కేసులు నమోదై ఉన్నాయని నలుగురు తెలిపారు. 27 మందిపై హత్యాయత్నం కేసులు, 25 మందిపై విద్వేష ప్రసంగాల కేసులు ఉన్నాయి. మహిళలపై నేరాలకు సంబంధించి 13 మంది అభ్యర్థులపై కేసులు ఉన్నాయి. వీరిలో ఇద్దరిపై అత్యాచారానికి సంబంధించిన ఆరోపణలు ఉండడం గమనార్హం.

పార్టీల వారీగా...

పార్టీల విషయానికి వస్తే... మిగతా పార్టీల కంటే బిజెపి నుంచే నేరచరితులు ఎక్కువగా బరిలో ఉన్నారు. బిజెపికి చెందిన 51 మంది అభ్యర్థుల్లో 23 మందిపై క్రిమినల్ అభియోగాలు ఉన్నాయి. వీరిలో 18 మందిపై మోపిన ఆరోపణలు తీవ్రమైనవి. ఆమ్‌ఆద్మీ తరపున పోటీ చేస్తున్న 13 మందిలో ఐదుగురిపై క్రిమినల్ కేసులు ఉన్నాయి. సమాజ్‌వాదీ పార్టీకి చెందిన తొమ్మిది మంది అభ్యర్థుల్లో ఏడుగురిపై క్రిమినల్ కేసులు నమోదు చేశారు. తృణమూల్ కాంగ్రెస్ తరపున తొమ్మిది మంది పోటీ చేస్తుండగా, వారిలో ఏడుగురిపై క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. వీరిలో ముగ్గురిపై తీవ్రమైన అభియోగాలు ఉన్నాయి. సిపిఎంకు చెందిన ఎనిమిది మంది అభ్యర్థుల్లో ఐదుగురు, శిరోమణి అకాలీదళ్‌కు చెందిన 13 మందిలో ఎనిమిది మందిపై క్రిమినల్ కేసులు ఉన్నాయి. 31 మంది కాంగ్రెస్ అభ్యర్థుల్లో 12 మందిపై, సిపిఐకి చెందిన ఏడుగురిలో ఇద్దరిపై, బిఎస్‌పికి చెందిన 56 మందిలో 13 మందిపై కేసులున్నాయి.

కోటీశ్వరులు వీరే

ఏడో దశలో పోటీ పడుతున్న 904 మంది అభ్యర్థుల్లో 299 మందికి కోటి, అంతకంటే ఎక్కువ విలువ కలిగిన ఆస్తులు ఉన్నాయి. శిరోమణి అకాలీదళ్‌కు చెందిన 13 మంది, ఆమ్‌ఆద్మీకి చెందిన 13 మంది, బిజెడికి చెందిన ఆరుగురు, సమాజ్‌వాదీ పార్టీకి చెందిన 9 మంది, కాంగ్రెస్‌కు చెందిన 30 మంది, తృణమూల్ కాంగ్రెస్‌కు చెందిన ఎనిమిది మంది, బిజెపికి చెందిన 44 మంది, సిపిఎంకు చెందిన నలుగురు, బిఎస్‌పికి చెందిన 22 మంది అభ్యర్థులు కోటీశ్వరులే. వీరిలో అత్యంత ధనవంతుడైన శిరోమణి అకాలీదళ్ అభ్యర్థి హర్‌సిమ్రత్ కౌర్ బాదల్ ఆస్తుల విలువ రూ.198 కోట్లు. బిజెపికి చెందిన వైజయంత్ పాండా రూ.148 కోట్లు, హిందూత్వ పార్టీకి చెందిన సంజయ్ టాండన్ రూ.111 కోట్లతో తర్వాతి స్థానాల్లో నిలిచారు. ఉత్కళ్ సమాజ్ పార్టీ అభ్యర్థి భానుమతి దాస్ తన ఆస్తుల విలువను కేవలం రూ.1,500గా చూపారు.

ఆరో దశలో 63.37శాతం పోలింగ్

- ఇప్పటివరకు ఓటు వేసిన వారు 57.77కోట్ల మంది
- వివరాలు వెల్లడించిన ఎన్నికల కమిషన్

న్యూఢిల్లీ : ఆరో దశ పోలింగ్‌లో 63.37 శాతం ఓటింగ్ నమోదైందని ఎన్నికల కమిషన్ మంగళవారం ప్రకటించింది. అర్హులైన 11.13 కోట్ల మందిలో 7.05కోట్ల మందికి పైగా ప్రజలు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని తెలిపింది. మే 25న జరిగిన ఆరవ దశలో ఎనిమిది రాష్ట్రాల్లోని 58 స్థానాలకు పోలింగ్ జరిగింది. ఇప్పటివరకు జరిగిన ఆరు దశల్లోనూ 87.54 కోట్ల మందిలో 57.77కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ప్రపంచంలోకెల్లా భారత్‌లో అత్యధికంగా 96.88కోట్ల మంది ఓటర్లు వున్నారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో ఆరో దశలో 64.4 శాతం పోలింగ్ నమోదైంది. ఏడు రాష్ట్రాల్లో 59 సీట్లకు ఎన్నికలు జరిగాయి. మే 20న జరిగిన ఐదో దశలో 62.2శాతం పోలింగ్ నమోదైందని ఎన్నికల కమిషన్ ప్రకటించింది. నాల్గవదశలో 69.16శాతం నమోదైంది. 2019 ఎన్నికలతో పోలిస్తే ఈసారి 3.65 పర్సంటేజ్ పాయింట్లు పెరిగాయి. మూడో దశలో 65.68శాతం పోలింగ్ జరగగా, గత ఎన్నికల్లో మూడో దశలో ఈ సంఖ్య 68.4శాతంగా వుంది. ఇక రెండో దశలో 66.71 శాతం టర్నవుట్ రికార్డు కాగా, 2019 ఎన్నికల్లో 69.64శాతం నమోదైంది. మొదటి దశలో 66.14శాతం మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోగా, 2019లో 69.43శాతం మంది ఓటు వేశారు.



JEEVANA జీవన the family

కుడితిలో పడ్డ ఎలుక

పూర్వం మహేంద్రగిరి రాజ్యంలో పెద్దయ్య అనే పాల వ్యాపారి ఉండేవాడు. అతడు రైతుల దగ్గర పాలు కొనుగోలు చేసి ఇతరులకు అమ్మేవాడు. పాలు కొనేటప్పుడు వెన్నశాతం తక్కువగా ఉందని తక్కువ ధరకి కొనుగోలు చేసేవాడు. ఆ పాలల్లో ఎక్కువ నీళ్లు కలిపి పట్నంలో ఎక్కువ ధరకి అమ్మేవాడు. ఇలా పెద్దయ్య ఆశకి అంతులేకుండా పోయింది. అందుకే అందరూ అతడిని పేరాశ పెద్దయ్య అని పిలిచేవారు. అతడి పాల వ్యాపారం సంగతి ఆనోటా ఈనోటా న్యాయాధికారి వివేకవర్ధనుని చెవిని సోకింది. పెద్దయ్యకు ఎలాగైనా బుద్ధి చెప్పాలి అనుకున్నాడు న్యాయాధికారి.

ఒకరోజు రాజయ్య అనే వ్యక్తి పెద్దయ్య దగ్గరకు వచ్చి 'పది లీటర్లు పాలు కావాలి, ఖరీదు ఎంత?' అని అడిగాడు. అందుకు పెద్దయ్య 'పది వరహాలు' అని జవాబిచ్చాడు. పది వరహాలు ఇచ్చి పాలు తీసుకుని వెళ్లాడు. కొంత సేపటి తర్వాత మరొక ఆసామి వచ్చి పది లీటర్ల పాలు పెద్దయ్యకు అమ్మజూపాడు. 'ఈ పాలలో వెన్న శాతం లేదు ఐదు వరహాలు మాత్రమే ఇస్తాను. అంతకంటే ఎక్కువ ఇవ్వలేను' అని ఖరాఖండిగా చెప్పాడు.

'నువ్వు అమ్మినపుడు పది వరహాలు. అవే పాలు తిరిగి నువ్వు కొంటే ఐదు వరహాలు ఇదెక్కడి న్యాయం' అన్నాడా వ్యక్తి. కాసేపు పెద్దయ్యకి అర్థం కాలేదు. ఆ వ్యక్తి ముసుగు తీసాడు. అతడిని చూడగానే పెద్దయ్యకి నోట మాట రాలేదు. 'పచ్చి వెలక్కాయ నోటిలో పడ్డట్టయ్యింది.' ముచ్చెమటలు పోశాయి. న్యాయాధికారి తన దగ్గర పాలుకొని తనకే అమ్మజూపినట్లు అర్థమయ్యింది. కుడితిలో పడ్డ ఎలుక లాగ తప్పించుకోను వీలుకాక మౌనంగా ఉండిపోయాడు. పెద్దయ్య మోసాన్ని గ్రహించిన న్యాయాధికారి పదివరహాలు శిక్ష విధించాడు.

తప్పుచేసి దొరికిపోయి తప్పించుకోలేపోతే 'కుడితిలో పడిన ఎలుక లాగ' అనే జాతీయాన్ని నాటినుంచి వాడుతున్నారు. పశువుల కోసం చిట్టు, తౌడు, మిగిలిన అన్నం వగైరాలు ఒక తొట్టెలో వేసి నీళ్ళు పోసి ఉంచుతారు. ఎలుక ఆ కుడితి వాసనకి ఆ తొట్టె దగ్గరికి వెళ్ళి అందులో పడిపోయింది. తొట్టె బయటకి రాలేక అందులో ఉండలేక ఉక్కిరిబిక్కిరి అయ్యింది. ఇలా ఎవరైనా సమస్యల్లో చిక్కుకుని బయట పడలేని పరిస్థితుల్లో ఉంటే వారిని ఉద్దేశించి ఈ జాతీయాన్ని వాడుతున్నారు.

- కాశీ విశ్వనాథం పట్రాయుడు,
94945 24445.

బొమ్మరిల్లు

కారంకంటి ప్రహారిని,
8వ తరగతి,
జక్కాపూర్,
సిద్దిపేట జిల్లా.



టి.వివిఎస్ఎస్ రామ్‌కుమార్,
8వ తరగతి,
తిరుమల స్కూల్,
రాజమండ్రి.

నవ్వుల జల్లు

టీచర్ : కిట్టూ నీకు ఎన్నిసార్లు చెప్పాలి హోమ్ వర్క్ చేయకపోతే ఇంటికి పంపిచేస్తానని..

కిట్టూ : టీచర్ మీరు రోజూ అదే చెబుతున్నారు. ఒక్కసారి కూడా ఇంటికి పంపలేదు. ఈ రోజైనా పంపండి!

గమనిక

వేసవి సెలవుల్లో పిల్లలకు తోడుగా ప్రతిరోజూ 'వేసవి విడిది' ముస్తాబై వస్తోంది. విద్యార్థినీ విద్యార్థుల రచనలను ఆహ్వానిస్తోంది. కథలు, కవితలు, బొమ్మలు, సెలవుల్లో మీ అనుభవాలు, ప్రయాణ విశేషాలు, ఇతరత్రా కబుర్లూ మెయిల్‌కి లేదా
వాట్సాప్ నెం : 8332925496కి పంపండి.
మెయిల్ ఐడీ : chinnaarips@gmail.com
- ఎడిటర్

అతడు రోజూ గుడికి వెళతాడు.. మీకు తెలుసా!

మాటలు రాని 11 ఏళ్ల గిరిజన బాలికపై ఓ కిరాతకుడు అత్యంత దారుణంగా విరుచుకుపడ్డాడు. అత్యాచారం చేసి, ఆపై రసాయనాలు చల్లి కాల్చి నిప్పంటించాడు. అత్యాచారం జరిగి, అడుగు తీసి అడుగు వేయలేని నిస్సహాయస్థితిలో, ఒళ్లు కాలిపోతున్న బాధను భరించలేని ఆ పసిది, మాటలు రానిదైనా దూరాన ఉన్న అమ్మకు నాన్నకు వినిపించేలా గట్టిగా అరిచింది. ఆ చిట్టితల్లి మూగ వేదన అత్యంత దీనంగా వినిపించిన దిక్కు వైపు తల్లీదండ్రీ ఒక్క ఉదుటున పరుగెత్తారు. నగ్నంగా మంటల్లో కాలిపోతున్న బిడ్డను చూసి అమ్మ అక్కడే సొమ్మసిల్లిపడిపోయింది. ఎలాగోలా ఆస్పత్రికి తరలించినా, అప్పటికే చిన్నారి శరీరం 65 శాతం కాలిపోయింది. మరణం చివరి అంచున ఊగిసలాడుతూ, పోలీసు వాంగ్మూలంలో సైగలతోనే నిందితుడి ఆనవాళ్లు చెప్పింది ఆ చిన్నారి. అయినా ఆ నిందితుడిని పోలీసులు ఇంతవరకు అరెస్టు చేయలేదు. అరెస్టు చేయకపోవడానికి ఒకే ఒక్క కారణం 'నిందితుడు బ్రాహ్మణుడు. రోజూ సత్సంగానికి వెళ్లే సద్బ్రాహ్మణుడు. కాబట్టి అతడు తప్పు చేయడు'!

రాజస్థాన్ కరౌలి ప్రాంతంలో పైటకొంగుతో చెంపలపై కారుతున్న కన్నీటిని తుడుచుకుంటూ ఇంటింటికీ తిరుగుతోంది ఓ మహిళ. న్యాయం కోసం ఆమె ప్లకార్డులు పంచుతోంది. ఊరికి మధ్యలో వేసిన షామియానా కింద కొంతమంది గ్రామస్తులు చేరి ఈ విషయంపైనే మాట్లాడుకుంటున్నారు. పదేపదే ఆ పిల్లని గుర్తు చేసుకుంటూ రోదిస్తున్నారు. వైకల్యంతో బాధపడుతున్నా, తననెప్పుడూ ఆ కుటుంబం అలా చూడలేదు. ఆ ఆలోచన కూడా వారికి లేదు. మామూలు అమ్మాయిలా పెరిగింది తను. అమ్మానాన్న కలల పంటలా ఎదుగుతోంది. బాగా చదివించాలన్న కోరిక గల తండ్రి తనను దూరంగా ఓ హాస్టల్‌లో పెట్టి చదివిస్తున్నాడు.

జ్ఞాపకాలు మిగిల్చి వెళ్లింది!

'చదువులో ఎప్పుడూ చురుకుగా ఉండేది. చాలా తెలివిగలది. ఇలా అన్యాయమైపోతుందని కలలో కూడా అనుకోలేదు' అని పాప తల్లి ఏడుస్తున్న తీరు అక్కడున్న వారందరి గుండెలని బరువుచేస్తోంది. తండ్రి సంగతైతే సరేసరి.. పాప అంటే వల్లమాలిన అభిమానం ఆ నాన్నకి. బిడ్డ పోయిన దు:ఖం నుండి తేరుకోని ఆ తండ్రి.. 'నా చిట్టితల్లి ఎక్కడికీ పోలేదు. ఇక్కడే ఉంది. ఇప్పుడే తిని వెళ్లింది' అంటూ నేలపై పడుకుని అతను చెబుతున్న మాటలు ఎక్కడో బావిలో నుండి వస్తున్నట్లుగా ఉన్నాయి. పిల్ల చనిపోయిన దగ్గర నుండి తన జ్ఞాపకాల్లోనే ఉండిపోయాడు ఆ తండ్రి. తిండి, నిద్ర లేక సత్తువ కోల్పోయి, నుంచునే ఓపిక లేక, నేలపై అలా పడిపోయి ఉన్నాడు. ఇంత హృదయవిదారకర రోజులు గడుస్తున్న ప్రస్తుత సమయానికి కొన్ని రోజుల క్రితం, సరిగ్గా మే 9న ఇంటికి కనిపించేంత దూరంలో ఉన్న పొలంలో ఆడుకునేందుకు పాప వెళ్లింది.

ఏం జరిగిందంటే...

పట్టణానికి కేవలం 35 కిలోమీటర్ల దూరంలోనే వారు ఉంటున్న హిందౌన్ ప్రాంతం ఉంది. సెలవులకు ఇంటికి వచ్చిన పాప, ఆడుకునేందుకు బయటికి వెళ్లింది. అప్పుడే తనపై ఇద్దరు దుండగులు తెగబడ్డారు. వారిలో ఒకడు పాప కుటుంబం నివసిస్తున్న భూమికి యజమాని. పాప చనిపోయిన మే 20కి ముందే అతని ఆనవాళ్లు చెప్పింది. అయినా, పోలీసుల దర్యాప్తు అటుగా సాగటం లేదు.

దారుణం జరిగినప్పటి నుండి బాలిక కుటుంబానికి అడుగడుగునా అన్యాయమే జరిగింది. దాడి జరిగిన రెండు రోజులకు గానీ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదు. పాపకి చికిత్స అందించడంలో ఆస్పత్రి వర్గాలు నిర్లక్ష్యం వహించాయి. అర్ధరాత్రి చనిపోయిన పాప వివరాలను ఉదయం ఏడు గంటల వరకు తల్లిదండ్రులకు అందించలేదు. నిందితుడు ఆనవాళ్ళు చెప్పినా విచారించకుండా పోలీసులు జాప్యం చేస్తున్నారు. ఈ పరిస్థితులే ఆ కుటుంబాన్ని, గ్రామాన్ని తీవ్ర ఆగ్రహావేశాలకు గురిచేశాయి.

డబ్బు కోసం కాదు..

'నా కూతురుకు ఏం జరిగిందో నేను చూడలేదు. నేను చూసింది నా కూతుర్నే. నాకు వినిపించింది ఆమె అరుపులే. కాలిపోతున్న శరీరంతో ఉన్న నా చిట్టితల్లి నన్ను చూడగానే దగ్గరకు రాబోయింది. వస్తూ వస్తూ నాకు ఏదో చెప్పడానికి ప్రయత్నించింది. మంటలు ఆర్పి ఇంట్లోకి తీసుకొచ్చి పడుకోబెట్టాను. ఆమె బట్టలు పూర్తిగా చిరిగిపోయాయి. సంజ్ఞల ద్వారా తనపై జరిగిన దారుణాన్ని చెప్పింది' అంటూ పాప తల్లి ఎక్కిళ్ళు పెట్టుకుంటూ ఏడుస్తూ చెబుతున్నప్పుడు చుట్టుపక్కల వాళ్లకే కాదు, పాప పరిస్థితిని తలచుకొని మనసున్న ప్రతి హృదయమూ ద్రవిస్తుంది.

'నా చిట్టితల్లి సంజ్ఞలు చేస్తున్న వైపు వెళ్లి నేను చూస్తే అక్కడ తన చెప్పులు కనిపించాయి. దూరంగా ఇద్దరు వ్యక్తులు నన్నే గమనించడం చూశాను. కానీ పాపను ఆస్పత్రికి తీసుకెళ్లే తొందరలో ఆవైపు వెళ్లలేదు' అని పాప తల్లి చెప్పింది. మే 10న పాపను ఆస్పత్రికి తీసుకెళ్లారు. అదే రోజు పాప తండ్రి పోలీసు స్టేషనుకు వెళ్లి కేసు ఫైల్ చేయించాడు.

ఆలస్యంగా ఎఫ్ఐఆర్

'ఆ రోజు పోలీసు స్టేషనుకు వెళ్లినప్పుడు పోలీసులు చాలా ఉదాసీనంగా వ్యవహరించారు. అసలు ఏమీ పట్టనట్లు ప్రవర్తించారు. ఎస్‌పి కోసం మూడు గంటలు వేచి చూశాను. పాప వాంగ్మూలం సేకరించమని ఎంతో ప్రాధేయపడ్డాను. చాలాసేపటి వరకు వారు కదల్లేదు. ఎట్టకేలకు వచ్చి ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఘటన జరిగిన ఐదు రోజుల తరువాత పాప స్టేట్‌మెంట్ రికార్డు చేశారు.

'పాపకి కొన్ని ఫొటోలు చూపించాం. ఆమె నిందితున్ని గుర్తించింది. అయితే అతనే తనపై అత్యాచారం చేశాడని మాత్రం చెప్పలేదు. అందుకే మేము అతన్ని అరెస్టు చేయలేదు' అని పోలీసులు తమ వాదనను వినిపించడం వెనుక బలమైన కారణం మరొకటి వుంది. ఆ కుటుంబం పరిహారం డబ్బు కోసం ఇదంతా చేస్తోంది. ప్రభుత్వం నుండి ఎంతోకొంత ఎక్స్‌గ్రేషియా ప్రకటిస్తే ఈ హడావిడి సద్దుమణిగిపోతుంది' అని చాలా ఉదాసీనంగా ఓ పోలీసు అధికారి చెప్పడం వెనుక కూడా అదే కారణం ఉంది. అది ఒకే ఒక్కటి.. ప్రభుత్వానికి మద్దతు ఇవ్వడం. నిందితునికి కొమ్ము కాయడం.

నిందలు వేశారు

తల్లితో పాప చాలా స్పష్టంగా ఇద్దరు నిందితులు తనపై దాడి చేశారని చెప్పింది. కానీ పోలీసులు నిందితుడు ఒక్కడే అని చెబుతున్నారు. పైగా అమాయకమైన ఆ గిరిజన కుటుంబంపై నిందలు వేస్తున్నారు.

'మేము పేదవాళ్లం. అయినా మాకు డబ్బులు అవసరం లేదు. మా కూతుర్ని మాకు తిరిగి ఇవ్వండి చాలు' అని పాప మేనత్త గంభీరమైన గొంతుతో చెప్పింది. 'పాపకు ఏ చికిత్స చేశారో మాకు తెలియదు. అసలు బతికించాలని ప్రయత్నించారో! చంపేయాలని చూశారో!' అంటూ పాప ముక్కెరని పట్టుకుని రోదిస్తోంది తల్లి. 'ప్రతి రోజూ కొత్తది కావాలని మారాం చేసేది' అని తన జ్ఞాపకాలను గుర్తు చేసుకుంది కూడా!

దండౌన్ ప్రాంతానికి కూత వేటు దూరంలోని కృష్ణామార్గ్‌లోనే నిందితుని బంగ్లా ఉంది. అతడు ఓ దుకాణాన్ని నడుపుతున్నాడు. 'నా భర్త చాలా మంచివాడు. ముగ్గురు బిడ్డల తండ్రి. సాయంత్రం వరకు షాపు చూసుకుంటాడు. రాత్రుళ్లు దగ్గర్లోని దేవాలయంలో భజన కీర్తనలు వినడానికి వెళతాడు. అతడు చాలా మంచివాడు' అని నిందితుడి భార్య ఎంతో నమ్మకంగా చెబుతోంది. 'అతను చాలా అమాయకుడు. జీవితంలో చాలా స్థిరమైన వ్యక్తి. అంతటి వ్యక్తిని ఈ రోజు పోలీసులు ప్రశ్నిస్తున్నారు. ఆ బాలిక కుటుంబం దీన్ని రాజకీయంగా వాడుకోవాలని చూస్తోంది. ఎంతో మంచి వ్యక్తిని ఎందుకు లక్ష్యం చేస్తున్నారు? అని నిందితుడు స్నేహితుడు ప్రశ్నిస్తున్నారు. 'అయినా అతడికి గుడికి వెళ్లడమే పని. మీకు తెలుసా! మేము బ్రాహ్మణులం!' అని ఆ స్నేహితుడు మాట్లాడుతున్నప్పుడు అతని ఛాతీ ఉప్పొంగింది.

'బచ్చల మల్లి' నరేష్

అల్లరి నరేష్ నటిస్తున్న తాజా చిత్రం 'బచ్చల మల్లి'. 'సోలో బ్రతుకే సో బెటర్' దర్శకుడు సుబ్బు మంగాదేవి ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా, బాలాజీ గుత్తా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తాజాగా ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. ఈ సినిమాలో అల్లరినరేష్ సరసన అమృత అయ్యర్ హీరోయిన్ గా నటిస్తున్నారు. రావు రమేష్, వైవా హర్ష, రోహిణి తదితరులు ముఖ్య పాత్రలలో నటిస్తున్నారు. విశాల్ చంద్రశేఖర్ మ్యూజిక్ అందిస్తున్నారు. 1990 బ్యాక్ డ్రాప్‌లో సాగే ఈ సినిమా షూటింగ్ రామోజీ ఫిల్మ్ సిటీలో జరుగుతోంది. త్వరలోనే ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకు రాననున్నట్లు మేకర్స్ తెలిపారు.

బోర్డర్-గవాస్కర్ ట్రోఫీకి ముందు

ఆస్ట్రేలియా-ఎతో భారత్-ఎ ఢీ

మెల్‌బోర్న్: బోర్డర్-గవాస్కర్ ట్రోఫీకి ముందు ఆస్ట్రేలియా-ఎతో భారత-ఎ జట్టు తలపడనుంది. ఈమేరకు క్రికెట్ ఆస్ట్రేలియా(సిఎ) మంగళవారం ఓ ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించింది. ఇరుజట్ల మధ్య రెండు మ్యాచ్‌ల సిరీస్ జరగనున్నట్లు అక్టోబర్ 31 నుంచి నవంబర్ 3వరకు ఒక టెస్ట్, అలాగే నవంబర్ 7 నుంచి 10 వరకు రెండో టెస్ట్ జరగనున్నట్లు సిఎ ఆ ప్రకటనలో తెలిపింది. ఈ రెండు వార్మప్ మ్యాచ్‌లు గ్రేట్ బారీ రీఫ్ ఎరేనా మరియు ఎంసిజిలలో జరగనున్నాయి. ఇక నవంబర్ 17నుంచి వాకా గ్రౌండ్ వేదికగా మరో మూడు రోజుల ఇంట్రాస్క్వాడ్ మ్యాచ్ కూడా జరగనుంది. 2020-21 వరకు ఈ టోర్నమెంట్‌లో ఫేవరెట్‌గా ఉన్న ఆస్ట్రేలియాను భారత జట్టు ఆ తర్వాత రెండు పర్యటనల్లోనూ ఓడించి సిరీస్‌ను చేజిక్కించుకుంది. నవంబర్ 22నుంచి పెర్త్‌లోని ఆప్టస్ స్టేడియంలో తొలి టెస్ట్ జరగనుండగా.. ఈ పర్యటనలో భాగంగా భారత జట్టు మొత్తం ఐదు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌లో తలపడనుంది. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో ఐదు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్ జరగడం ఇదే ప్రథమం. ఈ సిరీస్ జరిగే సందర్భంలోనే భారత మహిళల క్రికెట్ జట్టు కూడా ఆస్ట్రేలియాలో రెండు వన్డే మ్యాచ్‌లు, రెండు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్ ఆడనుంది. డిసెంబర్ 8నుంచి ఆ సిరీస్ ప్రారంభం కానుంది. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీని భారతజట్టు 2020-21లో 2-1తో చేజిక్కించుకొంది.

టి20 ప్రపంచకప్‌లో టీమిండియా ఫేవరెట్

- సెమీస్ బెర్త్ పక్కా.
- ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ మోర్గాన్

లండన్: టీమిండియా ప్రస్తుతం దుర్భేధ్యఫామ్‌లో ఉందని, ఈసారి టి20 ప్రపంచకప్‌లో టీమిండియా సెమీస్‌కు చేరడం ఖాయమని ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ ఇయాన్ మోర్గాన్ అభిప్రాయపడ్డాడు. ఈ మెగా టోర్నీలో పాల్గొనే అన్ని జట్లలోకెల్లా టీమిండియానే బలంగా ఉందని, రోహిత్ శర్మ నాయకత్వంలో భారత్‌ను తక్కువగా అంచనా వేస్తే ఓటమి తప్పదని ప్రత్యర్థి జట్లను మోర్గాన్ హెచ్చరించాడు. "ఇప్పుడున్న అన్ని టీముల్లోనూ గాయాల బెడద ఉందని, కానీ, భారత జట్టు లోతైన బ్యాటింగ్, బౌలింగ్ విభాగాలతో ఆధిపత్యం ప్రదర్శించేందుకు అవకాశం ఉంటుంది. ఇప్పుడున్న జట్లను పోల్చి చెబుతున్నా. ఈ టోర్నీలో నా ఫేవరెట్ జట్టు భారత్. పేపర్ మీద నాణ్యమైన క్రికెటర్ల పేర్లను చూస్తున్నాం. మైదానంలోనూ అనుకున్న విధంగా ప్రణాళికలను అమలు చేస్తే వారిని అడ్డుకోవడం చాలా కష్టం. ఎవరినైనా ఓడించగల సత్తా ఉంది. 2007లో తొలిసారి ఛాంపియన్‌గా నిలిచింది. అప్పటి నుంచి ఒక్కసారి కూడా మళ్లీ విజేత కాలేకపోయింది. ఇది కూడా ఆ జట్టు ఆటతీరుపై ప్రభావం చూపుతుంది. ఈసారి మరింత దూకుడు ప్రదర్శిస్తుందని చెప్పగలను" అని మోర్గాన్ వెల్లడించాడు. జూన్ 2 నుంచి అమెరికా, వెస్టిండీస్ వేదికలుగా టి20 ప్రపంచ కప్ సంగ్రామం మొదలు కానుంది. ఈసారి 20జట్లు కప్ కోసం తలపడనున్నాయి. జూన్ 5న ఐర్లాండ్‌తో టీమిండియా తొలి మ్యాచ్ ఆడనుంది. టీమిండియా గ్రూప్-ఏలో ఉండగా.. ఇదే గ్రూప్‌లో భారత్‌తో పాటు పాకిస్థాన్, ఐర్లాండ్, కెనడా, అమెరికా జట్లు ఉన్నాయి. రోహిత్ శర్మ సారథ్యంలోని భారత జట్టు తన తొలి మ్యాచ్‌ను ఐర్లాండ్‌తో జూన్ 5వ తారీఖున ఆడనుంది. ఆ తర్వాత 9న దాయాది పాకిస్థాన్‌తో న్యూయార్క్‌లోనే తలపడనుంది. అనంతరం 12న అమెరికాతో (న్యూయార్క్), 15న కెనడాతో (ఫ్లోరిడా) తన తర్వాతి మ్యాచులు ఆడనుంది.

సెమీస్ పక్కా.. పాంటింగ్

టి20 ప్రపంచకప్‌లో టీమిండియా సెమీస్‌కు చేరడం ఖాయమని ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్లూ అభిప్రాయపడ్డారు. ఢిల్లీ క్యాపిటల్స్ కోచ్, ఆస్ట్రేలియా మాజీ ఆటగాడు రికీ పాంటింగ్‌తోపాటు టామ్ మూడీ, మాథ్యూ హేడెన్, ఆరోన్ ఫించ్ కూడా ఇదే అభిప్రాయాన్ని వెల్లడించారు. ఈసారి టీమిండియా సెమీస్ తప్పక చేరుతుందని చెప్పగలం. అలాగే భారత్‌తో పాటు ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, ఇంగ్లండ్, వెస్టిండీస్, పాకిస్థాన్ జట్లు కూడా సెమీస్ అవకాశాలు అధికంగా ఉన్నాయి. ఈ ఎక్స్‌పర్ట్స్ తాలూకు అంచనాకు సంబంధించిన వీడియోను స్టార్ స్పోర్ట్స్ తన అధికారిక ఎక్స్ (ట్విట్టర్) ఖాతా ద్వారా అభిమానులతో పంచుకుంది. దీంతో ఈ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

టీమిండియా కోచ్‌గా గంభీర్..?

న్యూఢిల్లీ: టీమిండియా కోచ్‌గా గౌతం గంభీర్ పేరు దాదాపు ఖరారైనట్లు సమాచారం. ఐపిఎల్ సీజన్-17లో కోల్‌కతా నైట్‌రైడర్స్‌కు హెడ్‌కోచ్‌గా బాధ్యతలు నిర్వర్తించిన గంభీర్.. ఆ జట్టు ఐపిఎల్ ట్రోఫీని చేజిక్కించుకోవడంలో కీలకపాత్ర పోషించాడు. ట్రోఫీ ప్రధానోత్సవానికి హాజరైన బిసిసిఐ సెక్రటరీ జే షా టీమిండియా కోచ్‌గా బాధ్యతలు నిర్వర్తించే విషయమై గంభీర్‌తో చర్చలు జరిపినట్లు సమాచారం. దీనికి గంభీర్ కూడా సూచన ప్రాయంగా ఆమోదం తెలిపినట్లు తెలిసింది. ఈమేరకు రెండ్రోజుల తర్వాత జే షాతో గంభీర్ కలిసి కోచ్‌గా టీమిండియా కోచ్‌గా ఉండేందుకు ఆమోదం తెలిపాడని, దీంతో అతడి ఎంపిక దాదాపు ఖాయమైనట్లు సమాచారం. ఇక టీమిండియా కోచ్‌గా కొనసాగుతున్న రాహుల్ ద్రావిడ్ పదవీకాలం జులైతో ముగియనున్నట్లు సంగతి తెలిసిందే.

కుటుంబ కథా చిత్రం 'భజే వాయు వేగం' : ప్రశాంత్ రెడ్డి

ప్రేక్షకులు కోరే అన్ని అంశాలు తమ సినిమాలు అన్ని షేడ్లలో ఉంటాయనీ, పూర్తి కథాచిత్రంగా అందరినీ ఆకట్టుకుంటుందని దర్శకుడు ప్రశాంత్‌రెడ్డి అన్నారు. యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్స్ బ్యానర్ పై హీరో కార్తికేయ గుమ్మకొండ హీరోగా నటిస్తున్న సినిమా 'భజే వాయు వేగం'. ఐశ్వర్య మీనన్ హీరోయిన్. హ్యాపీ డేస్ ఫేమ్ రాహుల్ టైసన్ కీలక పాత్రను పోషిస్తున్నాడు. అజయ్ కుమార్ రాజు.పి. కో ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. ఎమోషనల్ యాక్షన్ థ్రిల్లర్ కథతో తెరకెక్కిన ఈ చిత్రం ఈ నెల 31న విడుదల కానుంది. ఈ సందర్భంగా మీడియాతో ప్రశాంత్‌రెడ్డి మాట్లాడారు. 'రన్ రాజా రన్' సినిమాకు డైరెక్షన్ డిపార్ట్ మెంట్‌లో వర్క్ చేశాను. ఆ తర్వాత 'సాహో'కు కంటిన్యూ అయ్యాను. కోవిడ్‌కు ముందు ఈ సబ్జెక్ట్ ఓకే అయ్యింది. కార్తికేయ అప్పుడు చావు కబురు చల్లగా, రాజా విక్రమార్క చేస్తున్నాడు. కోవిడ్ వల్ల ఏడాదిన్నర టైమ్ వేస్టయ్యింది. 'భజే వాయు వేగం' సినిమా షూటింగ్ మొదలుపెట్టి 70 పర్సెంట్ కంప్లీట్ చేసిన తర్వాత కార్తికేయ 'బెదురులంక' షూటింగ్‌కు వెళ్లాడు. అది ఫినిష్ చేసి వచ్చాక మా 'భజే వాయు వేగం' కంప్లీట్ చేశాం. రాజమౌళిని చూసి ఇన్స్ పైర్ అయ్యి ఇండస్ట్రీకి వచ్చానని చెప్పేందుకు ఇప్పుడు నాకున్న అర్హత సరిపోదు. సినిమా రిలీజ్ అయ్యాక మీ అందరికీ నచ్చాక ఆయన పేరు చెబుతా' అంటూ వివరించారు.

'పుష్ప' విలన్‌కి అరుదైన వ్యాధి

తాను అరుదైన వ్యాధి భారినపడ్డానని 'పుష్ప' విలన్ ఫహాద్ ఫాజిల్ స్వయంగా తానే వెల్లడించారు. 41 ఏళ్ల వయసులో (అటెన్షన్ డెఫిసిట్ హైపర్ యాక్టివిటీ డిజార్డర్) సమస్య తనకు నిర్ధారణ అయినట్లు చెప్పాడు. ఇది మెదడు పనితీరుపై ప్రభావం చూపిస్తుందని అన్నాడు. తాజాగా ఓ కార్యక్రమంలోనే పాల్గొన్న ఫహాద్.. తనకున్న సమస్యకి చికిత్స కోసం డాక్టర్ సలహా అడిగారు. చిన్నతనంలో ఈ వ్యాధి బయటపడితే దీన్ని నయం చేయొచ్చని, కానీ తాను 41 ఏళ్ల వయసులో దీని భారిన పడ్డాడని ఫహాద్ చెప్పుకొచ్చారు. తాను జీవితాంతం ఈ వ్యాధితో బాధపడాల్సిందేనన్నారు. ఈ వ్యాధి రావడం వల్ల ఏకాగ్రత లేకపోవడం, హైపర్ యాక్టివ్, హైపర్ ఫోకస్ లాంటి లక్షణాలు కనిపిస్తాయని డాక్టర్ చెప్పినట్లుగా ఆయన వివరించారు. మలయాళ సినిమాలతో గుర్తింపు తెచ్చుకున్న అతడు, 'పుష్ప'తో తెలుగులోకి ఎంట్రీ ఇచ్చిన విషయం తెలిసిందే. తొలిభాగంలో చాలా తక్కువ సేపు కనిపించారు. కానీ ఆగస్టు 15న రాబోతున్న 'పుష్ప 2'లో మాత్రం ఎక్కువగానే ఉండబోతున్నారని సమాచారం. తాజాగా 'ఆవేశం' అనే మలయాళ సినిమాలో ఆయన నటించగా అది విజయాన్ని సాధించింది.

'యుఫోరియా'తో గుణశేఖర్

టాలీవుడ్ డైరెక్టర్ గుణశేఖర్ కొత్త ప్రాజెక్టుని సిద్ధం చేస్తున్నారు. తాజాగా ఈ సినిమాకు సంబంధించి అప్‌డేట్‌ను ఆయన సోషల్ మీడియాలో షేర్ చేసారు. తన సొంత బ్యానర్ గుణ టీమ్‌వర్క్స్‌పై ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. ఈ చిత్రానికి 'యుఫోరియా' అనే టైటిల్‌ను ప్రకటించారు. ఈ సినిమాకి నీలిమా గుణ నిర్మాతగా వ్యవహరించనున్నారు. నటీనటులు, ఇతర సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలోనే తెలియజేస్తామని చిత్ర బృందం ప్రకటించింది. ప్రస్తుతం ఈ మూవీకి సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నట్లు త్వరలోనే షూటింగ్ కూడా మొదలు పెట్టనున్నట్లు చిత్ర యూనిట్ తెలిపింది.

ఫ్రెంచ్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్

రెండోరౌండ్‌కు రైబకినా

పారిస్: ఫ్రెంచ్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ మహిళల సింగిల్స్‌లో మాజీ వింబుల్డన్ ఛాంపియన్, కజకిస్తాన్‌కు చెందిన 4వ సీడ్ రైబకినా శుభారంభం చేసింది. మంగళవారం జరిగిన తొలిరౌండ్ పోటీలో రైబకినా 6-2, 6-3తో మిన్నెన్(జర్మనీ)ని చిత్తుచేసింది. ఈ మ్యాచ్ సుమారు 73నిమిషాలసేపు సాగింది. రెండోరౌండ్‌లో రైబకినా మూడు గ్రాండ్‌స్లామ్ టైటిళ్ల విజేత కెర్బర్(జర్మనీ) తలపడనుంది. మరో పోటీలో 7వ సీడ్ జంగ్(చైనా) 6-2, 6-1తో కామెట్(ఫ్రాన్స్)ను ఓడించి రెండోరౌండ్‌లోకి దూసుకెళ్లింది.

మెద్వదెవ్, రూడ్ శుభారంభం

పురుషుల సింగిల్స్‌లో 7వ సీడ్ రూడ్(నార్వే), 5వ సీడ్ మెద్వదెవ్(రష్యా) శుభారంభం చేశారు. మంగళవారం జరిగిన తొలిరౌండ్ పోటీల్లో రూడ్ 6-3, 6-4, 6-3తో ఆల్వేస్(దక్షిణాఫ్రికా), మెద్వదెవ్ 6-3, 6-4, 5-7, 6-3తో కోఫర్(జర్మనీ)ని ఓడించారు. ఇక అమెరికా సంచలనం బెన్ షెల్టన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీలో తొలి విజయాన్ని నమోదు చేసుకున్నాడు. తొలిరౌండ్‌లో షెల్టన్ 3-6, 6-3, 6-4, 6-4తో స్థానిక ఆటగాడు హ్యూగో గాస్టన్‌ను ఓడించాడు. రెండోరౌండ్‌లో షెల్టన్ జపాన్‌కు చెందిన నిషికోరితో తలపడనున్నాడు. తొలిరౌండ్‌లో నిషికోరి 7-5, 7-6(7-3), 3-6, 1-6, 7-5తో గాబ్రియేల్‌ను ఓడించి రెండోరౌండ్‌కు చేరాడు.

భారత షట్లర్లకు నిరాశ...

సింగపూర్ ఓపెన్

సింగపూర్: సింగపూర్ ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీలో భారత షట్లర్లకు తొలిరోజు నిరాశ తప్ప లేదు. మంగళవారం జరిగిన అన్ని గేమ్‌లలోనూ భారత షట్లర్లు పరాజయాన్ని చవిచూశారు. పురుషుల సింగిల్స్‌లో ప్రియాన్షు రాజ్‌వత్, మహిళల సింగిల్స్‌లో ఆకర్షీ కశ్యప్‌తోపాటు చిరాగ్ శెట్టి-సాత్విక్ సాయిరాజ్ కూడా తొలిరౌండ్‌లోనే ఓటమి పాలయ్యారు. చిరాగ్-సాత్విక్ జంట 20-22, 18-21తో డెన్మార్క్ జోడీ వెస్టర్‌గార్డ్-లాడ్‌గార్డ్ చేతిలో, ఆకర్షీ కశ్యప్ 18-21, 20-22తో ఛోకీవాంగ్(థాయ్ లాండ్), ప్రియాన్షు 21-23, 19-21తో సింగపూర్‌కు చెందిన సి.వై.లీ చేతిలో పోరాడి ఓడాడు. ఇక మహిళల డబుల్స్‌లో ఆర్ పాండా-ఎస్ పాండా జంట 12-21, 21-12, 13-21తో చైనీస్ తైపీ జంట చేతిలో, మిక్స్‌డ్ డబుల్స్‌లో సూర్య-అమృత జంట 8-21, 17-21తో సింగపూర్ జంట చేతిలో వరుససెట్లలో ఓడారు.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68